RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:196 హైదరాబాద్, బుధవారం, 5 ఫిబ్రవరి 2025 పేజీలు: 12 వెల: 1.00


## వికసిత్ భారత్ లక్ష్యం సాధిస్తాం

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పద్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటు బడ్జె సమావేశాల్లో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో



ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు.

"మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్ర్యం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచింది" అని మోదీ అన్నారు.

తప్పుడు హామీలివ్వం...

'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 25 లక్షల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు.

రాహుల్, కేజ్రీకి కౌంటర్

ప్రధాని తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, కేజ్రీవాల్‌పై పరోక్ష విమర్శలు గుప్పించారు. రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పరోక్షను ప్రస్తావిస్తూ, పేదల గుడిసెల్లో ఫోటో సెషన్లతో సరదాగా గడిపేవారికి పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతూ చేసే ప్రసంగాలు బోర్‌గానే ఉంటాయని అన్నారు. కొందరు నాయకులు విలాసవంతమైన షవర్లు కోరుకుంటారని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి ఇంటికి నీళ్లు ఇవ్వడంపై దృష్టిసారిస్తుందని కేజ్రీవాల్ విలాసవంతమైన శీష్ మహల్ (అద్దాల మేడ)పై పరోక్ష విమర్శలు గుప్పించారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామలకు 16 పైసలే చేరుతోందని గతంలో ఒక ప్రధాని వాపోయారని, ఢిల్లీ నుంచి గల్లీ వరకూ అప్పట్లో అదే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. అయితే ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి అందుతోందని, నగదు బదిలీతో నేరుగా ప్రజలకే సొమ్ము అందుతోందని వివరించారు.

## ఫిబ్రవరి 4.. నా రాజకీయ జీవితంలో ప్రత్యేకంగా గుర్తుంటుంది: సీఎం రేవంత్‌రెడ్డి

%హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కోర్టు తీర్పు అమలు కోసం ఏకసభ్య కమిషన్ వేశామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేశారు.

"వర్గీకరణ చేయాలని ఏకసభ్య కమిషన్ సిఫారసు చేసింది. కమిషన్ పలు జిల్లాల్లో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించింది.



నేరుగా ప్రజలను కలుసుకుని విజ్ఞప్తులు సేకరించింది. మరికొందరు కమిషన్‌కు ఆన్‌లైన్ ద్వారా విజ్ఞప్తులు అందించారు. 82 రోజుల్లో కమిషన్ తన నివేదికను అందించింది. 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను 3 గ్రూపులకు పంచుతూ కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీల్లో మొత్తం 59 ఉప కులాలను గ్రూప్-1, 2, 3గా వర్గీకరించాలని కమిషన్ సిఫారసు చేసింది.

గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ (జనాభా 3.288 శాతం), గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉపకులాలకు 9శాతం రిజర్వేషన్ (జనాభా 62.74 శాతం), గ్రూప్-3లోని 26 ఉప కులాలకు 5శాతం రిజర్వేషన్ (జనాభా 33.963శాతం) కల్పించాలని వర్గీకరణ కమిషన్ తన నివేదికలో పేర్కొంది. ఎస్సీ కులాల గ్రూప్‌లకు రోస్టర్ పాయింట్లు, క్రిమీలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీ వర్గీకరణ, కులగణన.. నా రాజకీయ జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన అంశాలు. ఫిబ్రవరి 4, 2025.. నా రాజకీయ జీవితంలో ప్రత్యేకంగా గుర్తుండి పోతుంది.

ఎందరో ముఖ్యమంత్రులకు రాని అవకాశం నాకు వచ్చింది. చాలా రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఓటు బ్యాంకుగా చూశాయి తప్ప.. ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ప్రయత్నం చేయలేదు. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం ద్వారా సమాజంలో తరతరాలుగా నిర్లక్ష్యానికి, దోపిడీకి గురైన వారికి న్యాయం చేయాలని సంకల్పించాం. వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరుతున్నా" అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఎవరి ప్రయోజనాలకు విఘాతం కలగదు..

30, 40 ఏళ్ల నాటి ఆకాంక్ష నేడు సాకారం అవుతోందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. "ఎస్సీ వర్గీకరణ వల్ల కొందరిలో భయం, అభద్రతాభావం కలుగుతోంది. వర్గీకరణ వల్ల ఎవరి ప్రయోజనాలకు విఘాతం కలగదు.అంటరానితనం అనేది ప్రపంచం అంతటా ఉంది. ఎంత చదువుకున్నా.. ఎంత ఎదిగినా.. ఎక్కడో ఒకచోట వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుంది. గాంధీజీ, అంబేద్కర్ వంటి మహనీయులకు కూడా వివక్ష తప్పలేదు. సామాజిక న్యాయం ఎక్కువగా కల్పించింది కాంగ్రెస్ పార్టీయే. 50 ఏళ్ల క్రితమే దళితనేత దామోదరం సంజీవయ్యను ఉమ్మడి రాష్ట్రానికి సీఎంను చేసింది కాంగ్రెస్ పార్టీ. జగ్జీవన్‌రామ్, దామోదరం సంజీవయ్య వంటి వారికి ఉన్నత పదవులు ఇచ్చింది. సామాజిక ఫలాలు అందరికీ అందాలనేది కాంగ్రెస్ పార్టీ తపన. ఎస్సీ వర్గీకరణ నిర్ణయం రాజకీయ కారణాలతో తీసుకోలేదు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి తీసుకున్న నిర్ణయం ఇది. ప్రభుత్వానికి సంబంధం లేకుడా కమిషన్ అధ్యయనం చేసి నివేదిక ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఉంటుందని ఏఐసీసీ ఎప్పుడో చెప్పింది" అని పేర్కొన్నారు.

## ముగిసిన తెలంగాణ కేబినెట్ భేటీ..

హైదరాబాద్, ఫిబ్రవరి 4: తెలంగాణ కేబినెట్ సమావేశం (ముగిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సమగ్ర ఇంటింటి కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రి మండలి చర్చించింది. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో ఈ అంశాలపై సీఎం రేవంత్ ప్రకటన, చర్చ ఉండనున్నాయి. కులగణన, బీసీ రిజర్వేషన్ల పెంపుపై తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈరోజు ఉదయం 10:30 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్‌లో కేబినెట్ సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి మంత్రులంతా హాజరయ్యారు. ప్రధానంగా రెండు కీలక అంశాలపై చర్చ జరిగింది. అందులో ఒకటి బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేబినెట్‌లో చర్చకు వచ్చింది. 2023 అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ.. తాము అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్‌ను స్థానిక సంస్థల్లో 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చింది. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో స్థానిక సంస్థల్లో బీసీ డిక్లరేషన్ పెంచేందుకు సమగ్రంగా కులగణన చేయాలని ప్రభుత్వం నిర్ణయంచి.. ఆ మేరకు 50 రోజుల పాటు ఈ సర్వేను నిర్వహించింది.

సమగ్ర కులగణనలో బీసీ జనాభాను 46శాతంగా చేర్చింది. ముస్లింలలో ఉన్న బీసీలతో కలిపితే 56 శాతంగా తేల్చారు. సమగ్ర



కులగణనపై సబ్‌కమిటీ నివేదిక కేబినెట్‌కు చేరగా.. దీనిపై చర్చించారు. ఎస్సీ వర్గీకరణ నివేదిక, సమగ్ర కులగణనకు సంబంధించిన సర్వే నివేదికను కేబినెట్ ఆమోదించింది. దీన్ని అమలు చేయాలంటే కేంద్రం చట్ట సవరణ చేయాల్సిన అవసరం ఉంటుంది కాబట్టి.. ఈ నివేదికను ఆమోదించి అసెంబ్లీలో చర్చించిన తర్వాత కేంద్రానికి పంపాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. దాంతో పాటు ఎస్సీ వర్గీకరణకు సంబంధించి అంశంపై రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి షమీం అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికలో ఏ, బీ, సీ మూడు వర్గాలుగా విభజించి.. ఏ గ్రూప్‌కు ఒక శాతం సంచార జాతులను చేర్చగా, బీ గ్రూప్‌లో మాదిగ, మాదిగ ఉపకులాలు - 9శాతం, సీ గ్రూప్‌లో మాల మాల ఉపకులాలకు 5శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రతిపాదించినట్లుగా తెలుస్తోంది.ఈ నివేదికపై సమగ్రంగా చర్చించి కేబినెట్‌లో ఓ నిర్ణయం తీసుకుని ఆమోద ముద్ర వేశారు. మరికాసేపట్లో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవనుండగా.. శాసనసభ, మండలిలో ప్రవేశపెట్టి ఈ రెండు నివేదికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేయనున్నారు.

## రాహుల్ చైనా వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ నిప్పులు

న్యూఢిల్లీ: భారత్-చైనా సరిహద్దు పరిస్థితిపై ఆర్మీ చీఫ్ చేసిన ప్రకటనపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడంపై కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగనిప్పులు చెరిగారు. రాహుల్ పార్లమెంటు ప్రసంగంలో తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. ఇరువైపులా ట్రెడిషనల్ పెట్రోలింగ్ డిస్ట్రబెన్స్‌పైనే ఆర్మీ చీఫ్ చెప్పారని, ఆయన చెప్పని మాటలు చెప్పినట్టుగా రాహుల్ మాట్లాడటం సరికాదని అన్నారు.

''జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో రాహుల్ గాంధీ బాధ్యతారహిత వ్యాఖ్యలకు పాల్పడడం విచారకరం. భారత భూభాగం ఏదైనా చైనా చేతుల్లోకి వెళ్లిందంటే అది ఆక్సాయ్ చిన్‌లోని 38,000 చదరపు కిలోమీటర్ల భూభాగం మాత్రమే. 1962 యుద్ధం తరువాత ఇది జరిగింది. 1963లో పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా చైనాకు 5,180 చదరపు కిలోమీటర్ల భూమిని ధారాదత్తం చేసింది. చరిత్రపై రాహుల్ అవగాహన పెంచుకోవాలి'' అని రాజ్‌నాథ్ సింగ్ సోషల్‌మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.



రాహుల్ గాంధీ రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంపై సోమవారంనాడు జరిగిన చర్చలో పాల్గొంటూ, 'మేక్ ఇన్ ఇండియా'లో భారత్ విఫలమైందని, ఆ కారణంగానే చైనా దేశంలో తిష్టవేసుకు కూచుందని ఆరోపించారు. చైనాబలగాలు మన భూభాగంలోనే ఉన్నాయనే విషయాన్ని ప్రధాని మోదీ ఖండించారని, దీనిపై ఆర్మీ చీఫ్ మాత్రం వాస్తవం మాట్లాడారని అన్నారు. చైనా బలగాలు మన భూభాగంలోనే ఉన్నాయని ఆర్మీ చీఫ్ చెప్పినట్టు రాహుల్ పేర్కొన్నారు. తయారీ రంగంలో భారత్ వెనుకబడటం వల్ల చైనా వస్తువులు దేశంలోకి వస్తున్నాయని అన్నారు. ఉత్పత్తిరంగంపై భారత్ పూర్తి స్థాయి దృష్టిసారించాలని పేర్కొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు షాక్.. డీజీపీకి ఫిర్యాదు చేసిన రెడ్డి సంఘం నేతలు..

హైదరాబాద్: కాంగ్రెస్‌ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై రెడ్డి సంఘాల నేతలు మండిపడుతున్నారు. తమ కులాన్ని దూషించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 28న వరంగల్ వేదికగా బీసీ సభను తీన్మార్ మల్లన్న నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన రెడ్డి కులంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారని, కుక్కలతో పోలుస్తూ దూషించారని ఆరోపణలు వస్తున్నాయి. మల్లన్న వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెడ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెడ్డి కులాన్ని కించపరిచేలా దూషించారని, అతనిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్నారు.

ఈ మేరకు ఇప్పటికే హైదరాబాద్ ఉప్పల్ పోలీసులకు రెడ్డి మహిళా సంఘం నేతలు ఫిర్యాదు చేయగా.. నేడు(మంగళవారం) డీజీపీ జితేందర్ రెడ్డిని కలిసిన రెడ్డి సంఘం నేతలు మల్లన్నపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం దీనిపై వెంటనే స్పందించాలని కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్



మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆ సంఘం నేతలు డిమాండ్ చేశారు. తెలంగాణ రెడ్డి కులానికి మల్లన్న క్షమాపణలు చెప్పాలని, చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని రెడ్డి సంఘాల నేతలు తీన్మార్ మల్లన్నపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ సచివాలయానికి బెదిరింపు కాల్స్..

%హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి గుర్తుతెలియని దుండగుడు ఫోన్ చేసి బెదిరింపులకు దిగడం తీవ్ర కలకలం రేపుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో అర్జీలు, ఫిర్యాదుల విభాగానికి ఓ దుండగుడు ఫోన్ చేశాడు. అనంతరం ఉద్యోగులు, సిబ్బందిపై బెదిరింపులకు దిగాడు. మూడ్రోజులుగా ఇదే విధంగా కాల్స్ చేస్తూ ఉద్యోగులను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. సీఎంవో కార్యాలయం ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాంకేతికత సహాయంతో నిందితుడి నంబర్ ట్రేస్ చేశారు. అనంతరం దుండగుడు ఉన్న ప్రాంతానికి వెళ్లి అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఫోన్ చేయడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. నిందితుడే ఫోన్ చేశాడా? అతని వెనక మరెవరైనా ఉన్నారా?, ఫోన్ చేయడానికి గల కారణాలు ఏంటి? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.కాగా, తెలంగాణ సచివాలయంలో భద్రతా వైఫల్యం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. ఇటీవల నకిలీ ఐడీ కార్డుతో ఓ వ్యక్తి సచివాలయంలో హల్‌చల్ చేశాడు. రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఖమ్మం జిల్లాకు చెందిన భాస్కర్ రావు ఫేక్ ఐడీ కార్డు సృష్టించుకున్నాడు.

భారతశక్తి
VOICE OF INDIAN

## ఎన్నికలకు వ్యూహకర్తలు అనివార్యమేనా

ఎన్నికలు జరుగుతున్నాయంటే వ్యూహకర్తల అవసరం ప్రతి పార్టీకి ఉంటుంది. రాజకీయాల్లో డక్కామొక్కీలు తిన్న పార్టీ అధినేతలు, అనుభవం, వ్యూహాలలో పేరున్న వారు కూడా ఎన్నికల వ్యూహకర్తలపైనే ఆధారపడుతున్నారు. అంటే వీరి ప్లానింగ్ సక్రమంగా లేకనా? జనం నాడి గతంలో మాదిరిగా పట్టుకోలేకపోతున్నారా? జనరేషన్ గ్యాప్ తో ఈ సమస్య వచ్చిందా? అన్న ప్రశ్నలు పక్కన పెడితే ఎన్నికల్లో అన్ని పార్టీలకూ స్ట్రాటజిస్టుల అవసరం మాత్రం ఉందని అంటున్నారు. అందుకోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించడానికి కూడా పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశంలోని అన్ని పార్టీల పరిస్థితి అలాగే ఉంది. పశ్చిమ బెంగాల్ లోమమత బెనర్జీ కూడా శాసనసభ ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ ను ఎన్నికల వ్యూహకర్తగా నియమించుకుని మూడోసారి విజయం సాధించారు.గతంలో నేతలు ఒక అంచనా వేసేవారు. నియోజకవర్గాల వారీగా నేతలను ఎంపిక చేసేవారు. దానికి అనేక పద్ధతులను పాటించేవారు. సామాజికవర్గంతో పాటు ధనంతో పాటు పట్టు నేతలకు ఉందా? అని పరిశీలన చేసి టిక్కెట్లు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు జనం మూడ్ మారింది. ప్రజలు ఏం కోరుకుంటున్నారు? ఎవరిని తమ నేతగా భావిస్తున్నారో తెలియని పరిస్థితి ఉంది. సంక్షేమ పథకాలతో పాటు చేసిన అభివృద్ధి కూడా ఏ మాత్రం పనిచేయడం లేదని గతకొన్ని ఎన్నికల ఫలితాలు తేల్చిచెప్పాయి. జనం మూడ్ ను బట్టి అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. అది ఒక్కరి వల్ల కాదు. అందుకు టీం అవసరం. సర్వేలు అంతే ముఖ్యం. జనాభిప్రాయానికి అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేస్తే అధికారానికి దగ్గరవుతామన్న నమ్మకం ఇటీవల పార్టీ నేతల్లో పెరిగిపోయింది. అందుకే ఎన్నికల వ్యూహకర్తలకు డిమాండ్ పెరిగిపోయింది. ప్రశాంత్ కిషోర్ అందుకున్న వరస విజయాల తర్వాత ఈ ట్రెండ్ మరింత ఎక్కువయింది. తెలుగు రాష్ట్రాల ఎన్నికలను కూడా పరిశీలిస్తే ఇది మరింత అర్థమవుతుంది.2024 ఎన్నికల్లో రాబిన్ శర్మ తెలుగుదేశం పార్టీకి ఎన్నికల వ్యూహకర్తగా పనిచేశారు. ఇక ప్రశాంత్ కిషోర్ టీం నుంచి వచ్చిన రుషిరాజ్ ఐప్యాక్ టీంకు సారథ్యం వహించి వైసీపీ వ్యూహకర్తగా నిలిచారు. రాబిన్ శర్మ షో టైమ్, రుషిరాజ్ ఐప్యాక్ టీంలతో తాముచేయాల్సిందంతా చేశారు.అభ్యర్థులఎంపిక నుంచి సోషల్ మీడియాలో ప్రత్యర్థిపార్టీలపై విమర్శలు, సొంత పార్టీ మ్యానిఫెస్టోను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి పనులు చేశారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో రాబిన్ శర్మ ఏక్ నాథ్ షిండే కోసం, నరేష్ అరోరా అజిత్ పవార్ కోసం పనిచేశారు. రెండుపార్టీలను విజయం వైపు నడిపించారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ తరుపున సునీల్ కనుగోలు పనిచేశారు. కానీ ఫలితం కనిపించ లేదు. తెలంగాణ, కర్ణాటక ఎన్నికల్లో సక్సెస్ అయిన సునీల్ కనుగోలు మహారాష్ట్ర ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీకి అధికారాన్ని సాధించిపెట్టలేకపోయారు. అంతెందుకు ఎంతమందినో ముఖ్యమంత్రులను చేసి, దేశంలోనే వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిషోర్ మొన్నటి ఉప ఎన్నికల్లో బీహార్ లో తమ పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపి గెలిపించుకోలేకపోయారు.నరేష్ అరోరా టీం గత ఎన్నికల్లో నెల్లూరు వైసీపీఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి పనిచేసినా అనుకూల ఫలితం రాలేదు. అంటే ఒక విషయం మాత్రం అర్థమవుతుంది. కేవలం వ్యూహకర్తలతోనే గెలవాలనుకుంటే కుదరదని కూడా ఎన్నికల ఫలితాలు తేల్చిచెప్పాయి. అలాగే వ్యూహకర్త లేకుండా ఎన్నికలకు వెళ్లడం కూడా కష్టమే.గతంలో ఎవరూ ఎన్నికల వ్యూహకర్తలను నియమించుకో లేదు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండుసార్లు కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చినప్పుడు ఎన్నికల వ్యూహకర్తలను నియమించుకోలేదు. అలాగే చంద్రబాబు నోటి నుంచి కూడా 2009 ఎన్నికల వరకూ ఎన్నికల వ్యూహకర్త అనే మాట వినిపించేది కాదు. కానీ వైఎస్ జగన్ వైసీపీ పెట్టిన తర్వాత, లోకేష్ టీడీపీలో క్రియాశీలం అయిన తర్వాత మాత్రమే స్ట్రాటజిస్ట్ ల ప్రభావం పెరిగిపోయింది. వారి మాటకు విలువ ఎక్కువయింది. టిక్కెట్ల దగ్గర నుంచి అన్ని వారు చెప్పినట్లే నడుచుకుంటున్నారు. కానీ వ్యూహకర్తల వల్ల కూడా ఎక్కువ సార్లు గెలిచింది లేదు. మొత్తం మీద ఏపీలో వ్యూహకర్తల కల్చర్ మొదలయిన నాటి నుంచి వారి చేతుల్లోకే పార్టీ అధినేతలు వెళ్లిపోయినట్లే కనిపిస్తుంది. మరో వైపు బిహార్ ఉప ఎన్నికల్లో పోటీ చేసిన 'ఎన్నికల వ్యూహకర్త' ప్రశాంత్ కిషోర్ కు చెందిన పార్టీ 'జన్ సురాజ్' అన్ని స్థానాల్లోనూ ఓడిపోయింది. నాలుగు స్థానాల్లో పోటీ చేస్తే, మూడింటిలో డిపాజిట్లు కోల్పోయింది. ఈ ఓటమిపై ప్రశాంత్ కిషోర్ స్పందించారు.ఎన్నికల ఫలితాలు వెలువడిన కొద్దిసేపటికి పాట్నాలో విలేకరులతో మాట్లాడిన ప్రశాంత్ కిశోర్ .. తమ పార్టీ పోటీ చేసిన నాలుగు స్థానాల్లో పోలైన మొత్తం ఓట్లలో 10 శాతం ఓట్లను గెలుచుకున్నామని తెలిపారు. అయితే వీటిలో మూడు స్థానాల్లో రాష్ట్రీయ జనతాదళ్ ఓటమి చెందడంలో తమ పార్టీ పాత్ర ఉందన్న వాదనను ఆయన తోసిపుచ్చారు. "ఆర్జేడీ 30 ఏళ్ల పార్టీ. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి కుమారుడు మూడో స్థానంలో నిలిచాడు. అందుకు జన్ సూరజ్ ను తప్పుపట్టవచ్చా? బెలాగంజ్ లో ముస్లిం ఓట్లన్నీ జనతాదళ్ యునైటెడ్ అభ్యర్థికే పడ్డాయి. ఇమామ్ గంజ్ లో జన్ సురాజ్ ఎన్డీయే ఓట్లను చీల్చింది. లేదంటే కేంద్ర మంత్రి జితన్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా విజయావకాశాలు ఎక్కువగా ఉండేవి" అని ప్రశాంత్ కిశోర్ వివరించాడు. రిజర్వ్డ్ స్థానం అయిన ఇమామ్ గంజ్ లో జితన్ మాంఝీ కోడలు దీప ఆర్జేడీ అభ్యర్థిని 6 వేల కంటే తక్కువ ఓట్ల తేడాతో ఓడించారు.

# మొరాయిస్తున్న మన మిత్ర



విజయవాడ, ఫిబ్రవరి4, బటన్ నొక్కితే పౌర సేవలు అందిస్తానని యువగళం పాదయాత్రలో ప్రజలకు హామీ ఇచ్చానని దానిని నెరవేర్చేందుకు వాట్సాప్‌లోనే పౌర సేవల్ని అందించేందుకు మెటాతో వాట్సాప్ సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ కోసం మెటాతో పలు మార్లు చర్చలు జరిపామని, అక్టోబర్ 23, 24న ఒప్పందం చేసుకుని డిసెంబర్ నెలకల్లా సేవల్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా, నెల రోజులు ఆలస్యంగా వాట్సాప్ సేవల్ని ప్రారంభిస్తున్నట్టు లోకేష్ చెప్పారు.మొదటి విడతలో 161 సేవలు, రెండో విడతలో 360రకాల సేవల్ని వాట్సాప్‌లోనే అందిస్తామని చెప్పారు. సర్టిఫికెట్ల మీద క్యూ ఆర్ కోడ్‌లతో జారీ చేస్తామని, వాటిని స్కాన్ చేస్తే వాటి వివరాలు ఏపీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ప్రత్యక్షం అవుతాయని, నకిలీ పత్రాలను సృష్టించే అవకాశం ఉండదని లోకేష్ వివరించారు. రెవిన్యూ, మునిసిపల్, ఎండోమెంట్ సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామన్నారు. టీటీడీ మినహా అన్ని దేవాలయాల సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామన్నారు.ఆర్టీసీ సేవలు కావాలంటే ఏఐ బోట్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. పాదయాత్రలో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు ఎదురయ్యే చెడు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ,ప్రజలకు సౌకర్యవంతంగా ప్రభుత్వ సేవలను అందుకునేలా వాట్సాప్ సాయంతో సర్టిఫికెట్లను అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్టు లోకేష్ చెప్పారు.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. భవిష్యత్తులో అన్ని రకాల ప్రభుత్వ సేవల్ని వాట్సాప్‌లోనే అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

తొలిరోజే వాట్సాప్ పేజీ క్రాష్?

మనమిత్ర పేజీని ప్రారంభించిన వెంటనే పెద్ద ఎత్తున ప్రజల నుంచి స్పందన లభించింది. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నేరుగా వాట్సాప్‌లోనే అన్ని రకాల సేవల్ని పొందవచ్చని ప్రకటించారు. గతవారం మనమిత్రను ప్రారంభించక ముందు కొంత స్పందించినా ఆ తర్వాత అది మొరాయించింది. పెద్ద ఎత్తున ప్రజలు రకరకాల సేవల కోసం ప్రయత్నించడంతో రద్దీ పెరిగినట్టు చెప్పారు. ఆ తర్వాత నాలుగైదు రోజులు గడిచినా పరిస్థితిలో మార్పు లేదు.వాట్సాప్ ద్వారా పౌర సేవల్ని రాష్ట్ర ప్రభుత్వం గత వారం లాంఛనంగా ప్రారంభించింది. దీనికోసం 95523 00009 నంబరు సేవ్ చేసుకుని వాట్సాప్‌లో ఆ నంబరులో కావాల్సిన సేవలు పొందవచ్చు. ఊతి అని మెసేజ్ చేయగానే సేవల జాబితా ప్రత్యక్షం అవుతుంది.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ మనమిత్ర ద్వారా నేరుగా ప్రజలకు అందిస్తారు. ఇందులో దేవాలయ సేవల బుకింగ్, ప్రజాఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడం, ఏపీఎస్ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, విద్యుత్ బిల్లుల చెల్లింపు, సిఎంఆర్‌ఎఫ్ సేవలు, రెవిన్యూ, హెల్త్, పోలీస్ శాఖల సేవలు ఉంటాయి. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో లభించే సేవల్ని వాట్సాప్‌లోనే బుక్ చేసుకోవచ్చు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్ ద్వారా చేసిన ఫిర్యాదుల స్థితిని మనమిత్ర వాట్సాప్ పేజీలో తెలుసుకోవచ్చు. ఏపీఎస్ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, రద్దు సేవల్ని పొందవచ్చు.ఏపీలోని మూడు టెలికం డిస్కమ్‌లకు సంబంధించిన విద్యుత్ బిల్లులలను చెల్లించవచ్చు. ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తుల స్థితిని తెలుసుకోవచ్చు. సిడిఎంఎ సేవల్ని మనమిత్రలో పొందవచ్చు. రెవిన్యూ శాఖ ద్వా?రా అందించే పలు రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందే అవకాశం ఉంటుంది. ఆరోగ్య శ్రీ సేవలకు సంబంధించిన సేవల్ని కూడా వాట్సాప్‌లోనే పొందవచ్చు.

పోలీస్ శాఖ అందించే వివిధ రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందవచ్చని ప్రకటించారు.ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండానే వాట్సాప్‌లోనే కావాల్సిన సేవలు లభిస్తాయని చెప్పారు. వాట్సాప్‌కు ఫిర్యాదు కూడా చేయాల్సిన పని లేకుండా సేవలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వాట్సాప్ సేవల్ని ప్రారంభించిన తొలినాళ్లలో సాంకేతిక సమస్యలు ఎదురవుతాయని వాటిని అధిగమిస్తామని ప్రభుత్వం వివరించారు. మెటా పూర్తి ఉచితంగా ఏపీలో గవర్నెన్స్‌లో భాగస్వామ్యం వహిస్తోందని, ఇందుకోసం ప్రభుత్వ పర్యవేక్షణలో ఏపీలోనే సొంతంగా మెటా సర్వర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.మనమిత్రను ప్రారంభించిన తొలినాళ్లలోనే మెటా సేవల్లో అంతరాయం కలగడంతో ప్రజల్లో అనాసక్తత నెలకొంది. జనన, మరణ ధృవీకరణలు వాట్సాప్‌లోనే వస్తాయని ప్రకటించారు. ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన ఏ సేవల్ని ఎంచుకున్నా తిరిగి మెయిన్ మెనూకు వెళ్లిపోవడం, స్పందన లేకుండా ఉండిపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. వీలైనంత త్వరా వీటిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

# కాకినాడ వినాయక వైన్స్ వినూత్న ఆఫర్ లక్కు కోసం లిక్కర్

కాకినాడ, ఫిబ్రవరి 4, (న్యూస్ పల్స్)

కాకినాడలోని వినాయక వైన్స్ నిర్వాహకులు వినూత్న ఆఫర్ ప్రకటించారు. మందు తాగండి .. థాయ్లాండ్ వెళ్లండి అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. తమ దుకాణంలో అన్నిరకాల బ్రాండ్లు దొరుకుతాయని.. మద్యం కొన్న వారికి టోకెన్లు ఇస్తామని ప్రకటించారు. కావాల్సిన బ్రాండ్‌ను తాగడమే కాదు.. ఫ్రీగా థాయ్లాండ్ వెళ్లే అదృష్టాన్ని పరీక్షించుకోండి అంటూ ఆఫర్ ఇచ్చారు.మందుబాబులు తమ షాపులో లిక్కర్ కొంటే.. టోకెన్ ఇస్తామని.. వాటిని లాటరీ తీస్తామని చెబుతున్నారు. లాటరీలో పేర్లు ఉన్నవారికి కారు, బైక్, సెల్ఫోన్ వంటి గిఫ్టను కూడా ఇస్తామని ప్రకటించారు. లాటరీలో మొదటి బహుమతిగా.. థాయ్లాండ్ వెళ్లొచ్చు అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆ ఆఫర్ ఇప్పుడు ఏపీలోనే కాదు.. దేశవ్యాప్తంగా వైరల్ అవుతోంది. ఈ ప్రకటన చూసిన మందుబాబులు.. కిక్కు కోసం కాకున్నా.. లక్కు కోసం లిక్కర్ ఎక్కిస్తున్నారు.ఇప్పుడే కాదు.. గతంలోనూ వైన్స్ నిర్వాహకులు వివిధ ఆఫర్లు ప్రకటించారు. ఇటీవల అన్నమయ్య జిల్లా, రాజంపేట ప్రాంతాల్లో మద్యం దుకాణాల ముందు ఆఫర్ల బ్యానర్లు దర్శనమిచ్చాయి. 'ఈ షాపులో క్వాటర్ కొంటే.. మందు తోపాటు ఓ గుడ్డు, ఓ గ్లాసు, ఓ వాటర్ ప్యాకెట్ ఫ్రీ' అని బ్యానర్లు పెట్టారు. లిక్కర్ సేల్స్ పెంచుకోవడానికి వైన్ షాపుల నిర్వాహకులు ఈ ప్లాన్ వేశారు. ఈ ఆఫర్ ప్రకటించిన తర్వాత ఆయా షాపుల్లో లిక్కర్ సేల్స్ పెరిగాయని అంటున్నారు.ఏపీలో చాలాచోట్ల మద్యం షాపులకు టెండర్లు వేసిన వారు బయట నుంచి అప్పుతెచ్చి పెట్టుబడి పెట్టారు. తక్కువ వడ్డీకి తీసుకొచ్చినా.. లక్షలకు రెండు రూపాయలు ఉంటుంది. తక్కువలో తక్కువ రూ.20 లక్షల వరకు అప్పులు చేసిన షాపులు పెట్టిన వారు ఎందరో ఉన్నారు. ఆ అప్పునకు నెలకు రూ.40 వేలు వడ్డీ అవుతుంది. ఆ వడ్డీ, సిబ్బంది జీతాలు, షాపు నిర్వహణ ఖర్చులు.. అన్నీ కలిపి నెలకు లక్ష రూపాయలకు వరకు అవుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.ఆ ఖర్చులన్నీ పోనూ లాభాలు రావాలంటే అమ్మకాలు భారీగా ఉండాలి. ఏదో ఆశించి టెండర్లు వేశామని.. కానీ అనుకున్న స్థాయిలో అమ్మకాలు లేవని వ్యాపారులు వాపోతున్నారు. అందుకే లాభాలు రాకపోయిన పర్వాలేదు.. కనీసం పెట్టిన పెట్టుబడి వచ్చినా చాలని ఇలాంటి ఆఫర్లు ఇస్తున్నట్టు మద్యం దుకాణాల నిర్వాహకులు చెబుతున్నారు.

=====================

## ముత్యాలమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్

శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీ గణేష్, ఆలయ చైర్మన్ జంపన ప్రతాప్ ప్రత్యేక పూజలు చేశారు.కంటోన్మెంట్ నియోజకవర్గం బాపూజీ నగర్ లోని శ్రీ ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీ గణేష్, జంపన ప్రతాప్, టి.ఎన్ మురారి లను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

శ్రీ ముత్యాలమ్మ దేవాలయం అధ్యక్షులు దుర్గయ్య, మాట్లాడుతూ... వసంత పంచమి సందర్భంగా ఆలయంలో ఉదయం అభిషేకం, గణపతి హోమంతో పాటు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశామని, ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారని తెలిపారు.అనంతరం జంపన తో కలిసి సూర్య భగవాన్ ఆలయానికి వెల్లి ప్రత్యేక పూజలు నిర్వహించి,అక్కడి ఏర్పాట్ల ను అడిగి తెలుసుకున్నారు. నా నుండి ఏ సహాయ,సహకారాలు కావాలన్న నేను ఉన్నానని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యుల నర్సింగ్ రావు, లక్ష్మణ్, కొమరయ్య, మల్లేష్, శ్రీకాంత్, అనిల్, శరత్, సునీల్, బస్తి వాసులు అజిత్ కళ్యాణ్, ప్రేమ్ కుమార్, కరణ్ సింగ్, రామారావు, అశోక్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బరి తెగించిన ప్రైవేట్ వర్సిటీలు

గుంటూరు, ఫిబ్రవరి 4, (న్యూస్ పల్స్)

తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ విద్యా సంస్థల్లో ఒకటైన కేఎల్ యూనివర్శిటీలో నాక్ ఏ ప్లస్ గ్రేడింగ్ కోసం ముడుపులు చెల్లించిన ఘటనలో సీబీఐకు దొరికి పోవడం కలకలం రేపింది. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలో సరిగ్గా అడ్మిషన్లు మొదలయ్యే సమయానికి జరిగిన వ్యవహారం వెనుక ఏమి జరిగిందనేది ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి ఏపీలో ప్రముఖ ఇంజనీరింగ్



కళాశాలల్లో ఒకటైన కేఎల్‌ఈ తర్వాత కాలంలో డీమ్డ్ వర్శిటీగా ఎదిగింది.విజయవాడకు దగ్గర్లో గుంటూరు జిల్లా వడ్డే శ్వరంలో ఉన్న కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయంలో యూజీసీ న్యాక్ తనిఖీలు గత నెలాఖర్లో జరిగాయి. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ తనిఖీలు నిర్వహించి యూనివర్శిటీకి గ్రేడింగ్ ఇవ్వాల్సి ఉంటుంది.ఐదేళ్ల పాటు ఈ గ్రేడింగ్ చెల్లుబాటులో ఉంటుంది. నాక్ గ్రేడింగ్ ఆధారంగా విద్యా సంస్థల్లో విద్యార్థులు అడ్మిషన్లు ఉంటాయి. ఈ క్రమంలో యూజీసీ తనిఖీల కోసం పంపించే నాక్ కమిటీలో తమకు అనుకూ లమైన ప్రొఫెసర్లే సభ్యులుగా ఉండటంతో పాటు యూనివర్శిటీకి అనుకూలంగా నివేదిక ఇచ్చేందుకు ప్రయత్నాలు చేశారు.దాదాపు నెల రోజులుగా జరుగుతున్న ఈ వ్యవహారంపై సీబీఐ మొదటి నుంచి దృష్టి సారించింది. కాలేజీలో సిబ్బందిలో నెలకొన్న అంతర్గత విభేదాల నేపథ్యంలో సీబీఐకు పక్కా సమాచారం ఎప్పటికప్పుడు అందినట్టు తెలుస్తోంది. దీంతో పాటు ఏటా నాలుగువేల మందికి పైగా కేఎల్ యూనివర్శిటీలో అడ్మిషన్లు పొందుతున్నారు. ప్రైవేట్ డీమ్డ్ యూనివర్శిటీలు యూజీసీ గ్రేడింగ్‌లు, రేటింగ్‌లను ప్రతిష్టాత్మకంగా భావిస్తుంటాయి. ఏపీలో ఇటీవల పెద్ద సంఖ్యలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు డీమ్డ్ యూనివర్శిటీలు, ప్రైవేట్ యూనివర్శిటీలుగా ఏర్పాటవుతున్నాయిప్రైవేట్/ డీమ్డ్ యూనివర్శిటీల నిర్వహణ మొత్తం అయా సంస్థల పర్యవేక్షణలోనే ఉంటుంది. అనుమతులు మాత్రం యూజీసీ, ఏఐసీటీఈ వంటి ప్రభుత్వ సంస్థల నుంచి పొందాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం, యూజీసీలు జారీ చేసే రేటింగులను ప్రైవేట్ కాలేజీలు ప్రతిష్టాత్మకంగా భావించి అడ్డదారిలో వాటిని పొందడం రివాజుగా మారింది. దాదాపు అన్ని ప్రైవేట్ యూనివర్శిటీలు ఇదే బాటలో గ్రేడింగులు, నాక్ రేటింగులను తెచ్చుకోవడం పరిపాటిగా మారింది.ప్రైవేట్ యూనివర్శిటీల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరుతో పాటు, అంతర్గత కుమ్ములాట నేపథ్యంలో నాక్ కమిటీల పర్యటనలపై సీబీఐకు పక్కా ఆధారాలతో ఫిర్యాదులు అందాయి. దీంతో ఈ వ్యవహారంలో మొదటి నుంచి కన్నేసి ఉంచిన సీబీఐ పక్కా ఆధారాలు సేకరించి నాక్ తనిఖీలు జరిగే సమయంలో దాడులు చేసి గంటల వ్యవధిలో నిందితుల్ని రిమాండ్‌కు పంపింది.నాక్ కమిటీలో తమకు అనుకూలంగా నివేదిక ఇచ్చే వారు వచ్చేలా కేఎల్ వర్సిటీ యాజమాన్యం ముందుగానే వారితో కుమ్మక్కైంది. ఇందుకు యూజీసీ ప్రతినిధులతో ముందుగానే చర్చలు జరిపినట్టు సీబీఐ ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. ఈ కేసులో కేఎల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఛైర్మన్‌తో పాటు డైరెక్టర్లు, న్యాక్ బృందంలో సభ్యులుగా ఉన్న వారిలో 10 మందిని సీబీఐ అరెస్ట్ చేసింది. వారిని ఆదివారం తెల్లవారుజామున విజయవాడలోని సీబీఐ కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం నిందితులకు 14 రోజులపాటు జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో వారిని విజయవాడ కోర్టుకు తరలించారు.కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (కేఎల్ ఎఫ్)ఛైర్మన్ కోనేరు సత్యనారాయణ, వైస్ ఛాన్సలర్ జీపీ సారథి వర్మలు.. న్యాక్ డైరెక్టర్ ఎం. హనుమంతప్పు, న్యాక్ మాజీ సలహాదారు ఎల్. మంజునాథరావు, సలహాదారు ఎం.ఎస్. శ్యామసుందర్‌లతో కలిసి కుట్రకు పాల్పడినట్టు సీబీఐ ఎఫ్ఐఆర్ పేర్కొంది. వారి ద్వారా సమాచారం తెలుసుకుని తమకు అనుకూలంగా ఉండే వారిని న్యాక్ తనిఖీ బృందంలో సభ్యులుగా చేర్పించుకున్నారు.జనవరి 18, 19 తేదీల్లో హనుమంతప్ప, మంజునాథరావులు విజయ వాడ రాగా, వారికి కోనేరు సత్యనారాయణ, జీపీ సారథి వర్మలు రూ.10 లక్షలు లంచంగా ఇచ్చారు. అందులో రూ.5 లక్షలు ఎం.ఎస్.శ్యామ్ సుందర్ వాటాగా ఇచ్చారు. మిగతా రూ.5 లక్షలు హనుమంతప్ప, మంజునాథరావులు తీసుకున్నారు.వారు ఇచ్చిన సమాచారంతో వర్శిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు రాజా హరీన్, హైదరాబాద్ క్యాంపస్ డైరెక్టర్ ఎ. రామకృష్ణలు గత నెల 25న ఢిల్లీలో న్యాక్ తనిఖీ బృందం సభ్య సమన్వ యకర్త రాజీవ్ సిజారియాను ఢిల్లీలో కలుసుకున్నారు. న్యాక్ ఏ ప్లస్ గ్రేడింగ్ కోసం రూ.1.80 కోట్ల లంచం ఇవ్వాలని సిజారియా డిమాండ్ చేశారు. పలు దఫాలుగా జరిగిన చర్చల అనంతరం నివేదికను సమర్పించే సమన్వయకర్తకు అదనపు మొత్తం చెల్లించడంతో పాటు ఒక్కో సభ్యుడికి రూ.3 లక్షలు, ఒక ల్యాప్ ట్యాప్ చెల్లించేందుకు అంగీకరించారు. కమిటీ ఛైర్మన్ సమరేంద్రనాథ్ సాహు, రాజీవ్ సిజారియాలకు రూ.10 లక్షలు చొప్పున చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. వివిధ మార్గాల ద్వారా లంచం సొమ్ము ముట్టజెప్పారు.తనిఖీల సమయంలో విజయవాడ న్యాక్ సమన్వయకర్త రాజీవ్ సిజారియా మరో రూ.60 లక్షలు డిమాండు చేశారు. దీంతో మరో రూ.15 లక్షలు చెల్లించారు. కమిటీ ఛైర్మన్ సమరేంద్రనాథ్ సాహు లంచం సొమ్ములో 75 శాతాన్ని బంగారం రూపంలో ఇవ్వాలని అడగ్గా వాటిని అలా మార్చి చెల్లించినట్టు పేర్కొన్నారు.సీబీఐ తనిఖీలు, అరెస్టుల నేపథ్యంలో కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకే షన్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కోనేరు సత్యనారాయణ శనివారం రాత్రి అనారో గ్యంతో విజయవాడ సూర్యారావుపేటలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చేరారు.

# రీజనల్ రింగ్ రోడ్ కోసం నిధుల కసరత్తు

హైదరాబాద్, ఫిబ్రవరి 4,

తెలంగాణకే తలమానికంగా నిలవనున్న రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణంపై కేంద్ర, రాష్ట్రాల మధ్య దోబూచులాట కొనసాగుతోంది. ఉత్తరభాగం పనులకు సై అన్న కేంద్రం.... దక్షిణభాగంపై నోరుమెదపడం లేదు. రెండు వైపులు ఒకేసారి చేపట్టాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విజ్ఞప్తి చేసినా.... కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. దాంతో తెలంగాణ ప్రభుత్వం సొంతంగా నిర్మించనుందా అనే చర్చ మొదలైంది. నిధుల సేకరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది ప్రాంతీయ వలయరహదారి దక్షిణభాగం నిర్మాణంపై రాష్ట్రప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. డీపీఆర్ తయారీకి ఇప్పటికే టెండర్లు ఆహ్వానించింది. మొదటిసారి ఒక్క బిడ్ కూడా దాఖలు కాకపోవడంతో రెండోసారి మళ్లీ టెండర్లు పిలవగా...మార్చి 9 వరకు గడవు ఉంది. దక్షిణభాగం పనులకు సుమారు రూ.14 వేల కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. నిధులు సేకరణ, ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు సైతం పిలిచింది. అలాగే వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌కు సలహాలు, సూచనలు ఇవ్వడానికి సైతం టెండర్లు ఆహ్వానించింది. ప్రాంతీయ వలయ రహదారి ఉత్తరభాగం నిర్మాణంపై ఆసక్తి చూపుతున్న కేంద్రం దక్షిణభాగంపై మాత్రం అంతగా ఆసక్తి చూపడం లేదు. దీంతో కేంద్రం చేతులెత్తేస్తే...రాష్ట్ర ప్రభుత్వమే ఈ పనులు చేపట్టేందుకు ఉన్న అవకాశాలను సైతం రేవంత్‌రెడ్డి సర్కార్ ఆలోచిస్తోంది.

నిధులు సమీకరణం ఎలా చేయాలన్నదానిపై దృష్టిసారించింది. ఇప్పిటికే పలుమార్లు దక్షిణభాగం పనులు తామే చేపడతామని సైతం ప్రకటించింది. నిధుల సమీకరణ కోసం ప్రపంచ బ్యాంకు, జైకా, ఏడీబీ సాయం తీసుకోవాలని యోచిస్తుంది. దక్షిణభాగం పనులు చేపట్టాలని కేంద్రాన్ని కోరుతూనే... ప్రత్యామ్నయంగా రాష్ట్రప్రభుత్వం సైతం తన పని తాను చేసుకుంటూపోతోంది. డీపీఆర్, పీఎంయూ, నిధుల సేకరణ వంటి వాటికి టెండర్లు పిలిచి...బిడ్ దక్కించుకునే కన్సల్టెన్సీ సంస్థ ఇచ్చే నివేదికనే కేంద్రానికి ఇచ్చి దాని ఆధారంగా ఈ పనులు కొనసాగించే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ఉన్నతాధికారులు తెలిపారు...తెలంగాణ రీజనల్ రింగ్ రోడ్ ఉత్తరభాగం పనులకు ఇప్పటికే జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ టెండర్లు ఆహ్వానించింది. దీనికి సంబంధించి ఫిబ్రవరి 17న బిడ్‌లు తెరవనున్నారు. ఐదు ప్యాకేజీల్లో చేపట్టనున్న ఈ పనులు సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలోని తంగడ్‌పల్లి వరకు మొత్తం 161.518 కిలోమీటర్ల మేర సాగనున్నాయి. ఉత్తర భాగం పనులకే రూ.7,104.06 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. టెండర్లు దక్కించుకున్న సంస్థ రెండేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలి. అయితే ఉత్తరభాగం పనులతోపాటు దక్షిణభాగం పనులు సైతం సమాంతరంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దాదాపు 189.20 కిలోమీటర్ల మేర చేపట్టనున్న ఈ పనులకు రూ.14వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తోంది.ప్రాంతీయ వలయ రహదారి నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలే పూర్తిగా మారిపోనున్నాయి. భూముల ధరలు పెరగడంతోపాటు స్థిరాస్థి వ్యాపారం వృద్ధి చెందనుంది. అలాగే తెలంగాణలోని ప్రతి నగరం, పట్టణానికి జాతీయ రహదారితో అనుసంధానం ఏర్పడనుంది. ముఖ్యంగా కేపిటెల్ సిటీ హైదరాబాద్‌కు వచ్చే మార్గం సుగమం కానుంది. ఇప్పటికే అందుబాటులో ఉన్న ఓఆర్‌ఆర్...హైదరాబాద్‌కు మణిహారంగా మారింది. దేశంలోని ఏ రాజధానికి లేని విధంగా...రాజధాని చుట్టూ 150 కిలోమీటర్లకు పైగా నిర్మించిన ఈ ఎక్స్‌ప్రెస్ వేతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతోపాటు...సమీపప్రాంతాలన్నీ అభివృద్ధి చెందాయి. ఇప్పుడు కొత్తగా నిర్మించనున్న ఆర్‌ఆర్‌ఆర్‌తో మరింత అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈరెండు వలయ రహదారుల మధ్య ప్రాంతాన్ని తెలంగాణ ప్రభుత్వం వ్యూహాత్మక అభివృద్ధి ప్రాంతంగా భావిస్తోంది.

# ప్రభుత్వ పథకాల పక్కా అమలుకు నిరంతర అభిప్రాయ సేకరణ

అమరావతి:-

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విషయంలో ఎక్కడా అలసత్వం, అవినీతి, నిర్లక్ష్యం కనిపించకూడదని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు సక్రమంగా జరగాలని....ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన మార్పులు చేసుకుని పనిచేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల నిర్వహణపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపై సిఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. పింఛన్ల పంపిణీ, అన్న క్యాంటీన్, ఎరువులు పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం వంటి అంశాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో పాటు పలు మార్గాల్లో నిర్వహించిన సర్వే నివేదికలపై సిఎం సమీక్షించారు. కొన్ని ప్రభుత్వ పథకాల అమలులో అక్కడక్కడా ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఫీడ్ బ్యాక్ పై సమగ్రంగా విచారించి పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి పింఛను ఇంటి వద్ద అందడం లేదని ఫిర్యాదు చేసినా, దీపం పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ డెలివరీలో సమస్యలు వచ్చినా, అవినీతి ఉన్నా, ఆసుపత్రిలో సేవలపై అసంతృప్తి వ్యక్తం చేసినా వాటిపై చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాలపై ప్రజల స్పందన లో అసంతృప్తి వ్యక్తం చేసిన సదరు లబ్దిదారుల వద్దకు వెళ్లి కారణాలు విశ్లేషించాలని సూచించారు. వ్యక్తుల వల్ల గాని, వ్యవస్థలో లోపాల వల్లగాని సమస్య ఉన్నట్లు తేలితే....ప్రతి కాల్ పై విశ్లేషించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దాలని..అయితే ఉద్యోగుల నిర్లక్ష్యం, అవినీతి ఉంటే మాత్రం సహించవద్దని సీఎం స్పష్టం చేశారు. గ్యాస్ పంపిణీ విషయంలో ఎక్కడైనా అవినీతి జరిగితే...గ్యాస్ ఏజెన్సీలను బాధ్యులను చేయాలని సిఎం సూచించారు.

# 40 శాతం ఓటింగ్ షేర్ పై ధీమా

కర్నూలు, ఫిబ్రవరి 4, (న్యూస్ పల్స్)

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గ్రౌండ్ రియాలిటీ పై ఇంకా అర్థమయినట్లు కనిపించడం లేదు. ఎందుకంటే ఆయన తన ఓటమిని సీరియస్ గా తీసుకోవడం లేదు. తనకు 40 శాతం ఓట్లు వచ్చాయని ధీమాగా ఉన్నారు. ఎన్నికలకు కొద్ది రోజులు ముందు పార్టీని యాక్టివ్ చేస్తే సరిపోతుందని ఆయన భావిస్తున్నట్లుంది. అందుకే పెద్దగా వైసీపీలో జరుగుతున్నపరిణామాలను ఆయన సీరియస్ గా తీసుకోవడం లేదు. అందివచ్చే ప్రతి అవకాశాన్ని మలచుకునే ప్రయత్నమూ చేయడం లేదు. టైమ్ అదే కలసి వస్తుందిలే అని గట్టిగా జగన్ భావిస్తున్నట్లుంది. అందుకే పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయం వైసీపీ నేతల్లో కూడా వ్యక్తమవుతుంది.గత ఎన్నికల్లో తన నుంచి వెళ్లిపోయిన వర్గాలను తిరిగి చేర్చుకునే ప్రయత్నం ఈ ఏడు నెలల్లో జగన్ చేసినట్లు కనిపించడం లేదు. ఎందుకంటే ఆయన నాలుగు గోడల మధ్య మన ప్రభుత్వం మళ్లీ వస్తుందని చెప్పి ఆత్మానందం పొందుతున్నారు తప్పించి అంతకు మించిన మానవ ప్రయత్నం ఏదీ చేయడం లేదని పార్టీ నేతలే బహిరంగంగా చెబుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులంటూ నినదించిన జగన్ మూడు ప్రాంతాలకు న్యాయం చేస్తానని ప్రకటించారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇటు ఉత్తరాంధ్రలో గాని, అటు రాయలసీమలో గాని ఆయన పర్యటించింది లేదు. ప్రధానంగా రాయలసీమలోని కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఇంత వరకూ ఏడు నెలల కాలంలో పర్యటించలేదు. అటు వైపు చూడకుండా... ఇక ఉత్తరాంధ్ర జిల్లాల వైపు కూడా ఆయన చూడలేదు. ఇలాగయితే ఎలా అని అనేక మంది వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నా వస్తున్నా అంటూ కాలయాపన చేస్తూ టైం గడిపేస్తున్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి అనేక మంది నేతలు పార్టీని వీడి వెళ్లారు. తాను అధికారంలో ఉన్నప్పుడు ఆ ప్రాంతాలకు తాను ఏంచేసిందీ చెప్పే ప్రయత్నం చేయలేకపోతే ఇక నేతల్లోనైనా ఎలా విశ్వాసం ఉంటుందని భావిస్తున్నారు. నేతలు కూడా డల్ గానే ఉన్నారు. ఉదాహరణకు ముద్రగడ పద్మనాభం వంటి నేతల ఇంటిపై దాడికి ప్రయత్నం జరిగితే కనీసం అక్కడకు వెళ్లి పలకరించే ప్రయత్నం కూడా జగన్ చేయకపోవడాన్ని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఫోన్ లోనే పలకరించడాన్ని కూడా తప్పు పడుతున్నారు. గతంలో మాదిరిగానే ఉంటే ఓటర్లు తమ వద్దకు నడుచుకుని రావడం కలలో కూడా జరగదని చెబుతున్నారు. అయినా జగన్ మాత్రం వెయిట్ చేస్తున్నారు. ఎందుకో తెలియదు కానీ. అధికారంలోకి వస్తే తన కారణంగానేనని చెప్పుకునే వైసీపీ చీఫ్ ఓటమికి మాత్రం వేర్వేరు కారణాలు వెతుక్కోవడం కూడా లీడర్లకు నచ్చడం లేదు. జగన్ లోనే లోపం ఉందన్నది అందరికీ తెలిసిందే. రాజకీయ వ్యూహాలు గ్రౌండ్ చేయడంలో తేడా కొట్టిందనీ తెలుసు. కేవలం అభ్యర్థులను మార్చినంత మాత్రాన జనం ఆదరించరనీ తెలిసి వచ్చింది. కానీ ఇప్పుడు ఏం చేయాలన్నది మాత్రం వైసీపీ నేత వద్ద ఒక రూట్ మ్యాప్ లేకుండా పోయిందన్న కామెంట్స్ వైసీపీలో బలంగా వినిపిస్తున్నాయి. మరి జగన్ ఇప్పటికైనా యాక్టివ్ అవుతారా? లేదా? అన్నది చూడాలి.

# అసెంబ్లీకి వెళ్లకపోతే వేటేనా...

విజయవాడ, ఫిబ్రవరి 4, ( వైసీపీ అధినేత, పులివెందుల ఎమ్మెల్యే జగన్ అసెంబ్లీకి రాకపోతే అనర్హతా వేటు పడుతుందని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అరవై రోజుల పాటు అసెంబ్లీకి హాజరు కాకపోతే అనర్హతా వేటు ఆటోమేటిక్ గా పడుతుందని.. పులివెందులకు ఉపఎన్నికలు వస్తాయన్నారు. అయితే ఇక్కడ ఓ నిబంధన వర్తిస్తుందని ఆయన చెప్పారు. ముందుగా స్పీకర్ అనుమతి తీసుకుని గైర్హాజరు కావొచ్చు. ఎలాంటి అనుమతి లేకుండా సమాచారం లేకుండా మాత్రం అసెంబ్లీకి వెళ్లకపోతే సభ్యులపై అనర్హతా వేటు వేయవచ్చునని ఆయన ప్రకటించారు.వైఎస్ జగన్ లండన్ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తరవాత ఆయన తన వ్యూహం మార్చుకున్నారని అసెంబ్లీకి హాజరయ్యే అవకాశం ఉందని వైసీపీ సోషల్ మీడియా ప్రచారం చేస్తోంది. ఆయన రావాలని తన వాదన వినిపించుకోవాలని రఘురామ అంటున్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి మాత్రమే అసెంబ్లీకి వెళ్లారు. ఆ తర్వాత వెళ్లలేదు. ఆయన పార్టీ ఎమ్మెల్యేలను పంపడం లేదు. దాంతో అసెంబ్లీకి వెళ్లని ఎమ్మెల్యేలుగా వారు విమర్శలు ఎదుర్కొంటున్నారు. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా వేధిస్తున్నారని జగన్ అంటున్నారు. తాను తప్ప మరో పార్టీ ప్రతిపక్షంగా లేదని అలాంటప్పుడు తాను ప్రతిపక్షం కాకుండా మరేమిటని ప్రశ్నిస్తున్నారు. అయితే ప్రతిపక్షం కాదని ఎవరన్నారని..ప్రధాన ప్రతిపక్షం హోదా మాత్రం ప్రజలు ఇవ్వలేదని టీడీపీ నేతలంటున్నారు. జగన్ అసెంబ్లీకి హాజరవుతారని.. వైసీపీ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. ఈ నెలలోనే ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. జగన్ లండన్ నుంచి వచ్చినప్పటి నుంచి ఈ ప్రచారం ఊపందుకుంది. తాజాగా ఆయన విజయవాడకు వచ్చారు. ఈ అంశంపై ఎమ్మెల్యేలకు ఏమైనా క్లారిటీ ఇస్తారో లేదో చూడాల్సి ఉంది. వైసీపీ సోషల్ మీడియా మాత్రం ప్రచారం చేస్తోంది. ఒక వేళ అనర్హతా వేటు వేస్తే ఉపఎన్నికలు వస్తాయి. ఉపఎన్నికల్లో పులివెందుల సీటు కోసం కూడా పోరాడాల్సి వస్తుంది. ఇప్పటికే అక్కడ నీటి సంఘం ఎన్నికల్లో కూడా పోటీ చేయలేకపోయారు. ఇది చాలా రిస్క్ అవుతుందని అనుకుంటున్నారు. జగన్ రిస్క్ లేకుండా ఒకటి, రెండు రోజుల్లో సభకు హాజరై ఆ తర్వాత మరో రెండు, మూడు సెషన్లు రాకుండా ఉండవచ్చని చెబుతున్నారు.అయితే హోదా ఇచ్చే వరకూ అసెంబ్లీకి కి వచ్చేది లేదని జగన్ ప్రకటించారు. హోదా ఇవ్వకపోవడం అధికార కూటమి తప్పని తనను అవమానిస్తున్నారని..అంటున్నారు. ఇప్పుడు అనర్హతా వేటు భయంతో అసెంబ్లీకి వెళ్తే ఎగతాళి చేస్తారని.. అనర్హతా వేటు వేసినా సరే అసెంబ్లీకి వెళ్లేది లేదని ఆయన పట్టుబట్టే అవకాశం ఉందంటున్నారు. అసెంబ్లీకి వెళ్లడం లేదని అందరిపై అనర్హతావేటు వేస్తే అదో దేశవ్యాప్త చర్చ అవుతుందని అలాంటిది జరగాలని ఆయన కోరుకుంటారని అంటున్నారు.

# కోనసీమ రైతులకు సిరులు కురిపించిన కుంభమేళ

రాజమండ్రి, ఫిబ్రవరి 4, (న ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా కోట్ల మంది ప్రజలు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. అక్కడ నదీమాతకు కురిడీ కొబ్బరిని ప్రసాదంగా సమర్పిస్తున్నారు. ఆలయాల వద్ద కూడా కొబ్బరి కాయలు కొడుతున్నారు. ఇవన్నీ ఎక్కడి నుంచి ఎగుమతులు అవుతున్నాయో తెలుసా? కేరళను తలపించే కోనసీమ ప్రాంతం నుంచే. వందల లారీల సరకు ఇక్కడి నుంచి ఎగుమతి అవుతోంది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచే అత్యధికంగా ఈ కొబ్బరి కాయల సరఫరా జరుగుతోందని అధికారులు చెబుతున్నారు. ఈ కుంభమేళా పుణ్యమని కోనసీమలో కురిడీ కొబ్బరి ధర ఒక్కసారిగా పెరిగిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట కొబ్బరి మార్కెట్‌కు దేశవ్యాప్తంగా మంచి పేరుంది. ప్రతి రోజూ దేశం నలుమూలలకు ఇక్కడి నుంచి వందల సంఖ్యలో లారీలు ద్వారా కొబ్బరి ఎగుమతులు జరుగుతుంటాయి. అయితే ఇప్పుడు ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాలో నదీమతల్లికి కురిడీ కొబ్బరి నైవేద్యంగా సమర్పించడం ఆనవాయితీ. దీంతో ఒక్కసారిగా కురిడీ కొబ్బరికి డిమాండ్ పెరిగింది. చాలా కాలం ఆశించిన స్థాయిలో ధర లేక ఇబ్బందులు పడ్డ కోనసీమ కొబ్బరి రైతులు కుంభమేళా కారణంగా లాభాల్లోకి వెళ్తున్నారు. ఇది ఎంతలా అంటే కొబ్బరి మార్కెట్‌లో ధర రూ.18 వేలు నుంచి రూ.20 వేలు వరకు పలుకుతుండడంతో గతంలో ఈ స్థాయి ధర ఎప్పుడూ పలకలేదని అంబాజీపేట కొబ్బరి వ్యాపారులు చెబుతున్నారు.కురిడీ కొబ్బరి కేవలం నూనె అవసరాలకోసమే ఉభయగోదావరి జిల్లాల్లో సుమారు 100 నుంచి 300 లారీల వరకు కొబ్బరి ఎగుమతులు జరుగుతున్నాయని రైతులు చెబుతున్నారు. వ్యాపారస్తులకు, రైతులకు, వినియోగదారులకు గతంలో కేవలం రూ.7 వేలకు పడిపోయిన కొబ్బరి ధర ఇప్పుడు రూ.18 వేలుకుపైబడి పలుకుతోంది. దీనిపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు రైతులు. దీనికి కారణం తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో కొబ్బరి ఉత్పత్తి గణనీయంగా పడిపోవడంతో కోనసీమ కొబ్బరికి అమాంతంగా డిమాండ్ పెరిగింది. కుంభమేళాతో ఇప్పుడు డిమాండ్ బాగా పెరగడంతో కొబ్బరి రైతుల వద్ద కురిడీ కొబ్బరి కొరత ఉందని రైతులు చెబుతున్నారు..కొబ్బరి తోటల్లో పలు రకాల తెగుళ్లతో కొబ్బరి రైతులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సిన పరిస్థితి తలెత్తింది. కొబ్బరి తోటల సస్యరక్షణ చర్యలకోసం లక్షల రూపాయలు ఖర్చు చేసినా ఆశించిన స్థాయిలో ధర లేకపోవడంతో కూడా నష్టపోతున్నారు. అయితే ఇప్పుడు కొబ్బరి ధర అమాంతంగా ఎగబాకడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధానంగా ప్రయాగరాజ్‌లో కుంభమేళాల్లో కోట్ల మంది భక్తులు కొబ్బరిని కొనుగోలు చేయడం ప్రధాన కారణంటున్నారు.

# వ్యవసాయ రంగాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్...

## తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము..

జమ్మికుంట

తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము. మంగళవారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో చెల్పూరి రాము. మాట్లాడుతూ. శనివారం రోజున కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 50,65,345 మొత్తం కేంద్ర బడ్జెట్, రైతంగాన్నీ పేద ప్రజలను వంచన చేసి బడా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉందని పేద ప్రజలకు ఆసరాగాలేని బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు, 2025-2026 బడ్జెట్ తమ రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప దేశ సమ్మిళిత అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్టు లేదని అన్నారు, రైతాంగం ఆదాయాన్ని రెట్టింపు చేసే హామీలో భాగంగా నిధుల కేటాయింపులు లేవని కిసాన్ సమాన్ నిధి ఊసే లేదని, ఎరువులు విత్తనాల సబ్సిడీ గాలికి వదిలేసిందని పంటల బీమా పథకానికి కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ఆధారంగా కనీస గిట్టుబాటు ధరల చట్టం ఈ పార్లమెంటులో చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. నూతన జాతీయ మార్కెటింగ్ విధానం రద్దు చేయాలని విద్యుత్తు సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లేవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని అన్నారు. ఎన్నికలు ఉన్నా రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష సరికాదన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనసులోయి అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్,దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్టు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరం అన్నారు.

# పరిధి దాటేస్తున్న ఎమ్మెల్యేలు...ఎమ్మెల్సీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 4,

తెలంగాణలో రాజకీయాలు రంజుగా మారుతున్నాయి. ఇన్ని రోజులు అధికార ప్రతిపక్షాల మధ్య విమర్శలు, ఆరోపణలు, సవాళ్లు, ప్రతిసవాళ్లు, దూషణలు జోరుగానే సాగాయి.. ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈ పర్వం కొనసాగుతుండగానే అధికార కాంగ్రెస్ పార్టీలో లుక లుకలు మొదలయ్యాయి. కొంతమంత్రి నేతలు అధిష్ఠానానికి కొరకరాని కొయ్యలుగా మారుతున్నారు. మొన్నటివరకు ఒకరిద్దరు సీనియర్లు మాత్రమే సొంత పార్టీ మీద అసహనం వ్యక్తం చేయగా.. ఇప్పుడు జూనియర్లు కూడా మొదలుపెట్టేశారు. వాళ్లైనా కొంచెం ఆచీ తూచి మీడియా ముందు మాటలు వదిలేవారు కానీ.. అధిష్ఠానానికి ఏకు మేకై కూర్చున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ మాత్రం.. సొంత ప్రభుత్వంపైనే దారుణమైన వ్యాఖ్యలు చేస్తుండటం ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణులను తీవ్ర ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ పార్టీ నేతలు తీన్మార్ మల్లన్నపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హన్మకొండ వేదికగా నిర్వహించిన బీసీ రాజకీయ యుద్ధభేరీ సభలో తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లోనే కాదు.. సొంతపార్టీలో అగ్గి రాజేస్తున్నాయి. బీసీ రాగం ఎత్తుకున్న తీన్మార్ మల్లన్న పార్టీలోని ఓ వర్గం నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేయటం.. తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘాటుగా స్పందించారు. చింతపండు నవీన్ కుమార్ పరిధి దాటి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్గొండలో స్వయంగా తాము డబ్బులు పెట్టి.. నవీన్‌ను ఎమ్మెల్సీగా గెలిపించుకున్నామని చెప్పుకొచ్చారు. కావాలనే ఓ వర్గాన్ని నవీన్ టార్గెట్ చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తీన్మార్ మల్లన్నను వదిలే ప్రసక్తే లేదన్నారు. నవీన్‌పై తప్పకుండా పార్టీ అధిష్ఠానం చర్యలు తీసుకుంటుందని అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.కాగా.. హన్మకొండలో నిర్వహించిన బీసీ రాజకీయ యుద్ధభేరి సభలో తీన్మార్ మల్లన్న సొంత పార్టీ నేతలపైనే అనుచిత వ్యాఖ్యలు చేయటం అగ్గిరాజేసింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నాయకుడే ముఖ్యమంత్రి కావటం ఖాయమని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు రేవంత్ రెడ్డే చివరి ఓసీ సీఎం అని తీన్మార్ మల్లన్న వ్యాఖ్యానించారు. తెలంగాణకు బీసీలే ఓనర్లు అని చెప్పుకొచ్చిన మల్లన్న.. బీసీలు ఆర్థికంగా వెనకబడ్డారని చెప్పటం నిజం కాదన్నారు. అవసరమైతే బీఆర్ఎస్ పార్టీని కొనేంత డబ్బు బీసీల దగ్గర ఉందని చెప్పుకొచ్చారు.మరోవైపు.. బీసీ వర్గాలు ఏడాదికి రూ.1.20 లక్షల కోట్లు రాష్ట్ర ఖజానాకు జమ చేస్తుంటే.. ప్రభుత్వం మాత్రం కేవలం రూ.9 వేల కోట్లే కేటాయిస్తుందని తీన్మార్ మల్లన్న అగ్గిమీద గుగ్గిలమయ్యారు. మధ్యలో కొన్ని రాయలేని అనుచితమైన పదాలు కూడా వాడటం గమనార్హం. రాబోయే అన్ని ఎన్నికల్లో బీసీలు పోటీ చేసి ఐక్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. అసలు తీన్మార్ మల్లన్న ఏ పార్టీ అంటూ కామెంట్లు చేస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అయ్యిండి.. సొంత ప్రభుత్వంపై ఓ బహిరంగ సభలో ఇంత దారుణమైన కామెంట్లు చేస్తుంటే.. పార్టీ అధిష్ఠానం ఎలాంటి చర్యలు తీసుకోదా అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. ఆ ప్రశ్నలు సంధిస్తున్న వారితో సొంత పార్టీ నేతలు, శ్రేణులే ఎక్కువగా ఉండటం గమనార్హం.

# బెట్టింగ్ లకు అలవాడు పడి దొంగలుగా మారిన దోస్తులు

మెదక్ఫి,బ్రవరి 4, (న్యూస్ పల్స్)

ఆన్ లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి ఇద్దరు స్నేహితులు దొంగల అవతారం ఎత్తిన వైనం ఇది. ఇద్దరూ ఆన్ లైన్ యాప్ లలో బెట్టింగ్ లు పెట్టి నష్టపోయారు. అప్పు తీర్చడం కోసం చోరీలకు పాల్పడుతున్నారు. ఖాదీర్(25), షఫీ(26) లు మెదక్, కామారెడ్డి జిల్లాల్లో పలు చోట్ల చైన్ స్నాచింగ్ లకు పాల్పడ్డారు. ప్రతి 10 రోజులకోసారి బైక్ పై వచ్చి ఒంటరిగా వెళ్తున్న మహిళలను టార్గెట్ చేసుకుని దొంగతనాలు చేస్తున్నారు. చోరీ చేసిన బంగారాన్ని హైదరాబాద్ లోని వాల్యూ గోల్డ్ షాపులలో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. వాహన తనిఖీల్లో పోలీసులు ఇద్దరిని పట్టుకున్నారు. మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన ర్యాలీ...

తిరుపతి

తిరుపతిలో మంగళవారం కమ్యూనిటీ పారామెడిక్స్ ఓ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మన్నూరు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన ర్యాలీ ప్రకాశం రోడ్ లోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు జరిగింది. బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి ప్రసంగించారు...

ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని క్యాన్సర్ మహమ్మారి లక్షణాలను ముందుగా గుర్తించి వైద్యుల సూచనలతో సకాలంలో ట్రీట్మెంట్ తీసుకుంటే ప్రాణాపాయ పరిస్థితుల నుంచి బయటపడొచ్చని అన్నారు. క్యాన్సర్ కు మూల కారణాలైన మత్తు పదార్థాలు,సిగరెట్ స్మోకింగ్, మద్యపానం లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరగడం ఆందోళనకరమైన విషయం అన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పిస్తున్నదన్నారు. ప్రజలు కూడా ప్రతినిత్యం కొంత సమయం ఆరోగ్యం పై దృష్టి సారించి వ్యాయామం దినచర్యగా ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. క్యాన్సర్ అవగాహన ర్యాలీకి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించి ప్రసంగించిన నవీన్ కుమార్ రెడ్డిని శాలువతో పుష్పగుచ్ఛంతో అధ్యక్షులు దామోదర్ రెడ్డి సభ్యులు సత్కరించారు..

======================చీచీచీ

# బిజెపి తొలితరం నేత, దక్షిణ భారతదేశం తొలి బీజేపీ ఎంపీ చందుపట్ల జంగారెడ్డి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారతీయ జనతా పార్టీలో బిజెపి తొలితరం నేత, దక్షిణ భారతదేశం తొలి బీజేపీ ఎంపీ గా ఎమ్మెల్యేగా సేవలందించిన నాయకుడు చందుపట్ల జంగారెడ్డి, ఈయన 1935, నవంబరు 18న పరకాల గ్రామంలోజన్మించాడు. తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా నివాసం హన్మకొండలో ఉన్నాడు. శ్రీమతి సుదేష్ణాను 1953లో వివాహమాడాడు. తెలంగాణ ప్రాంతానికి హనుమకొండ నుంచే 1984 వరంగల్ జిల్లాలో కాదు అప్పటి మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి లోక్ సభలో బీజేపీకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక వ్యక్తి చందుపట్ల జంగారెడ్డి కావడం విశేషం. ఇక ఆ ఎన్నికల్లో వాజ్ పాయ్, అద్వానీ వంటి బీజేపీ అగ్రనాయకులందరూ పరాజయం పాలయ్యారు. ఆ భారతీయ జనతా పార్టీ జిల్లాలో మొదటి వ్యక్తి. జంగారెడ్డి కొద్ది రోజులు ప్రభుత్వ పాఠశాలలో హయ్యర్ సెకండరీ (టీచర్) బడిపంతులుగా పనిచేశాడు. పరకాల నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా భారతీయ జనసంఘ పార్టీ నుండి ఇండిపెండెంట్ బి. కైలాసం పై గెలిచి శాసనసభలో అడుగుపెట్టాడు. ఇదే పరకాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా మళ్ళీ భారతీయ జనసంఘ పార్టీ నుండి 1972లో పోటీచేసి పింగళి ధర్మా రెడ్డి చేతిలో ఓటమి చెందాడు. తరువాత 1978లో మళ్ళీ పింగళి ధర్మా రెడ్డి పై శాసనసభ్యునిగా మళ్ళీ భారతీయ జనసంఘ పార్టీ నుండి విజయం సాధించాడు. దీనికి వేదిక మాత్రం శాయంపేట అసెంబ్లీ నియోజకవర్గం అయింది. పరకాల అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ కావడం మూలానా ఇద్దరు కూడా రెడ్డి సామాజికవర్గం వారు కావడం వలన పరకాల పక్కనే ఉన్న జనరల్ సీటు శాయంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుండి తలపడ్డారు. 1984 లో భాజపా 543 నియోజకవర్గాలలో కేవలం రెండింటిని గెలుపొందింది ఒకటి అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్ లోని హనుమకొండ కాగా, ఏకే పటేల్ అనే బీజేపీ అభ్యర్థి గెలుపొందిన గుజరాత్ లోని మెహ్సానా నియోజక వర్గం రెండోది. హనుమకొండ నుంచే కాదు మొత్తం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి లోక్ సభలో బీజేపీకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక వ్యక్తి చందుపట్ల జంగారెడ్డి. మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్‌లో కీలక నేతగా దేశంలోనే ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన దివంగత మాజీ ప్రధాని పాములపర్తి వెంకట నరసింహారావు పై 54వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించి దక్షిణ భారతదేశం తొలి బీజేపీ తొలి పార్లమెంటు సభ్యుడుగా హనుమకొండ నుండి జంగారెడ్డి ఎంపికయ్యాడు. దక్షిణ భారతదేశం నుంచి ఆయనే తొలి బీజేపీ ఎంపీ కావడం ఓ రికార్డు. ఆ సమయంలో స్థానికుడు కావడం వలన అభిమానంతో జనం జంగారెడ్డిని ఆదరించారు. ఆ విజయం చరిత్ర పుటల్లో భద్రంగా ఉంది. 1989,1991,1996లో కాంగ్రెస్ పార్టీ నుండి కమాలుద్దీన్ అహ్మద్ చేతిలో జంగారెడ్డి భారతీయ జనతా పార్టీ నుండి పోటీచేసి ఓటమి చెందారు. జంగారెడ్డి 87 యేళ్ళ వయసులో అనారోగ్యంతో బాధపడుతూ 2022, ఫిబ్రవరి 5న హైదరాబాదులో మరణించాడు. ఆయనకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.


# మనోహరాబాద్‌లో డ్రై పోర్టు

మెదక్, ఫిబ్రవరి 4,

సముద్ర ప్రాంతాల్లో పోర్టులు (ఓడరేవులు) ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ సముద్రం లేని చోట నిర్మించే పోర్టులనే డ్రై పోర్ట్ అంటారు. ఇటీవల దావోస్ లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బృందం.. పెట్టుబడులను ఆకర్షించేందుకు తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ పోర్టును మచిలీపట్నం రోడ్డు, రైలు మార్గాల ద్వారా అనుసంధానం చేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనతో డ్రై పోర్ట్ అనేది ఆసక్తికరంగా మారింది. డ్రై పోర్ట్ గురించి డిస్కషన్ మొదలైంది.డ్రై పోర్ట్ అని ఎందుకు అంటారంటే.. ఇది సముద్రానికి దగ్గరగా ఉండదు. అందుకే అలా పిలుస్తారు. డ్రై పోర్టుని మల్టీ మోడల్ లాజిస్టిక్స్ సెంటర్ అని కూడా పిలుస్తారు. దీన్ని రోడ్డు, రైలు మార్గాల ద్వారా పోర్టులకు (ఓడ రేవు) కనెక్షన్ చేస్తారు. ఇక, ఇవి.. ఎక్స్ పోర్ట్, ఇంపోర్ట్ లకు ట్రాన్సిట్ హబ్స్ గా (రవాణ కేంద్రంగా) ఉంటాయి.కంటైనర్ యార్డులు, వేర్‌హౌస్‌లు, కార్గో నిర్వహణ సామాగ్రి, ఎక్స్ పోర్ట్, ఇంపోర్ట్ క్లియరెన్స్‌కు డ్రై పోర్ట్‌లో అధికార యంత్రాంగం, ఇతర వ్యవస్థ ఉంటుంది. సీ పోర్ట్ తరహాలోనే ఇక్కడా కస్టమ్స్ వ్యవస్థ ఉంటుంది. డ్రై పోర్ట్‌కు కనెక్ట్ చేసిన సీ పోర్ట్ ద్వారా వస్తువులు ఎగుమతి, దిగుమతి చేసుకోవచ్చు. డ్రై పోర్ట్ వల్ల సీ పోర్టులపై భారం తగ్గుతుంది.తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మాణంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇందుకోసం సంగారెడ్డి జిల్లా వేదిక కానుందని సమాచారం. తూప్రాన్ సమీపంలోని మనోహరాబాద్‌లో డ్రై పోర్ట్ నిర్మించనున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా డ్రై పోర్ట్ నిర్మిస్తాయి. ఇందుకోసం 350 ఎకరాల భూసేకరణ జరిగినట్లు సమాచారం.డ్రై పోర్ట్ నిర్మాణానికి మనోహరాబాద్ ప్రాంతాన్ని ఎంచుకోవడానికి కారణం లేకపోలేదు. మనోహరాబాద్ ప్రాంతం జాతీయ రహదారికి సమీపంలో ఉంటుంది. పైగా.. డ్రై పోర్ట్ ను రోడ్డు, రైలు మార్గం ద్వారా మచిలీపట్నం పోర్టుకు అనుసంధానించడానికి అనువుగా ఉంటుందట.తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మాణ ప్రతిపాదన ఇప్పటిది కాదు. రాష్ట్ర ఆవిర్భావం నుంచి దీని నిర్మాణం గురించి చర్చ నడుస్తోంది. 2015 జులైలో తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ డ్రై పోర్ట్ పై ఒక ప్రకటన చేసింది. నల్గొండ జిల్లాలో డ్రైపోర్ట్ ఏర్పాటుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నాలు కూడా చేసింది. డ్రై పోర్ట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి, చైనాకు చెందిన నిర్మాణరంగ సంస్థకు 2015లో ఎంవోయూ కుదిరినట్టు సమాచారం. ఆ తర్వాత 2021 జులైలో నల్గొండ దగ్గర 1400 ఎకరాల్లో డ్రై పోర్ట్ నిర్మాణ ప్రతిపాదనకు కేసీఆర్ సర్కార్ ఆమోదం కూడా తెలిపింది.

# రాయలసీమ చుట్టూ రాజకీయాలు

కడప, ఫిబ్రవరి 4, కూటమి పవర్‌లోకి వచ్చినప్పటి నుంచి రాయలసీమ మీద స్పెషల్ ఫోకస్ పెట్టిన జనసేనాని..వచ్చే ఎన్నికల నాటికి ఆ నాలుగు జిల్లాలను తన సైన్యంగా మార్చుకునే వ్యూహం అమలు చేస్తున్నారు. అందుకోసం జగన్ కంచుకోట రాయలసీమ మీద నజర్ పెట్టిన సేనాని..పుంగనూరు నుంచి జంగ్ సైరన్ ఊదారు.పవన్ అల్టిమేట్ పొలిటికల్ టార్గెట్ జగన్‌ను కొట్టడం. ఎన్నికలకు ముందు అధః పాతాళానికి తొక్కుతామని చెప్పి మరీ..వైసీపీని 11సీట్లకే పరిమితం చేసిన పవన్..ఇప్పుడు రాయలసీమ జిల్లాలో వైసీపీ తిరిగి కోలుకోకుండా ప్లాన్ చేస్తున్నారు.




అందుకోసం వైసీపీకి, జగన్‌కు పెద్ద అండగా ఉండే పెద్దిరెడ్డిని టార్గెట్ చేశారు. పుంగనూరు నుంచి పోరు శంఖారావం పూరించారు. జగన్ తర్వాత వైసీపీలో అతిపెద్ద లీడర్‌గా చెప్పుకునే పెద్దిరెడ్డి ఇలాఖ పుంగనూరులో జనసేన భారీ బహిరంగ సభ నిర్వహించింది.అంతేకాదు పెద్దిరెడ్డికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు. పెద్దిరెడ్డి ఎవరెవరి ఆస్తులు కబ్జా చేశారో అన్నీ బయటికి తీస్తామన్న ఆయన..సమయం వచ్చినప్పుడు పెద్దిరెడ్డి, జగన్, ద్వారంపూడితో సహా ఎవరినీ వదిలిపెట్టేది లేదంటూ హెచ్చరించారు. పైగా అవకాశం దొరికినప్పుడల్లా పుంగనూరుకు వస్తానంటూ క్యాడర్, లీడర్లకు భరోసా ఇచ్చారు నాగబాబు.తమ రాజకీయ వ్యూహంతో వైసీపీని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయి టీడీపీ, జనసేన. ఇప్పటికే అవినీతి కేసుల ద్వారా ఆ పార్టీ నేతలపై ఒత్తిడి పెంచగా, మరోవైపు రాజకీయంగా వైసీపీని మరింత ఇబ్బందుల్లోకి నెట్టేలా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారట. అటవీ భూములను ఆక్రమించారంటూ పెద్దిరెడ్డిపై ఇప్పటికే విచారణ స్టార్ట్ అయింది. ఇక కడపలో మహానాడు నిర్వహిస్తామని టీడీపీ ప్రకటించిన మరునాడే..అదే ప్రాంతంలోని పుంగనూరులో జనసేన సభ నిర్వహించడం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది.రాయలసీమలో వైసీపీకి గతంలో గట్టి పట్టు ఉండేది. టీడీపీని స్థాపించి నలభై ఏళ్ళు అవుతున్నా, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలకు మూడు జిల్లాల్లో టీడీపీయేతర పార్టీలకే బలం ఎక్కువగా ఉండేది. ఒక్క ఉమ్మడి అనంతపురం జిల్లా మినహాయిస్తే కడప, కర్నూలు, చిత్తూరు ఉమ్మడి జిల్లాల్లో టీడీపీకి చెప్పుకోదగ్గ స్థాయిలో సీట్లు ఎప్పుడూ రాలేదు.మొన్నటి ఎన్నికల్లో వైసీపీపై తీవ్ర వ్యతిరేకత రావడంతో రాయలసీమలో కూటమి సునామీ రేపింది. ఉమ్మడి అనంతపురం జిల్లాను క్లీన్ స్వీప్ చేయగా, కడపలో పది సీట్లకు ఏడు చోట్ల గెలిచింది. చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో 12 సీట్లు స్వాధీనం చేసుకుంది. రాయలసీమలో ఇన్ని సీట్లు టీడీపీ ఆవిర్భావం తర్వాత ఎప్పుడూ రాలేదు. దాంతో ఇప్పుడున్న బలాన్ని సుస్థిరం చేసుకోవాలని టీడీపీ ప్రణాళిక రచిస్తోంది. ఇదే సమయంలో అధికార బలంతో రాయలసీమలోనూ జనసేన విస్తరణకు ప్లాన్ రెడీ అయింది.టీడీపీ రాయలసీమ మీద ఫోకస్ పెట్టినా..ఇంత దూకుడుగా వెళ్లడం లేదు. పవన్ మాత్రం అందుకు భిన్నంగా బిహేవ్ చేస్తున్నారు. రాయలసీమ జిల్లాల్లో ఏ ఇష్యూ జరిగినా ఇట్టే వాలిపోతున్నారు. ఎంపీడీవో మీద అటాక్ వ్యవహారంపై సీరియస్ అయినా పవన్.. ఏకంగా ఫీల్డ్ విజిట్‌కు వెళ్లి జగన్‌కు వార్నింగ్ ఇచ్చి వచ్చారు. రాయలసీమ మీ జాగీరు ఏం కాదు..గూండాగిరి చేస్తామంటే ఊరుకునేది లేదంటూ ఓపెన్‌గానే స్టేట్‌మెంట్ ఇచ్చారు.అవసరమైతే కడపలోనే క్యాంప్ ఆఫీస్ పెడుతానంటూ ప్రకటించారు. దీన్ని బట్టే రాయలసీమ మీద పవన్ ఎంత కాన్సంట్రేట్ చేశారో అర్థం చేసుకోవచ్చు. అమరావతిలో కూర్చొనో , మీడియా ముందు కాకుండా..డైరెక్టుగా ఫేస్ టు ఫేస్ పాలిటిక్స్ చేస్తున్నారు సేనాని. అందుకే ఇప్పుడు డైరెక్టుగా వైసీపీ కీలక నేతలు అని చెప్పుకునే లీడర్ల నియోజకవర్గాల్లో సభలతో హోరెత్తిస్తున్నారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సొంత జిల్లాపై టీడీపీ ఫోకస్ చేయగా, ఆ పార్టీకి చెందిన మరో ముఖ్యనేత పెద్దిరెడ్డిపై జనసేన యుద్ధం ప్రకటించినట్లు కనిపిస్తోంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రాయలసీమలో పెద్దిరెడ్డి హవా నడిచింది. ఆయన సొంత నియోజకవర్గంలో వైసీపీ తప్ప మరో జెండా ఎగరడం అంత ఈజీ కాదన్న టాక్ ఉంది. అలాంటి చోట జనసేన భారీ బహిరంగ సభ నిర్వహించడం..అదే వేదిక మీద పెద్దిరెడ్డి టార్గెట్‌గా నాగబాబు చేసిన కామెంట్స్ మరింత కాక రేపుతున్నాయి.పెద్దిరెడ్డే కాదు ఏ పిచ్చి రెడ్డి వచ్చినా భయపడం..అంటూ స్ట్రాంగ్ వాయిస్ వినిపించారు నాగబాబు. దీంతో జనసేన పెద్ద ప్లానే వేసిందన్న చర్చ జరుగుతోంది. పెద్దిరెడ్డి పేరు ప్రస్తావిస్తూ డైరెక్టుగా వార్నింగ్ ఇచ్చారంటే..జనసేన జగన్ టార్గెట్‌గానే పావులు కదుపుతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రాయలసీమలో జనసేన వ్యూహాలు ఫలిస్తాయా.? పెద్దిరెడ్డి, జగన్ లాంటి నేతలను కూడా ఓడించగలుగుతారా అనేది వేచి చూడాలి మరి.

# 24 గంటల్లో చోరీ సొత్తు స్వాధీనం అంతరాష్ట్ర ముఠా అరెస్టు

సికింద్రాబాద్.తన కుమారుడి ఎంబీబీఎస్ సీటు కోసం దాచుకున్న సొత్తును దొంగలు అపహరించిన కేసును మహంకాళి పోలీసులు 24 గంటల్లోనే ఛేదించి నిందితులను కటకటాల్లోకి నెట్టారు. చోరీకి పాల్పడ్డ అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను చాకచక్యంగా పట్టుకొని 28 లక్షల నగదు ను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు మహంకాళి ఏసిపి సర్దార్ సింగ్ తెలిపారు. ఓల్డ్ బోయిగూడ లోని దీప్ ఇంజనీరింగ్ కంపెనీ లో రెండు రోజుల క్రితం అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యులు రాత్రివేళ షెటర్ తాళాలు పగలగొట్టి దుకాణంలోకి ప్రవేశించి లాకర్ లో దాచి ఉన్న 30 లక్షల నగదును అపహరించుకొని పారిపోయారు.బీహార్ కు చెందిన ప్రధాన నిందితుడు మురళీధర్ మోహన్ లాల్, ఉత్తరప్రదేశ్ కు చెందిన చంద్ర భాన్ పటేల్, ఉదయ్ రాజ్ సింగ్ లు గత ఐదు సంవత్సరాలుగా మహారాష్ట్ర నుండి వస్త్రాలను తీసుకువచ్చి జనరల్ బజార్ లో విక్రయించేవారని పోలీసులు తెలిపారు. ఈనెల 1వ తేదీ రాత్రి సమయంలో దీప్ ఇంజనీరింగ్ కంపెనీలో చోరీ చేసేందుకు సితార లాడ్జిలో ప్రణాళిక రచించినట్లు పోలీసులు తెలిపారు. చోరీ కేసులో ప్రధాన నిందితుడు మురళీధర్ మోహన్ లాల్ కీలక సూత్రధారిగా వ్యవహరిస్తూ చంద్ర భాన్ పటేల్, ఉదయ్ రాజ్ సింగ్ లతో దొంగతనం చేయించినట్లు విచారణలో వెల్లడైనది పోలీసులు పేర్కొన్నారు. తన కొడుకు వైద్య కోర్సు నిమిత్తం దుకాణంలోని లాకర్లో దాచుకున్న సొత్తు అపహరణకు గురి కావడంతో దీప్ ఇంజనీరింగ్ కంపెనీ యజమాని మహంకాళి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## మూలస్థానేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మంత్రి ఆనం

నెల్లూరు నెల్లూరు నగరంలోని మూలపేట శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయానికి విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి అర్చకులు, అధికారులు వేద మంత్రోచ్చారణలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. మూలపేట శివాలయంలోని శ్రీ సూర్య భగవానుడిని దర్శించుకుని ప్రత్యేక అభిషేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు.

# టచ్ చేసి చూడు... కూటమికి వైసీపీ సవాల్

తిరుపతి, ఫిబ్రవరి 4, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ నాయకుల్లో రోజు రోజుకు ధీమా పెరుగుతుందంట. తమ మీద ఆరోపణలు చేస్తున్న కూటమి నేతలకు కనీసం కేసులు పెట్టే ధైర్యం లేదని, అనేక అంశాలకు సంబంధించి కొనసాగుతున్న దర్యాప్తులు నత్తనడకన సాగుతుండటంతో.. తమను టచ్ చేసే ధైర్యం కూడా వారికి లేదని అంటున్నారంట. వైసీపీ వారిపై టీడీపీ ఆక్రమాలు, మైనింగ్ దందాలు, ఫైల్స్ దగ్ధం, భూ ఆక్రమణలతో పాటు అనేక అక్రమాలకు సంబంధించి ప్రభుత్వం ఆరంభంలో చూపించిన ఇంట్రస్ట్ తర్వాత చూపించడం లేదు. వాటి దర్యాప్తు పురోగతిని కూడా పట్టించుకోవడం లేదు. దాంతో పదేళ్లైనా దర్యాప్తు కొనసాగుతూనే ఉంటుందని సెటైర్లు వినిపిస్తున్నాయి.



ఆ ధీమాతోనే అరు నెలలుగా కేసుల భయంతో సైలెంట్ గా ఉన్న వారు ఎదురు దాడి ప్రారంభించారంటున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు నాయుడు తిరుమలలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరీ టీటీడీలో అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటానని ప్రకటించారు. ఆ దిశగా చర్యలు తీసుకుని..విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. విజిలెన్స్ కూడా గత ఏడు నెలలుగా విచారణ చేస్తుంది. అయితే ఆ విచారణలో ఏం జరుగుతుందో ఎవరికీ అంతుపట్టడం లేదు. విచారణ నివేదిక ఎప్పుడు వస్తుందో ?దోషులు ఎవరో తేల్చడం లేదు. ఇంజనీరింగ్ విభాగంలో అక్రమాలు, శ్రీవాణి నిధులు పక్కదారి, లడ్డూ నాణ్యత లోపాలు, గదుల అక్రమాలు, ప్రమోషన్లలో దందా, కొనుగోళ్లలో అక్రమాలు ఇలా అనేక విషయాలపై విచారణ సాగుతూ నే ఉంది. అయితే ఇప్పటి వరకు గతంలో టీటీడీ ఉన్నతాధికారులుగా పనిచేసిన వారితో పాటు అప్పటి పాలక మండలిని ప్రశ్నించడం అటుంచి.. కనీసం నోటీసు కూడా ఇవ్వని పరిస్థితి.తర్వాత కొన్ని రోజులకే టీటీడీకి ప్రసాదం తయారీ కోసం సప్లై చేసిన నెయ్యిలో కల్తీ జరిగిందనే వాస్తవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా బయటపెట్టారు. దానిపై విచారణకు ఏపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయడం. తర్వాత సుప్రీం కోర్టు ఎంటర్ అయి సీబీఐతో కలిసి జాయింట్ సిట్ ఏర్పాటు చకచకా జరిగిపోయాయి. వారం రోజుల పాటు సిట్ హడావుడి కనిపించింది. ఆ విచారణవివేదిక ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి.ప్రస్తుతం సిట్ దర్యాప్తు కొనసాగుతుందని అంటున్నారు. ఎప్పుడు పూర్తవుతుందో? దోషులెవ్వరో? కొనుగోలుకు సిఫార్సు చేసిన వారు ఎవరు? పాలక మండలి పాత్ర ఎంత? అప్పటి టీటీడీ చైర్మన్ ప్రమేయం? వీటన్నటిపై సిట్ ఏం నిజం నిగ్గు తేల్చిందో తెలియదు. మొత్తం మీద కల్తీ నెయ్యిపై దర్యాప్తు పుర్తయ్యే లోగా పుణ్యకాలం కాస్తా గడిచిపోతుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో కీలక ఫైల్స్ దగ్ధం అయిన తర్వాత కుట్ర కోణం బయటపడింది. డీజీపీతో పాటు సిబిడి చీఫ్, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ సిసోడియా మదనపల్లి వచ్చారు. కేసులో కుట్ర కోణం ఉందని నిర్ధారించారు. కర్నూలు డిఐజి వచ్చి కేసు దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. అప్పుడు సిసోడియా ఇచ్చిన పిలుపునకు బాధితులంతా బయటకు వచ్చారు. వేలాది మంది తమ భూములను పెద్దిరెడ్డి అండ్ టీమ్ ఎలా కబ్జా చేసిందో బయటపెట్టారు. అన్యాయానికి గురైనవారికి న్యాయం చేస్తామని చెప్పారు.అనేక మంది తమ పూర్వీకులనుంచి వచ్చిన ఆస్తులు ఏవిధంగా అన్యాక్రాంతం అయ్యాయో మొర పెట్టుకున్నారు. వేలాది ఎకరాలు కబ్జాకు గురి అయినట్లు వెల్లడై యావత్తు రాష్ట్రం ఆశ్చర్యపోయింది. ఆ క్రమంలో పెద్దిరెడ్డి అనుచరులు మాధవ రెడ్డి, తుకారం లాంటి వారితో పాటు మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాషా, మదనపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి లాంటి వారిపై కేసులు నమోదు అయ్యాయి. తర్వాత కేసు సిబిడికి బదిలీ అయ్యింది. సిబిడి సబ్ కలెక్టర్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ అయిన గౌతమ్ తేజను అరెస్ట్ చేసింది. తర్వాత అరెస్టులు లేవు, కేసు విచారణ ఎంత వరకు వచ్చిందో తెలియదు. కబ్జాలకు పాల్పడిన వారు మాత్రం ఆ స్థలాలు, భూములను ఎంజాయ్ చేస్తున్నారు. దానికి తోడు బాధితులు బయటకు వచ్చి చెప్పినందుకు వారిపై వైసీపీ కేడర్ కేసులు పెడుతోందంట.వాటితో పాటు తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల సందర్భంగా నకిలీ ఎపిక్ కార్డుల కేసు.. చంద్రగిరి నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో అక్రమాలు, తుమ్మలగుంట చెరువు ఆక్రమించి ఏకంగా స్టేడియం నిర్మాణం, తిరుపతి నగర పాలక సంస్థ ఇష్యూ చేసిన టీడీఆర్ బాండ్స్ ఇష్యూ ,ఎన్నికల సందర్భంగా రేణిగుంట సమీపంలో గొడౌన్ లో సీజ్ చేయబడ్డ ఎన్నికల సామాగ్రి కేసు, చంద్రబాబుపై అంగళ్ల వద్ద దాడి కేసు, కుప్పం రెస్కోలో అక్రమ నియామకాలు, చెరువు ఆక్రమణలు ఇలా చెప్పుకుంటే పోతే వైసీపీ శ్రేణులపై పలు కేసులు నమోదయ్యాయి. వాటికి సంబంధించి ఇప్పటి వరకు జిల్లాలో చెప్పుకో దగ్గ అరెస్ట్ లు కాదు కదా.. కనీసం కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై కనీసం కేసులు కూడా పెట్టలేదని కూటమి క్యాడర్ మండి పడుతోంది.అయితే తాజా అటవీ భూములను మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఆక్రమణల పర్వం వెలుగులోకి రావడంతో దీనిని సీరియస్ గా తీసుకున్నామని చెప్పడానికి సీఎం, డిప్యూటీ సీఎం విచారణకు ఆదేశించారు, కలెక్టర్, ఎస్పీలను కూడా విచారణ కమిటీలో సభ్యులుగా చేర్చారు. అయితే దీనిపై పెద్దిరెడ్డి మాత్రం చాల వ్యంగంగా మాట్లాడారు. మీరు ఏం చేయలేరు..ఆరంభంలో చూపించే హడావుడి విచారణలో ఉండదు కదా అన్నట్లు ఆయన వ్యంగాస్త్రాలు విసిరారు. దాంతో పాటు సీఎం, డిప్యూటీ సీఎంలను తీవ్ర స్థాయిలో టార్గెట్ చేసారు. మొత్తం మీద ఇటీవల ప్రభుత్వం ఏమీ చేయలేదన్నట్లు మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది.అనేక ఆరోపణలకు కళ్ళెదుటే సాక్ష్యాలు కనిపిస్తున్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేక పోతుంది? అధికారులు వీరికి సహకరించడం లేదా? మరెందుకు కేసుల విచారణలన్నీ నత్త నడకన నడుస్తున్నాయి? గత ప్రభుత్వం సీఐడీని చాలా సమర్ధంగా పార్టీ కోసం వాడుకుంది. కొన్ని సామాజిక వర్గాల వారికి కనీసం సీఐడీలో పోస్టింగ్ ఇవ్వలేదు. అయితే తాజాగా ఏపీ డిజిపి చేసిన బదిలీలలో వైసీపీని భుజాన మోసిన కీలక అధికారులకు సిఐడిలో పోస్టింగ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. సిఐడి తో పాటు వివిధ విభాగాలలో పనిచేస్తున్న కీలక అధికారులు ఇప్పటికీ తమ మాజీ బాస్ లకు సమాచారం అందచేస్తున్నారంట. అదే విషయాన్ని వైసీపీ నేతలకు చేరవేస్తూ అలెర్ట్ చేస్తున్నారంట. చంద్రబాబు పోలీసు శాఖ విషయంలో కఠినంగా వ్యవహరించక పోవడంతో ఈ విధంగా విచారణలు నత్తనడకన నడుస్తున్నాయని.. దాంతో ప్రత్యర్థులు మీరేం చేయలేరని ఎదురు దాడి చేస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. వైసీపీ హయాంలో చిత్తూరు జిల్లాలో అనేక దందాలు నడిచినప్పటికి చర్యలు తీసుకోలేని స్థితిలో ప్రభుత్వం ఉండటం కూటమి శ్రేణులకు మింగుడు పడటంలేదంట.

# ఘనంగా రథసప్తమి వేడుకలు

**ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వి.వినయ్ చంద్**

**స్వామివారిని దర్శించుకున్న మంత్రులు,ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు**

**అర్ధరాత్రి 12.30 గం.ల నుంచే ప్రారంభమైన క్షీరాభిషేకాలు**

**భారీ ఎత్తున పోలీసు బందోబస్తు**

శ్రీకాకుళం, ఫిబ్రవరి 04:

రాష్ట్ర ప్రభుత్వం రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం అర్ధరాత్రి 12.30 గం.ల నుంచి స్వామి వారికి క్షీరాభిషేకాలు ప్రారంభమయ్యాయి. స్వామివారి నిజరూప దర్శనానికి జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి కూడా వేలాది భక్తులు తరలివచ్చారు.ముందుగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వాడ్రేవ్ వినయ్ చంద్ పూజలు ప్రారంభించి ప్రభుత్వ లాంఛనాలతో పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి నిజరూప దర్శనాన్ని కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్న ప్రజా ప్రతినిధులలో కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, శాసనసభ్యులు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, మామిడి గోవిందరావు, గౌతు శిరీషా, మాజీ కేంద్ర మంత్రి డా.కిల్లి కృపారాణి, ఎమ్ఎల్సి వరుదు కళ్యాణి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ తదితరులు ఉన్నారు.స్వామి వారి నిజరూప దర్శించుకున్న అధికారులు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా, విశాఖపట్నం డిఐజి శ్రీ గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, రెవిన్యూ డివిజనల్ అధికారి సాయి ప్రత్యూష, వెంకటేష్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు భారీగా తరలిరావడంతో భారీఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అరసవల్లికి వచ్చే వాహనాల రాకపోకల ప్రత్యేక దారులుమీదుగా మళ్లించారు. జిల్లా యంత్రాంగం, పోలీస్ అధికారులు చేపట్టిన పటిష్ట చర్యలతో భక్తులకు ఎటువంటి అసౌకర్యము లేకుండా నిజరూప దర్శనం త్వరితగతిన జరిగింది.

# అశ్వాపురంలో అక్రమ మద్యం దంతాను "భద్రంగా"చూసుకుంటా

మమ్మల్ని అడిగేది ఎవ్వరు...

లైసెన్సు గిరిజనుల పేరు మీద

సొమ్ములు దోచుకునేది గిరిజనేతరులు

మధ్యంలో కల్తీ కూడా జరుగుతుందని అనుమానాలు.

మా బెల్ట్ షాపులు మా ఇష్టం అంటున్న అశ్వాపురం మద్యం సిండికేట్ మాఫియా

భద్రాద్రి కొత్తగూడెం

అశ్వాపురం మండలంలో మద్యం సిండికేట్ నాది మద్యం సిండికేట్ ఆఫీసును బెల్ట్ షాపులను అంతా" భద్రం " గా చూసుకుంటా అంటున్న వ్యక్తి.

అశ్వాపురం మండలంలో ప్రభుత్వ అనుమతులు పొందిన మద్యం షాపులకు సమయంతో పనిలేదు, అంతా వారి ఇష్టం?

గత పది రోజుల నుంచి అశ్వాపురం మండలంలో బెల్ట్ షాపులపై జరుగుతున్న కార్యక్రమాలపై అధికారులు ఎందుకు స్పందించడం లేదు? అందుకు కారణం ఏమిటి?

దళిత సంఘాల నాయకులు టెంట్లు వేసిన, రిలే నిరాహార దీక్షలు చేసిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఎందుకు స్పందించడం లేదు దళిత సంఘాలు అంటే చిన్న చూపా? లేదంటే బెల్ట్ షాపులకు పరోక్షంగా మద్దతు తెలుపుతున్నారా అనే అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయి. వివరాల్లోకి వెళ్ళితే.....

అశ్వాపురం మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ ఆసుపత్రి ముందు దేవాలయం పక్కన ఒక ఇంటిని సిండికేట్ ఆఫీస్ గా చేసుకోని బల్క్ లో బెల్ట్ షాపులకు సమయం సందర్భం లేకుండా విచ్చలవిడిగా మద్యం సరఫరా చేస్తున్నారు.

మద్యం షాపు యజమానులు బెల్టు షాపుల నిర్వాహకులతో చేతులు కలిపి వారికి సహకరిస్తున్నారు. ఒక్కో సీసాపై అదనంగా 20 రూపాయల చొప్పున తీసుకుని కావాల్సినవన్నీ అందిస్తున్నారు. బెల్టు షాపులవారు వాటిని గ్రామాలకు తీసుకెళ్లి.. ఆ రేటుపై అదనంగా మరో 30 నుంచి 40 రూపాయలు వసూలు చేసి మందుబాబులకు అమ్ముతున్నారు. మద్యం దుకాణాల్లో 160 రూపాయలు ఉండే బీరు సీసా.. బెల్టు షాపుల్లో 250 రూపాయలకు విక్రయిస్తున్నారు. డిమాండ్‌ను బట్టి ఈ రేటు ఇంకా పెరుగుతుంది. ఈ మద్యం దందా పై తక్షణమే ఎక్సైజ్ అధికారులు స్పందించి కట్టడి చేయాలని పలు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

గ్రామాల్లో ఎనీ టైం మద్యం

పట్టణ ప్రాంతాల్లో రాత్రి సమయంలో మద్యం దొరకదు కానీ మండల కేంద్రంలో గ్రామీణ ప్రాంతాల్లో ఈ మధ్య రాత్రి అయినా బెల్ట్ షాపు తలుపు తడితే చాలు ఏటీఎం లాగా కావలసిన మద్యం ప్రత్యక్షమం అవుతుంది. ధర ఎంతైనా పర్వాలేదు అన్నట్లు మద్యం ప్రియుల వ్యవహారం ఉంది. ఏది ఏమైనా గ్రామాల్లో బిచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వాహకంతో ప్రధానంగా యువత పెడదారిలో ప్రయాణిస్తోంది. ఎంతో విలువైన తమ భవిష్యత్తును అభాసుపాలు చేసుకుంటున్నారు. గ్రామాల్లో మధ్య రాత్రి మద్యం అమ్మకాలు చేయడం వలన యువత మత్తులో ఏం చేస్తుందో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొంది.

పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు...

విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చి పెడుతోంది. ఊరూరా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వేచిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండటంతో యువత పెడదారి పడుతోంది. ఎక్సైజ్ అధికారులు మాముళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆటోలలో లక్షలు విలువ చేసే మద్యం స్టాకు తీసుకొని వచ్చే సెలవ దినాల్లో ఎలాంటి భక్తి భయం లేకుండా మద్యం విక్రయాలను సాగిస్తున్నారు. ఇదంతా సాగుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెట్టినట్లు వ్యవహరించడం పట్ల మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# తిరుమల రథ సప్తమి వేడుకలకు భారీ బందోబస్తు

తిరుమల ఫిబ్రవరి 4,(న్యూస్ పల్స్)

తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏటా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు... ఈ నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ రోజు బందోబస్తు విధులకు హాజరైన సిబ్బందికి జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రావు రు తిరుమల ఎస్.వి హై స్కూల్ గ్రౌండ్ లో సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ శ్రీవారి రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్న నేపథ్యంలో శ్రీ సుమారు 2 లక్షలు పైగా భక్తులు హాజరవుతారు. తదనుగుణంగా సుమారు 1400 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

ఉదయం 5:30జీఎ గంటలకు సూర్యప్రభ వాహనంతో ప్రారంభమయ్యే ఈ మహత్తరమైన వేడుకలలో గరుడ వాహనం మరియు చక్ర స్నానానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. కావున దానికి అనుగుణంగా బందోబస్తు పోలీసు అధికారులు, సిబ్బంది సిద్దంగా ఉండాలన్నారు. పోలీసులు భక్తులతో గౌరవంగా, మర్యాదపూర్వకంగా మెలగి రథసప్తమి రోజున ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకొనే విధంగా చర్యలు చేపట్టామన్నారు.

చిన్నపిల్లలు తప్పిపోకుండా ఉండేందుకు పిల్లలకు తప్పనిసరిగా వారి తల్లిదండ్రుల వివరాలు, ఫోన్ నెంబర్లను తెలియజేసే జీయో ట్యాగింగ్ ను అమలు చేస్తున్నాము. దయచేసి పిల్లల తల్లిదండ్రులు పోలీసులకు సహకరించి, ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని భక్తులను కోరారు

====================

# సంక్రాంతికి వస్తామన్నారు... ఉగాదికైనా... అధినేతల మౌనం వెనుక వ్యూహం...

హైదరాబాద్, ఫిబ్రవరి 4, ( ఆ ఇద్దరూ పార్టీల అధ్యక్షులు. అంతేకాదు మాజీ సీఎంలు కూడ. తమ పార్టీలకు పునర్వైభవం తీసుకురావాలన్న ఆకాంక్ష ఇద్దరిదీ. మొన్నటి వరకు ఇద్దరూ మా అడుగులు.. ఇక ముందుకు వేస్తున్నాం అంటూ ప్రచారం సాగించారు. క్యాడర్ కూడ అయితే ఓకే అనే రేంజ్ లో రెడీ అయ్యారు. చివరకు ఆ చల్లని కాలం ముగిసింది. వారేమో క్యాడర్ లోకి రాలేదు. అసలు తమ పార్టీ అధినాయకుల మనసులో ఏముందో తెలుసుకొనే ప్రయత్నాల్లో ఆ రెండు పార్టీల నాయకులు తలమునకలు అవుతున్నారట. ఇంతకు ఆ ఇద్దరు నేతలెవరంటే.. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్.అధికారంలో ఉన్నన్ని రోజులు భాయ్.. భాయ్ మాదిరిగానే ఉన్నారు. ఏపీలో ఎన్నికలు జరిగిన సమయంలో అయితే రానున్నది జగన్ రాజ్యమేనంటూ మాజీ సీఎం కేసీఆర్ జోస్యం కూడ చెప్పారు. అయితే ఫలితం తారుమారైంది. తెలంగాణ లో కేసీఆర్ మాజీ అయ్యారు.. ఏపీలో జగన్ కూడ మాజీ అయ్యారు. ఇద్దరికీ ఎన్నికలు కోలుకోలేని దెబ్బతీశాయని ఎన్నికల ఫలితాలను బట్టి చెప్పవచ్చు. తెలంగాణలో అయితే ఎంపీ ఎన్నికల్లో ఏమాత్రం హవా చూపించలేదు బీ ఆర్ఎస్. ఇలా వీరిద్దరూ పార్టీకి పునర్వైభవం తెచ్చేందుకు సమాయత్తమయ్యారు.సంక్రాంతి ముందు వరకు ఇద్దరిదీ ఒకటే మాట.. ఒకటే బాటలా టాక్ నడిచింది. జనవరి నెలాఖరున జనంలోకి వస్తున్నామని ఇద్దరూ ప్రకటించారు. తెలంగాణలో కేసీఆర్, ఏపీలో జగన్ ఒకేసారి జనంలోకి వస్తారని ఆయా పార్టీల క్యాడర్ కూడ భావించారు. కానీ చివరకు డ్యామిట్ కథ అడ్డం తిరిగిందనే తరహాలో.. ఇద్దరూ బయటకు రాలేదు. అంతలోనే ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రెండు రాష్ట్రాలలో కోడ్ అమల్లోకి వచ్చింది.ఇప్పటికే జనంలోకి వచ్చి పర్యటన సాగించి ఉంటే దాని ఫలితం వేరేలా ఉండేదని, ఇప్పుడు వచ్చినా ఎన్నికల హంగామా కిందికే పోతుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ఏపీలో వైసీపీ పరిస్థితి అయితే పెద్ద క్యాడర్ నాయకులు గుడ్ బై చెప్పడంతో క్యాడర్ చిన్నబుచ్చుకున్నారట. ఏకంగా విజయసాయి రెడ్డి రాజీనామా చేయడంతో పార్టీలో కాస్త సైలెంట్ వార్ జరుగుతుందా అనే ప్రశ్నలను క్యాడర్ లేవనెత్తుతున్నట్లు సమాచారం. అలాగే తెలంగాణలో కేసీఆర్ అయితే ఇటీవల సమావేశం నిర్వహించి వస్తున్నా అంటూ మరోమారు తన వాణి వినిపించారు.అదే తీరులో విదేశీ పర్యటన ముగించుకున్న జగన్ కూడ కేసీఆర్ రూట్ లోనే వస్తున్నా అంటూ ప్రకటిస్తారన్న ప్రచారం సాగుతోంది. అసలే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీల ప్రభావం కనుమరుగైతే, ప్రజల్లో పార్టీల స్థితిగతులపై ఎన్నో సందేహాలు వ్యక్తమయ్యే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే క్యాడర్ చేజారి పోతున్న వేళ, వీరు వేసే ప్లాన్స్ ఎవరికీ అంతుబట్టడం లేదట. మరి ఈ ఇద్దరు మాజీ సీఎంలు తమ పార్టీ క్యాడర్ కి భరోసా కల్పించేందుకు, కాపాడుకొనేందుకు ఏ రూట్ లో వెళ్తారన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

# మండుతున్న వంట నూనెలు...

విజయవాడ, ఫిబ్రవరి 4, ( వంట నూనెల ధరల నియంత్రణకు చేపట్టిన చర్యలు ముణ్ణాళ్ల ముచ్చటగా మారాయి. ఇప్పటికే మిల్లింగ్ ధరలకే సన్న బియ్యం విక్రయాలు మాయం కాగా తాజాగా వంట నూనెల ధరల నియంత్రణను కూడా ఎత్తేశారు. వంట నూనెల ప్యాకింగ్ యూనిట్లు, హోల్‌సేల్ వ్యాపారులను ఒప్పించి తగ్గింపు ధరలకు చేపట్టిన విక్రయాలు ఎక్కడా కనిపించడం లేదు. ధరల తగ్గింపులో వ్యాపారుల మాయాజాలం వెలుగులోకి వచ్చింది.రిఫైండ్ ఆయిల్, పామాయిల్ ధరలపై గరిష్ట ధరల్ని నిర్ణయించి వాటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది ఆదేశించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రకమైన ధరలతో వంట నూనెలు విక్రయించాలని వ్యాపారులను మంత్రి నాదెండ్ల అప్పట్లో ఆదేశించారు.శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ఒకే రకమైన ధరల్ని అమలు చేస్తున్నామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల అప్పట్లో చెప్పారు. ఏపీలో ఇప్పుడు ఎక్కడా ఆ ధరలతో విక్రయాలు జరగడం లేదు. రిఫైండ్ ఆయిల్ ధర రూ.150-160 మధ్యలో విక్రయిస్తున్నారు.శ్రీకాకుళంలో ఉన్న ధరలనే చిత్తూరులో కూడా ఉండాలని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల అప్పట్లో వ్యాపారులకు ఆదేశించారు. వంటనూనెల అమ్మకంలో వ్యత్యాసం లేకుండా ఒకే ధరకు అమ్మకం జరపాలని సివిల్ సప్లైస్ శాఖ ఆదేశించింది. వంట నూనెల సప్లయర్స్, డిస్ట్రిబ్యూటర్లు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, వర్తకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రతి రేషన్ కార్డుపై రిఫైండ్ ఆయిల్‌ను గరిష్టంగా రూ.124కు, పామాయిల్‌ను రూ.110కు విక్రయించాలని నిర్ణయించారు. ప్రతి ఇంటికి రేషన్ కార్డుపై నెలకు సరిపడా వంట నూనెను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని నిర్ణయించారు. దీనిపై పెద్ద ఎత్తున ప్రచారం కూడా చేసుకన్నారు.రాష్ట్రంలోని కోటి 49లక్షల కుటుంబాలకు రేషన్ కార్డు సదుపాయం ఉండటంతో వారికి సబ్సిడీ ధరలపై వంట నూనె అందుతుందని చెప్పారు. రేషన్ కార్డులు లేని కుటుంబాలకు సబ్సిడీ



ధరలతో నూనెలు విక్రయించాలని మాల్స్‌ను ఆదేశించారు. వంట నూనెల ధరల నియంత్రణ, కృత్రిమ కొరత, నిల్వలను దాచి పెట్టడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ప్రభుత్వ ప్రకటనలు, చర్యలు కంటి తుడుపు చర్యలుగా మిగిలిపోయాయి.వంట నూనెల ధరల తగ్గింపులో కిటుకును హోల్ సేల్ వ్యాపారులు బయటపెట్టేశారు. ప్రభుత్వం బలవంతం చేయడంతో కొన్నాళ్ల పాటు తగ్గింపు ధరలతో విక్రయాలు జరిపారు. అదే సమయంలో ఆ నష్టం తమపై పడకుండా ఆయిల్ కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు జాగ్రత్త పడ్డారు. సాధారణంగా కిలో వంట నూనెను లీటర్లలో కొనుగోలు చేస్తే లీటర్లకు దాదాపు 910 గ్రాముల నూనె ప్యాక్ చేయాల్సి ఉంటుంది.ధరల ప్యాకింగ్‌లో దాని బరువు 860గ్రాములకు తగ్గించేశారు. వంట నూనెల్ని లీటర్ ప్యాకెట్‌లో పామాయిల్‌ను 860-870 గ్రాములకు పరిమితం చేసి విక్రయించారు. ఇలా కొంత కాలం విక్రయించిన తర్వాత అంతా మర్చిపోయారనుకుని మళ్లీ పాత ధరలతో వంట నూనెల విక్రయాలు ప్రారంభించారు. సివిల్ సప్లైస్ హడావుడి తగ్గిపోవడంతో మళ్లీ మార్కెట్‌లో ధరలు పెరుగుతున్నాయని విజయవాడకు చెందిన హోల్ సేల్ వ్యాపారులు చెబుతున్నారు.

# కొరడా ఝూళిపిస్తున్న ట్రంప్

న్యూయార్క్, ఫిబ్రవరి 4,(న్యూస్ పల్స్)

ట్రంప్ కెనడా, మెక్సికో, చైనా దేశాలపై అదనపు సుంకాల కొరడాను ఝుళిపిస్తున్నారు. అధికారంలోకి వస్తే అక్రమ వలసలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా అడ్డుకుంటానని చెప్పినట్టుగానే.. ట్రంప్ ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. కెనడా, మెక్సికో దేశాల నుంచి చేసుకుంటున్న దిగుమతులపై 25% సుంకం విధిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు.. ఓ మత్తు పదార్థం తయారీకి అవసరమైన మూడి పదార్థాన్ని చైనా సరఫరా చేస్తోందని ఆరోపిస్తూ.. ఆ దిగుమతులపై 10 శాతం మేర అదనపు సుంకం విధిస్తూ ట్రంప్ ఉత్తర్వులు జారీ చేశారు. కెనడా నుంచి దిగుమతి చేసుకునే చమురు, సహజవాయువు వంటి ఇంధన వనరులపై మాత్రం 10 శాతం సుంకం విధిస్తున్నట్టు ట్రంప్ నిర్ణయం తీసుకోవడం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.ఈ సుంకాలు విధించడానికి అనువుగా అమెరికాలో ఆర్థిక అత్యయిక పరిస్థితి ని ట్రంప్ ప్రకటించడం విశేషం. నిషేధిత మాదకద్రవ్యాలు అమెరికాలోకి రావడం.. వాటిని ప్రజలు వినియోగించడం వల్ల ఆరోగ్య సంక్షోభం ఏర్పడుతోందని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కృత్రిమ మత్తు పదార్థాలను అక్రమంగా తరలిస్తున్న నేరగాళ్లకు, వాటి ముఠాలను చైనా అడుకోవడం లేదని ట్రంప్ మండిపడుతున్నారు. అందువల్లే ఆయన వైట్ హౌస్ ద్వారా ఒక ప్రకటన విడుదల చేయించారు. ఇక మెక్సికోలో మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేసే ముఠాలకు ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయని ట్రంప్ ఆరోపించడం విశేషం. మాదకద్రవ్యాల తయారీ, ముఠాలకు మెక్సికో ప్రభుత్వం సహకరిస్తుందని ట్రంప్ మండిపడుతున్నారు. అవన్నీ కూడా అమెరికాకు చేరుతున్నాయని.. మాదకద్రవ్యాలను అధికంగా తీసుకోవడం వల్ల అమెరికన్లు చనిపోతున్నారని ట్రంప్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందువల్లే ఈ నిర్ణయం తీసుకున్నానని ట్రంప్ తన వైట్ హౌస్ ద్వారా ప్రకటించారు.మరోవైపు తనపై విధించిన సుంకాలపై మెక్సికో, చైనా కూడా ఘాటుగానే స్పందించాయి. అమెరికాపై ప్రతికార చర్యలు ఉంటాయని ప్రకటించాయి. తాము అమెరికా నుంచి దిగుమతి చేసుకునే 155 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై 25 శాతం సుంకాన్ని చూపిస్తామని కెనడా ప్రధానమంత్రి



జస్టిన్ ట్రూడో ప్రకటించారు.. 30 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై వెంటనే.. మరో 125 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై 21 రోజుల తర్వాత సుంకాలు విధిస్తామని వెల్లడించారు.. ఈ లోగానే కెనడా కంపెనీలు ఉత్పత్తుల తయారీకి ప్రత్యామ్నాయాలను చూసుకోవాలని అన్నారు. ఇక మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా తమ దేశ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా ఇతర మార్గాలు కూడా వెతుక్కోవాలని.. ప్లాన్ బి అమలు చేయాలని అధికారులకు సూచించారు.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ఆరోపణలపై ఆమె మండిపడ్డారు. ప్రభుత్వానికి.. మాదకద్రవ్యాలను రవాణా చేసే ముఠాలతో ఎటువంటి సంబంధం లేదని ఆమె పేర్కొన్నారు.. ఇక అమెరికా తమపై విధించిన పది శాతం ఆదనపు సుంకాలను ప్రపంచ ఆరోగ్య సంస్థలో సవాల్ చేస్తామని చైనా హెచ్చరించింది. ట్రంప్ తీసుకొని నిర్ణయం డబ్ల్యూటీవో నిబంధనలను వ్యతిరేకించడమేనని మండిపడింది..

# వైరస్ తో కోళ్ల మృత్యు వాత లబోదిబోమంటున్న రైతులు.

కామారెడ్డి ఫిబ్రవరి 4,(న్యూస్ పల్స్)

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో వైరస్ కలకలం కలకలం రేపింది. వైరస్ తొ వేల కొద్ది కోళ్లు చని పోతున్నాయి. కోళ్ల ఫారం యజమానులు లక్షల్లో నష్ట పోతున్నారు. వైరస్ సోకిందని చికెన్ ధరలు తగ్గిపోయి అమ్ముడు పోక షాపు యజమానులు సైతం నష్ట పోతున్నారు. ఫారం యజమానులు నెత్తిన చేతు పెట్టుకుని వాపోతున్నారు. కిష్టపూర్ లొ 2500 కోళు చని పోయినట్లు ఒక యజమాని తెలిపారు. సుమారు 4.5 లక్షలు నష్ట పోయినట్లు తెలిపాడు.ఎక్కడ చూసినా కొళ్ల ఫాంలు ఖాళీ అయ్యాయి. ప్రభుత్వం ఆదుకోవాలని యజమానులు కోరుతున్నారు.

# పసికందు మృతదేహంతో అందోళన

రాజన్న సిరిసిల్ల ఫిబ్రవరి 4, (

ఏడు రోజుల పసికందు మృతదేహంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. డాక్టర్ నిర్లక్ష్యం వల్లే శిశువు మృతి చెందిందని ఆరోపించారు. సిరిసిల్ల అశోక్ నగర్ కు చెందిన రాగల్ల రాధ-రాజమౌళి దంపతులకు శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారి జన్మించింది. మూడు రోజుల తర్వాత పసికందు పరిస్థితి విషమంగా ఉందని కరీంనగర్ తరలించారు. అక్కడినుంచి హైదరాబాద్ కు తీసుకకువచ్చారు. అక్కడ చికిత్స పొందుతూ పసికందు మృతి చెందింది. సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం పాప చనిపోయిందంటు కుటుంబసభ్యులు ఆవేదనతో ఆందోళనకు దిగారు.

# భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఘనంగా రథసప్తమి వేడుకలు

భద్రాచలం ఫిబ్రవరి 4, (

భద్రాద్రి రామయ్య ఆలయంలో మంగళవారం ఉదయం రథ సప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయంలో తెల్లవారుజామున మూడు గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. ఆలయంలో మూలవరులకు ప్రత్యేక పూజల అనంతరం పట్టు వస్త్రాలతో స్వామివారలను అలంకరింపజేసి సూర్యప్రభ వాహన సేవ జరిపారు. సూర్యోదయం సమయంలో సూర్యప్రభ వాహనంపై తిరువీధుల్లో ఉత్సవమూర్తులను ఊరేగించారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్సై మృతి

## ఘటనలో మరోకరు కుడా మృతి

జగిత్యాల ఫిబ్రవరి 4, (

రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్ ఐ శ్వేతతో పాటు మరొకరు మృతి చెందారు. గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ వద్ద ఘటన చోటు చేసుకుంది. బైక్ ను తప్పించబోయి కారు చెట్టుకు ఢీ కొట్టింది. కారు డ్రైవింగ్ చేస్తున్న ఎస్ శ్వేత, బైకు మీదున్న వ్యక్తి మృతి అక్కడికక్కడే మృతి చెందారు. గతంలో వెల్గటూర్ లో ఎస్ ఐ గా విధులు నిర్వహించిన శ్వేత, ఇప్పుడు డీసీఆర్బీలో పనిచేస్తున్నట్లు సమాచారం. కోరుట్లలో కుడా ఎస్సైగా విధులు నిర్వహించింది. ఆర్నకొండ నుంచి జగిత్యాల కి వెళ్లే క్రమంలో ప్రమాదం జరిగింది.

# రూపాయికి ఏమైంది....

ముంబై, ఫిబ్రవరి 4,

అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి చారిత్రాత్మక క్షీణతను చవి చూసింది, మొదటిసారిగా రూ. 87 స్థాయికి పైగా పతనమైంది. కరెన్సీ మార్కెట్ ప్రారంభంలో, డాలర్‌తో రూపాయి 42 పైసల పతనంతో 87.06 వద్ద ప్రారంభమైంది. ట్రేడింగ్ ప్రారంభమైన 10 నిమిషాల్లోనే ఆ నష్టం 55 పైసలకు చేరింది. ఈ భారీ పతనం కారణంగా, యూఎస్ డాలర్‌తో భారత రూపాయి మారకం విలువ రూ. 87.16 కు పడిపోయింది. రూపాయి పతనానికి కారణం డాలర్ ఇండెక్స్ బలపడడం. ఇది, డాలర్‌తో ట్రేడ్ చేసే కరెన్సీలపై ప్రభావం చూపించింది. అమెరికా విధించిన సుంకాలు డాలర్ ఆకర్షణను పెంచాయి, ఫలితంగా దీనికి వ్యతిరేకంగా పని చేసే అన్ని కరెన్సీలలో క్షీణత కనిపించింది. ముఖ్యంగా, వర్ధమాన దేశాలకు అమెరికా నుంచి వస్తున్న సంకేతాలు, భారత కరెన్సీ రూపాయిని బలహీనపరిచేలా పని చేస్తున్నాయి. కరెన్సీ మార్కెట్ ప్రారంభ ట్రేడింగ్‌లో కనిపించిన బలహీనత జూ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువను 87.16 కనిష్ట స్థాయి వద్దకు పడిదోసింది. ఈ పతనం ఇంకా కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. రూపాయి పతనం వల్ల భారతీయ ఎగుమతి కంపెనీలు, ముఖ్యంగా ఐటీ కంపెనీలపై సానుకూల ప్రభావం పడుతోంది, విప్రో షేర్లు లాభపడుతున్నట్లు కనిపిస్తోంది. ఐటీ కంపెనీలకు డాలర్లలో ఆదాయం వస్తుంది కాబట్టి, డాలర్ బలం ప్రభావంతో మన దేశంలోని ఐటీ కంపెనీల ఆదాయం రూపాయలలో చూస్తే పెరుగుతుంది.భారతీయ స్టాక్ మార్కెట్ ఈ రోజు బ్యాడ్ స్టార్టింగ్ చూసింది. ప్రధాన సూచీలు ఖాఇ సెన్సెక్స్ ఉ ఔాఇ నిఫ్టీ భారీ క్షీణతతో ప్రారంభమయ్యాయి. బీఎస్ఇ సెన్సెక్స్ 442.02 పాయింట్లు లేదా 0.57 శాతం పతనంతో 77,063 వద్ద ప్రారంభమైంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 162.80 పాయింట్లు లేదా 0.69 శాతం క్షీణతతో 23,319 స్థాయి వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. తొలి సెషన్‌లో ఈ నష్టాలు మరింత పెరిగాయి. ఉదయం 10.37 గంటల సమయానికి బీఎస్ఇ సెన్సెక్స్ 561.40 పాయింట్లు లేదా 0.72 శాతం జారిపోయి 76,944.56 వద్ద ఉంది.ప్రారంభమైంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 209.20 పాయింట్లు లేదా 0.89 శాతం క్షీణించి 23,272.95 వద్ద ట్రేడయింది.

భారత శక్తి
బుధవారం, 5 ఫిబ్రవరి 2025

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో భారీగా అనర్హుల దరఖాస్తులు

వరంగల్, ఫిబ్రవరి 4,

రాష్ట్రంలో భూమిలేని వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం ప్రతీయేటా రూ.12వేలు ఆర్థిక సాయం అందించేందుకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాన్ని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఈ పథకాన్ని గతనెల 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ పథకంలో అర్హత పొందాలంటే భూమి లేనివారై ఉండంతోపాటు 2023-24లో ఉపాధి హామీ పథకం కింద 20రోజుల పనిదినాలు పూర్తిచేసినవారై ఉండాలి. ఇప్పటికే భూమిలేని, ఉపాధి కూలీకి వెళ్తున్న పేద కుటుంబాలను ఎంపిక చేసిన ప్రభుత్వం.. వారి ఖాతాల్లో నగదు జమచేసే ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడతలో 18,180 మంది ఖాతాల్లో రూ.6వేల చొప్పున రూ.10.90 కోట్లకుపైగా నగదును జమ చేసింది. అయితే, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మిగిలిన లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ నిలిచిపోయింది.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంకు రాష్ట్ర వ్యాప్తంగా ఆరు లక్షలకుపైగా లబ్ధిదారులు ఎంపికయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఐదారు జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాల్లో దరఖాస్తుల నమోదు ప్రక్రియ పూర్తయింది. ఈ పథకానికి 2,24,487 దరఖాస్తులు కొత్తగా వచ్చాయి. వాటిని పరిశీలించిన అధికారులు 19,193 దరఖాస్తులను పథకంకు అర్హత ఉన్నట్లు గుర్తించగా.. 1,44,784 అప్లికేషన్లు రిజెక్ట్ చేశారు. ఇంకా 49,542 దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 5,80,577 మందిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులుగా ప్రభుత్వం గుర్తించింది. మరో 20 నుంచి 30వేల మంది అర్హుల జాబితాలో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం కింద ఆరు లక్షలకుపైగా లబ్ధిదారులు ఎంపికయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియను మరో వారం రోజుల్లో పూర్తిచేయనున్నట్లు సమాచారం.భూమి ఉండి ఉపాధి పనులకు వెళ్తున్న వారుసైతం ఈ పథకానికి దరఖాస్తులు చేసుకుంటుండం వల్లనే అధిక సంఖ్యలో దరఖాస్తులు రిజక్ట్ అవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. అప్లికేషన్ల నమోదు, అర్హుల వివరాలను ప్రత్యేక పోర్టల్ లో ఎంట్రీ చేస్తున్నారు. ఇందులో లబ్ధిదారుల పేరు, ఆధార్ కార్డు వివరాలు నమోదు చేయగానే.. వారిపేరు మీద భూమి ఉందా.. లేదా అనే వివరాలు తెలిసిపోతాయి.దీంతో ఎవరిపేరు మీద అయిన భూమి ఉంటే ఆటోమేటిక్ గా ఆ దరఖాస్తు రిజక్ట్ అవుతుంది.

కుటుంబంలో ఎవరికి భూమి ఉన్నా అనర్హులే..

జాబ్ కార్డు కలిగిన కుటుంబంలో ఏ ఒక్కరి పేరుమీద సెంటు భూమి ఉన్నా వారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంకు అనర్హులుగా అధికారులు పేర్కొంటున్నారు. కుటుంబ యాజమానికి భూమి లేకుండా ఇతర కుటుంబ సభ్యులపై సెంటు భూమి ఉన్నా వారినీ లిస్ట్ నుంచి తొలగిస్తున్నారు. అయితే, ఇక్కడ అర్హత ఉన్నవారిని కొత్త సమస్య వేధిస్తోంది. వాస్తవానికి వారి పేరుమీద, కుటుంబ సభ్యుల పేరుమీద సెంటు భూమి లేకున్నా.. గతంలో భూమి ఉండి అమ్ముకున్నప్పటికీ రికార్డుల్లో కొందరి పేర్లు అలాగే వస్తున్నాయి. దీంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హత ఉన్నప్పటికీ వారి పేర్లను రిజక్ట్ చేస్తున్నారు. ఈ సమస్యపై అధికారులకు అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. ఇలాంటి వారు తహసీల్దార్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, భూమి విక్రయించినా రెవెన్యూ రికార్డుల్లో పేరు అలాగే ఉండటానికి గల కారణాలు సర్టిఫై చేసి వివరాలు ఎంపీడీవోకు ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తరువాత ఎంపీడీవో అర్హులని ధ్రువీకరిస్తే వారికి పథకం ఫలాలు అందే అవకాశం ఉంది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో అధికారులు ఆ మేరకు పెద్దగా దృష్టి పెట్టకపోవటంతో అర్హత ఉన్న చాలా మంది పథకానికి దూరమవుతున్నారు. మరోవైపు కుటుంబంలో ఒక్కరికే పథకం ఫలాలు అందుతాయి. ఈ క్రమంలో కుటుంబంలో ఇద్దరు అర్హులు ఉంటే వారిలో పెద్దవారికి అకౌంట్లలో నగదు జమ అవుతుంది. అర్హులై ఉండి భార్య చనిపోతే భర్తకు, ఆ కుటుంబంలో ఏ సభ్యుడు ఉన్నా వారి పేరున నగదు జమ చేయనున్నారు.

# రిటైర్డ్ ఉద్యోగులను పట్టించుకోక పోవడం దురదృష్టకరం....

కమాన్ పూర్: రిటైర్డ్ సింగరేణి కార్మికులను పట్టించుకోవడం దురదృష్టకరమనిసింగరేణి అల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్.తెలంగాణ రాష్ట్రం అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య అన్నారు. ఎన్నోఒడిదుడుకులతో కొన్ని వందల కోట్ల నష్టాలలో ఉన్న సింగరేణి సంస్థను ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రక్తాన్ని చెమటగా మార్చి అంచలంచలుగా ఎదగడానికి కృషి చేసి,ప్రపంచములో పేరు ఉన్న సంస్థలలో ఒకటిగా ఉండడానికి కృషి చేసి భారత దేశానికి వెలుగులు ఇస్తూ తెలంగాణ అభివృద్ధి లో భాగస్వాములైన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగులను యాజమాన్యం కాని ప్రభుత్వాలు కాని పట్టించుకోక పోవడం దురదృష్టకరం అని స్పష్టం చేశారు.రిటైర్డ్ ఉద్యోగులు చాల మందిరూ. ఒక్కో రిటైర్డ్ కార్మికునికి ఎనిమిది వందల నుండి కేవలం 2000 వరకు పెన్షన్ తో ఎన్నో ఇబ్బందులతో కాలం ఎల్లధీయడం జరుతుంది అని పేర్కొన్నారు.11 వ వేజ్ బోర్డుకు సంబంధించిన పెన్షన్ ఇంక రివైజ్ చేయకపోవడం వలన పెన్షనర్లుచాల ఇబ్బందులకు గురవుతున్నారు అని పేర్కొన్నారు. సి పి ఆర్ ఎం ఎస్ హెల్త్ కార్డులు చాల మందికి చివరి స్టేజి కి వచ్చినవి,హాస్పిటల్లో కూడా చాలా ఇబ్బందులు పెడుతున్నారు.కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరియు కోల్ బెల్టు కు సంబంధించిన ఎంపీ లు చొరతీసుకొని సింగరేణి టెటైర్డ్ ఉద్యోగులపెన్షన్ కనీసం రూ.2000 వేలు ఉండే విధంగా, ఉద్యోగులు ప్రతి నెల తీసుకునే పెన్షన్ సంవత్సరానికి5 శాతం పెచ్చేవిధంగా,11 వ వేజ్ బోర్డుకు సంబంధించిన పెన్షన్ రెవైజ్ చేసి ఇప్పించే విధంగా మరియు సి పి ఆర్ ఎం యస్ హెల్త్ కార్డులు ద్వారా ఇచ్చే 8 లక్షల రూపాయలు ఇప్పుడు వచ్చే రోగాలకు సరిపోక చాల ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.

# తగ్గుతున్న అగ్రవర్ణాల జనాభా గిరిజనుల కంటే ముస్లింలు ఎక్కువ

హైదరాబాద్, ఫిబ్రవరి 4, (

అగ్రవర్ణాలు అంటే.. తెలంగాణలో వెలమ, రెడ్లు, బ్రాహ్మణులు, క్షత్రియులు, తదితర కులాలను భావిస్తారు. తెలంగాణలో వెలమ, రెడ్డి, బ్రాహ్మణ సామాజికవర్గం వారే అగ్రవర్ణాలుగా పనిగణింపబడుతున్నారు. ఒకప్పుడు తెలంగాణలో వీరిదే పెత్తనం. దొర, పటేల్ పేర్లతో బీసీలు, దళితులతో పిలిపించుకున్నారు. భూములు వారి చేతుల్లోనే ఉండేవి. అయితే తర్వాత జరిగిన పరిణామాలు, భూపరిధి చట్టం, చదువు అందరికీ అందుబాటులోకి రావడంతో మిగతా సామాజికవర్గాలు కూడా ఎదుగుతున్నాయి. రిజర్వేషన్ల ఫలితంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. అయితే దశాబ్దాలుగా కుల గణన చేపట్టకపోవడంతో రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుంచి ఉన్న రిజర్వేషన్లే 75 ఏళ్లుగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మళ్లీ కుల గణన చేసి వాటి ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. ఈ క్రమంలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందే తాము అధికారంలోకి వస్తే కుల గణన చేస్తామని హామీ ఇచ్చింది. ఈమేరకు 2024లో కుల గణన చేపట్టింది. దానికి సబంధించిన నివేదికను ప్రభుత్వం ఆదివారం(ఫిబ్రవరి 2న) విడుదల చేసింది. మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి వివరాలు వెల్లడించారు. ఈ సర్వేలో ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి.కుల గణన నివేదిక ప్రకారం రాష్ట్ర జనాభాలో బీసీలు 46.25 శాతం ఉన్నారు. అంటే 1.24 కోట్ల మంది బీసీలు ఉన్నారు. ఆ తర్వాత అగ్రవర్ణాలు అంటే ఓసీలు 18 శాతం ఉన్నారు. అయితే వీరిలో ఓసీ ముస్లింలు 2.5 శాతం ఉన్నారు. వీరిని తీసేస్తే హిందూ అగ్రవర్ణాలు 15.79 శాతం మాత్రమే. ఇదే సమయంలో ఎస్సీలు 17.43 శాతం ఉన్నారు. అంటే 61,84,319 మంది ఉన్నారు. ఎస్టీలు 37,05,929 మంది ఉన్నారు. మొత్తం జనాభాలో ఎస్టీ జనాభా శాతం 10.45 గా ఉంది.ఇక తెలంగాణలో ముస్లిం జనాభా భారీగా ఉంది. 44,57,012 మంది ఓసీలు ఉన్నారు. మొత్తం జనాభాలో 12.56 శాతంగా ఉంది. అంటే గిరిజన జనాభాకన్నా ముస్లిం జనాభా పెరిగింది. ఇక బీసీ ముస్లింలను విడిగా లెక్కించారు. వారి సంఖ్య 35,76,588 గా తేలింది. మొత్త జనాభాలో 10.08 శాతంగా ఉన్నారు. మొత్తంగా 96,9 శాతం జనాభాను సర్వే చేశామని, 3,54,77,554 మంది వ్యక్తుల వివరాలు తీసుకున్నామని ప్రభుత్వం ప్రకటించింది. లక్ష ఇళ్లకు తాళాలు వేసి ఉన్నాయని తెలిపారు. మరో 1.68 లక్షల మంది తమ వివరాలు ఇవ్వడానికి నిరాకరించారని తెలిపింది.రాష్ట్రంలో ప్రజలకు సామాజిక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందించడం వలన, బడుగు బలహీన వర్గాల జనాభా పెరిగింది. అగ్రవర్ణ కుటుంబాలు పెద్దగా పట్టు కట్టిన ప్రాంతాల కంటే, వార్షిక ఆదాయం ఎక్కువగా ఉండే, పట్టణాల వైపు వెళ్లడం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వారి జనాభా తగ్గింది. ఈ విధంగా, అగ్రవర్ణ జనాభా తగ్గడం వారి సంఖ్యలో తగ్గుదల మాత్రమే కాకుండా, సమాజంలో సామాజిక, ఆర్థిక మార్పుల సంకేతాలుగా భావించవచ్చు.

52 నుంచి 46 శాతానికి తగ్గారా..

తెలంగాణలో ఏ లెక్కన చూసినా 50-52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తోందని... కానీ ప్రభుత్వం 46.25 శాతంగా ఉన్నట్లు తేల్చడం బాధాకరమన్నారు. సకల జనుల సర్వేకు, ఇప్పటి సర్వేకు 21 లక్షల బీసీ జనాభా తేడా కనిపిస్తోందన్నారు. కేవలం ఓసీల జనాభా పెరిగి ఃఅ, ాఅ, ాు జనాభా తగ్గుతుందా? అని ప్రశ్నించారు.కులగణన సర్వేలో బీసీల జనాభా తగ్గడంపై బీసీ మేధావుల ఫోరం సైతం పలు ప్రశ్నలు లేవనెత్తింది. 2014 సమగ్ర సర్వేలో బీసీల జనాభా 1.85 కోట్లు అంటే 51 శాతం ఉంటే.. ఇప్పుడు 1.64 కోట్లు అంటే 46.25 శాతం మాత్రమే ఉందని ఫోరం నేతలు అన్నారు. ఃఅ, ాఅ, ాు, ముస్లింల జనాభా 25.98 లక్షలు తగ్గిందని అదే సమయంలో ఓసీల జనాభా 15.89 లక్షలు పెరిగిందన్నారు. ఇది ఎలా సాధ్యమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇచిూ ప్రయోజనాలను కాపాడేందుకు ఇలా చేశారని ఆరోపిస్తున్నారు.సర్కార్ ప్రకటించిన కులగణన లెక్కలు తప్పుల తడక అని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. గత ప్రభుత్వ హయంలో చేసిన సర్వేలో 52 శాతం బీసులు ఉంటే.. ఇప్పుడు 46 శాతానికి ఎలా తగ్గారని ప్రశ్నించారు. బీసీ జనాభా తగ్గి ఓసీల జనాభా ఎలా పెరిగిందో చెప్పాలన్నారు. బీసీ సామాజిక వర్గ ప్రజల పొట్ట కొట్టడానికే తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని మండిపడ్డారు. ఇచిూ రిజర్వేషన్లు కాపాడేందుకు బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. ఈ లెక్కలను మళ్లీ రివ్యూ చేయాలని ఆయన ప్రభుత్వా?న్ని డిమాండ్ చేశారు.

# సంజయ్ వైపే మొగ్గు...



కరీంనగర్, ఫిబ్రవరి 4, తెలంగాణలో బీజేపీకి పూర్తి సారథి ఎంపికకు కసరత్తు జరుగుతోంది. 2023 ఎన్నికలకు ముందు బీజేపీ బండి సంజయ్ పదవీకాలం పూర్తి కావడంతో ఆయనను తప్పించి తాత్కాలిక అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్రెడ్డిని నియమించింది. ఆయన సారథ్యంలోనే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పోటీ చేసింది. అయితే ఆశించిన ఫలితాలు రాలేదు. 2020 నుంచి 2023 వరకు అధ్యక్షుడిగా ఉన్న సంజయ్ నేతృత్వంలో పార్టీ గణనీయంగా పుంజుకుంది. పట్టణాలకే పరిమితమైన బీజేపీని సంజయ్ తన పాదయాత్రల ద్వారా గ్రామస్థాయికి తీసుకెళ్లారు. ఉద్యమాలతో ఊపు తెచ్చారు. 2023 ఎన్నికల్లో సంజయ్ సారథ్యంలోనే బీజేపీ పోటీ చేస్తుందని అధిష్టానం మొదట ప్రకటించింది. అయితే కొంత మంది నేతల ఒత్తిడికి తలొగ్గిన అధిష్టానం పదవీ కాలం ముగిసిన మూడు నెలల తర్వాత సంజయ్ను తప్పించింది. ఆయన స్థానంలో కిషన్రెడ్డిని తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించింది. ఆ తర్వాత అసెంబ్లీ, లోక్సభ ఎన్నికలు రావడంతో అధ్యక్షుడి ఎన్నిక వాయిదా పడింది. ఇప్పుడు అన్ని ఎన్నికలు పూర్తి కావడంతో నూతన అధ్యక్షుడి నియామకంపై అధిష్టానం కసరత్తు చేస్తోంది. కొత్త కమల దళపతి ఎవరు అన్న సస్పెన్స్ పార్టీలో కొనసాగుతోంది. 2029లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా బీజేపీ ఉంది. ఆమేకు కొత్త అధ్యక్షుడి నియామకం కూడా ఉంటుందన్న చర్చ జరుగుతోంది. ఇప్పుడు నియమించే అధ్యక్షుడు 2029 ఎన్నికల వరకు ఉంటారని తాత్కాలిక అధ్యక్షుడు కిషన్రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో పార్టీనీ అగ్రెసివ్గా జనాల్లోకి తీసుకెళ్లేనాయకుడి కోసం అధిష్టానం చూస్తోంది. తమ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేసే నేత కావాలని హైకమాండ్ కోరుకుంటోంది.ఇక బీజేపీ కొత్త అధ్యక్షుడిగా మరోమారు కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ను ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన అయితేనే పార్టీని అగ్రెసివ్గా ప్రజల్లోకి తీసుకెళ్తారని, పార్టీ భావజాలాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లారని అంచనా వేస్తోంది. సంజయ్ అధ్యక్షుడు అయ్యాక పార్టీకి మంచి క్రేజ్ వచ్చింది. దీంతో తెలంగాణలో ఇప్పుడు బండి సంజయ్కి ముందు.. సంజయ్ తర్వాత అన్న చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ హైకమాండ్ మరోసారి సంజయ్కే తెలంగాణ బీజేపీ పగ్గాలు అప్పగించాలన్న ఆలోచనలో ఉంది. కిషన్రెడ్డిని అధ్యక్షుడిగా నియమించిన తర్వాత తెలంగాణలో బీజేపీ మళ్లీ డీలా పడింది. ఈ నేపథ్యంలో గతంలో బీఆర్ఎస్కు బీజేపీనే ప్రత్యామ్నాయం అన్న స్థాయికి పార్టీని తీసుకెళ్లిన సంజయ్ని మరోసారి అధ్యక్షుడిగా నియమిస్తే.. కాంగ్రెస్ ప్రత్యామ్నాయంగా పార్టీకి ఊపు తెస్తాడన్న ఆలోచనలో ఉంది. తనదైన దూకుడుతో క్యాడర్లోనూ ఉత్సాహం వస్తుందని కమలం పెద్దలు భావిస్తున్నారు.ఇక సంజయ్కు బీసీల్లో మంచి గుర్తింపు ఉంది. తెలంగాణలో బీసీల్లో ఎక్కువ జానాభా ఉండే మున్నూరు కాపు సామాజికివర్గానికి చెందిన నేత సంజయ్. ఇప్పుడు తెలంగాణలో బీసీలు ఎక్కువగా ఉన్నారు. తాజా గణన ప్రకారం 46.65 శాతం బీసీలు ఉన్నారు. ఈ పరిస్థితిలో బీజేపీ పగ్గాలు బీసీకే ఇవ్వడం సరైనదని కమలనాథులు ఆలోచనలో ఉన్నారు. ప్రస్తుత అధ్యక్షుడు కేంద్ర రాజకీయాలకే పరిమితం అవుతున్నారు. ఈ నేపథ్యంలో సంజయ్కే చాన్స్ ఎక్కువగా ఉందన్న చర్చ జరుగుతోంది.

# కేసీఆర్ పై కేడర్ లో తగ్గుతున్న విశ్వాసం ?

హైదరాబాద్, ఫిబ్రవరి 4,

మాటల మాంత్రికుడు కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అవుతానంటున్నారు. పబ్లిక్ మీటింగ్ పెట్టి మరీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానంటున్నారు. మనం కొడితే మామూలుగా ఉండదని సినీ డైలాగులు చెప్పి ఫాంహౌస్కి వచ్చిన కేడర్తో తెగ చప్పట్లు కొట్టించుకుంటున్నారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి ప్రజాక్షేత్రంలో కనిపించడం మానేశారు. అప్పుడప్పుడు ఆయన మాట్లాడిన వీడియోలను పార్టీ నేతలు విడుదల చేయడమే గాని.. బడ్జెట్ సమావేశాల రోజున తప్ప కేసీఆర్ బయటకొచ్చింది లేదు. అట్లాంటిదిప్పుడు నెలాఖరులో బహిరంగ సభ అంటున్నారు. ఆయన ఫాంహౌస్ స్టేట్మెంట్పై గులాబీ శ్రేణుల్లోనే నమ్మకం కనిపించడం లేదంట. ఈ సారైనా సార్ మాట నిలబెట్టుకుంటారా అని పార్టీ కేడర్ తెగ చర్చించుకుంటుందంట.మన కొడితే దెబ్బ ఎంతగట్టిగా ఉంటుందో అధికార పార్టీకి చూపిద్దాం..ఇదీ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేపదే ఇచ్చే స్టేట్మెంట్. ఎన్నికల్లో ఓటమి తరువాత ఆయన పెద్దగా బయటకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన దాఖలాలు లేవు. బడ్జెట్ సమావేశం రోజున మినహాయించి కనీసం అసెంబ్లీకి కూడా రాకపోవటంతో గత ఏడాది కాలంగా బీఆర్ఎస్ నేతలు సైతం కేసీఆర్ తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రజల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నప్పటికీ.. కేసీఆర్ మాత్రం ఫాంహౌస్కే పరిమితమవుతున్నారు.పార్టీ శ్రేణులు ఫాంహౌస్కి వెళ్లి కలిసినప్పుడు మాత్రం ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం.. ఇక వస్తున్నా కాసుకోండి అంటూ హెచ్చరించడం.. ఆయన మాట్లాడే వీడియోను సదరు నేతలు సోషల్ మీడియాలో విడుదల చేయడం.. ఏడాదికాలంగా పరిపాటై పోయింది. కేసీఆర్ మాత్రం బయటకు వచ్చింది లేదు. తాజాగా.. మరోసారి కేసీఆర్ ఫాంహౌస్ నుంచి డైలాగ్ వీడియో రిలీజ్ అయింది. ఫిబ్రవరి చివరిలో పెద్ద సభ పెడదాం.. కాంగ్రెస్ పాలనను గమనిస్తున్నా.. నేను దెబ్బ కొడితే గట్టిగానే కొడతా అంటూ బీఆర్ఎస్ శ్రేణుల్లో కేసీఆర్ ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు. ఈ నెలాఖరులో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని సెలవిచ్చారుకేసీఆర్ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ నేతలు సంతోషపడుతున్నప్పటికీ.. అదే సమయంలో వారిలో అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయంట. ఏడాది కాలంగా ఇలాంటి విమర్శలే చేస్తూ ప్రజాక్షేత్రానికి దూరమైన కేసీఆర్ ఈ సారైనా ఆయన చెప్పిన విధంగా ఫిబ్రవరి చివరిలో బయటకు వచ్చి బహిరంగ సభలో ప్రసంగిస్తారా అన్న అనుమానం వేధిస్తుందంట. సొంత పార్టీ వారే ఆయనపై అంత అనుమాన పడుతుంటే.. మరోవైపు అధికారపక్షం నుంచి కేసీఆర్ వ్యాఖ్యలపై గట్టి రిటార్ట్లే పడుతున్నాయి.కొడితే తాను మామూలుగా కొట్టనన్న కేసీఆర్ వ్యాఖ్యలకు రేవంత్ కౌంటర్ ఇచ్చారు. గట్టిగా కొట్టడం సంగతి అటుంచితే.. ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకోమని సీఎం రేవంత్ సలహా ఇచ్చారు. ట్విట్టర్లో లైకులు ఎక్కువగా వచ్చాయని కేసీఆర్ చెప్పుకుంటున్నారని, దీన్ని బట్టి ఆయన మానసిక స్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు సీఎం రేవంత్ రెడ్డి.అదలా ఉంటే కేసీఆర్ తాజా వ్యాఖ్యలను బీఆర్ఎస్ శ్రేణులే విశ్వసించడం లేదంట. ఇదిగో వస్తున్నా.. అదిగో వస్తున్నా అంటూ గత ఏడాది కాలంగా ఫామ్ హౌస్లో నుంచి ప్రకటనలు గుప్పించి కేడర్లో ఉత్సాహాన్ని నింపడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాలు.. అంతిమంగా పార్టీ క్యాడర్ ను ఇబ్బందుల్లోకి నెట్టడానికి తప్ప మరెందుకూ పనికిరావడం లేదని పార్టీ శ్రేణులు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నాయి. మరోవైపు.. కేటీఆర్, హరీశ్ రావులు నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ నేతలకు అండగా ఉన్నామని భరోసా ఇస్తున్నారు. అయినా వారి మాటలను పట్టించుకోని కొందరు నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇలా బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.కేసీఆర్ వైఖరితో రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుంది . అధికారం కోల్పోతే ఇక ప్రజలతో, పార్టీతో పనిలేదా అని గులాబీ శ్రేణులే చిర్రుబుర్రులాడుతున్నాయి. కనీసం అసెంబ్లీకి కూడా హాజరుకాకపోతుండటంతో ఇక కేసీఆర్ పనిఅయిపోయింది.. రాజకీయాల్లో యాక్టివ్ కావటం కష్టమేనన్న అభిప్రాయానికి ఆ పార్టీ నేతలు వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఫిబ్రవరి చివరి వారంలో భారీ బహిరంగ సభ పెడతామని ప్రకటించారు. దానికైనా కేసీఆర్ కట్టుబడి ఉంటారా లేదా అని బీఆర్ఎస్ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.

# కూటమిలో ఏకపక్ష నిర్ణయాలుండవు మంత్రి నారా లోకేశ్ వెల్లడి

అమరావతి,కూటమి ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవని చర్చలు, సంప్రదింపుల ద్వారానే నిర్ణయాలు తీసుకుంటామని నారా లోకేశ్ అన్నారు. సంస్కరణలు అమలు చేసే క్రమంలో ఏవైనా తప్పులు దొర్లితే సరిదిద్దు కోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

# మండలి ఎన్నికల్లో రెబల్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 4, (న్యూస్ పల్స్)

తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ వెలువడనుంది. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఫిబ్రవరి 27న ఎన్నికలు జరుగుతాయి. మార్చి 3న ఫలితాలు వెల్లడిస్తారు. దీంతో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అప్రమత్తమయ్యాయి. తెలంగాణలో ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీతోపాటు రెండు టీచర్స్ నియోజకవర్గాల ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు జరుగనున్నాయి. ఈమేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. అదే రోజు నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 13వ తేదీ వరకు ఉపసంహరణకు అవకాశం ఉంది. 27న ఎన్నికలు జరుగుతాయి. మార్చి 3న ఫలితాలు ప్రకటిస్తారు. ఎన్నికల షెడ్యూల్కు ముందే బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల గ్రాడ్యుయేట్ స్థానానికి అభ్యర్థిగా అంజిరెడ్డి పోటీ చేయనున్నారు. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేసింది. ప్రతిపక్ష బీజేపీ మాత్రం అభ్యర్థి ప్రకటనపై తర్జనభర్జన పడుతోంది. కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్సింగ్ పోటీ చేస్తారని నిన్నటి వరకు ప్రచారం జరిగింది. కానీ సడెన్గా కొత్తపేరు తెరపైకి వచ్చింది.ఎమ్మెల్సీ ఎన్నికల టికెట్ కోసం నరేందర్రెడ్డిటోపాటు, ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్తో సంప్రదింపులు జరిపారు. అయితే కాంగ్రెస్ అధిష్టానం ఇద్దరికీ మంచి బలం ఉండడంతో సమాలోచనలు చేసింది. చివరకు నరేందర్రెడ్డిని ప్రకటించింది. దీంతో ప్రసన్న హరికృష్ణ బీఆర్ఎస్తో టచ్లోకి వెళ్లారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్తోపాటు మాజీ మంత్రి హరీష్ రావుతో చర్చలు జరిపారు. ప్రసన్న హరికృష్ణ ట్రాక్ రికార్డును అందింది. దీనిని గులాబీ బాస్ పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితులు బీఆర్ఎస్కు అనుకూలంగా లేవు. ఈ తరుణంలో అభ్యర్థి బలంగా ఉండాలని గులాబీ నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేతను రంగంలోకి దింపింది. దీంతో బీఆర్ఎస్ ప్రసన్న హరికృష్ణనే బరిలో దించే అవకాశం ఉంది.ఇక ఎప్పటి నుంచో ఎమ్మెల్సీ టికెట్పై ఆశలు పెట్టుకున్న కరీంనగర్ మాజీ మేయర్ ఆశలు ఆవిరవుతున్నాయి. గతంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ టికెట్ ఆశించారు. కానీ ఆయనకు టికెట్ రాకపోవడంతో రెబల్గా పోటీ చేశారు. తాజాగా మరోసాని నిరాశే మిగిలేలా ఉంది. దీంతో మరోమారు రెబల్గా బరిలో దిగాలని భావిస్తున్నారు. కేసీఆర్ ఆశీస్సులు ఉన్నాయని, ఎమ్మెల్సీ టికెట్ వస్తుందని రవీందర్సింగ్ నాలుగు నెలలుగా విస్తృతంగా ప్రచారం చేసుకున్నారు. అనూహ్యంగా ఇప్పుడు ప్రసన్న హరికృష్ణ తెరపైకి వచ్చారు. దీంతో అధిష్టానం హరికృష్ణవైపే మొగ్గు చూపుతుందని తెలుస్తోంది. దీంతో రవీందర్సింగ్ ఆశలు ఆవిరయ్యాయి. దీనిని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. అధిష్టానం తీరుపై ఆగ్రహంగా ఉన్నారు. రెబల్గా నిలిచి సత్తా చాటాలని భావిస్తున్నారు.

# కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ, చెవిలో పువ్వు, చేతిలో చిప్ప తో సిపిఎం వినూత్న నిరసన

## బీజేపీ ఎంపీ నిధులు తెస్తారా? లేక రాజీనామా చేస్తారా?: సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి



కరీంనగర్, ఫిబ్రవరి 4(భారత శక్తి):కేంద్రం ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో కరీంనగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందని, బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, ఆదానీ, అంబానీలకు అనుకూలంగా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి విమర్శించారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ చౌరస్తాలో చేతిలో చిప్ప, చెవిలో పూలు పెట్టుకొని వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర బడ్జెట్ పేద ప్రజలకు చిప్ప చేతికిచ్చి, చెవిలో పూలు పెట్టిందని నినదించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా, రైతులకు, కార్మికులతోపాటు పేద ప్రజానికానికి ఈ బడ్జెట్ వ్యతిరేకంగా ఉందన్నారు. వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధించారన్నారు. ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసి, ప్రయివేటీకరణకు పెద్దపీట వేయాలని కేంద్రం చూస్తోందని ఆరోపించారు. బీమా రంగంలో 100శాతం ఎఫ్‌డీఐలు తీసుకురావాలని బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వ సంస్థల నుంచి రూ. 47వేల కోట్ల వాటాలను ఉపసంహరించుకున్నారని, బీమా రంగాన్ని 100 శాతం ప్రయివేటీకరణ చేయాలని చూస్తోందన్నారు. రైతులకు, ఆహార రంగాలకు ఇచ్చే సబ్సిడీలో సైతం కోత పెట్టారని, బీమారంగాన్ని ప్రయివేటీకరణ చేయాలని చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. కరీంనగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిన కేంద్రాన్ని గద్దెదించాలన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు చేసిందేమీలేదని, రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా తేలేని అసమర్ధులని మండిపడ్డారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉన్నప్పటికీ జిల్లాకు నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైనాడన్నారు. తక్షణమే నిధులు తెస్తారా లేక రాజీనామా చేస్తారా డిమాండ్ చేశారు. కార్మిక, రైతులను విస్మరించిన కేంద్ర బడ్జెట్‌ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలన్నారు. తెలంగాణలో ఉన్న వనరులను, ఖనిజ సంపదను కేంద్రానికి అప్పజేప్పాలని ఇక్కడున్న బీజేపీ ఎంపీలు చూస్తున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ కేవలం 40శాతం మందికి అనుకూలంగా ఉందన్నారు. జిల్లాకు త్రిబుల్ ఐటీ ఐఐఎం నవోదయ సైనిక్ స్కూల్ లాంటి సంస్థలు ప్రకటిస్తారని ఆశించినప్పటికీ నిరాశ ఎదురయింది అన్నారు. జిల్లా ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న కొత్తపల్లి-మనోహరాబాద్, కరీంనగర్-కాజీపేట రైల్వే లైన్ల ఊసే లేదన్నారు. ఈ దేశ సామాన్యులను ఏ మాత్రం పరిగణలోకి తీసుకోలేదన్నారు. ఈ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈబడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారన్నారు. ఎస్సీఎస్టీ సబ్‌ప్లాన్‌కు పూర్తిగా నిధులను తగ్గించారన్నారు. అంతేకాకుండా మౌలిక అంశాలు విద్యా, వైద్యం, తాగునీరు, రోడ్లుతోపాటు తదితర అభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలకు సంబంధించిన నిధుల కోత విధించారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన హామీలు బయ్యారం ఉక్కఫ్యాక్టరీ, రైల్వేకోచ్ ఫ్యాక్టరీల నిర్మాణం, విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్రబడ్జెట్‌లో మన వాటా మనం సాధించుకునే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. జిల్లా ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని గప్పాలు కొట్టే బండి సంజయ్ జిల్లాకు కొన్ని నిధులైనా సాధించ లేనప్పుడు కేంద్ర మంత్రిగా ఉండి ఏం లాభమని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులను రాబట్టాని సూచించారు. వ్యవసాయ రంగంలో, కార్మిక రంగంలో ఉత్పత్తులను పెంచేవిధంగా బడ్జెట్ ఉండాలన్నారు. మహిళలకు ఆహార భద్రత కొరవడిందన్నారు. మహిళలకు భద్రత కల్పించే విధంగాను, ఆత్మహత్యలు, వలసలను నిరోదించే పద్దతిలో బడ్జెట్ ఉండాలన్నారు. బడ్జెట్‌లో మా నిధులు మేము రాబట్టుకునే విధంగా ప్రజలందరిని సమాయత్తం చేసి పోరాటాలను ఉదృతం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు యూ. శ్రీనివాస్, ఇ.రమేష్, డి.నరేష్ పటేల్, కోనేటి నాగమణి, నాయకులు రాయికంటి శ్రీనివాస్, నవీన్, రఘుపతి, సురేష్, రోహిత్, మహేందర్, %=%. శ్రీనివాస్ తదితరులు పాల్గన్నారు.

# దర్శనమిస్తున్న ఫ్లెక్సీలు,ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్న అధికారులు




ములుగు జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 04 (భారత శక్తి) : ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గత రెండు రోజుల క్రితం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చిన విషయం తెలిసింది.ఎలక్షన్ కోడ్ అమలైన మరుసటి రోజు నుంచి గ్రామాలలో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్లు ఉండకూడదు ఉంటే మాత్రం ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించినట్లు అవుతుందని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎలక్షన్ అధికారులు తెలిపారు. అయినప్పటికీ ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే పెద్దగా ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. అయినా అధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారు. అక్కడి నుండి ఫ్లెక్సీని తొలగించలేదు ఎందుకు ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించినట్లే అవుతుంది. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం అధికారుల ఆంతర్యం ఏమిటోనని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఫ్లెక్సీలకు సంబంధించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.

# కుల జనగణన చారిత్రాత్మక విజయం : డీసీసీ బీసీ సెల్ ఛైర్మన్ అంజనేయులుగౌడ్



కరీంనగర్, ఫిబ్రవరి 4(భారత శక్తి):ఎన్నికల హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరిపిన సమగ్ర కుటుంబ సర్వే ద్వారా బీసీ కుల జన గణన చేపట్టి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం చారిత్రక విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లాకు చెందిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలియజేస్తూ సోమవారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, నగర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ వద్ద సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ భారత్ జూడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ రాష్ట్రంలో బీసీ కులగన చేపడతామని ఇచ్చిన మాట కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికార యంత్రంగానికి, ప్రభుత్వానికి బీసీల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నివేదికను ప్రవేశపెడుతున్న సందర్భంగా కొంతమంది ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలను తెలంగాణ ప్రజలు పట్టించుకోవడంలేదని, సమగ్ర కుటుంబ సర్వేలో 96% ప్రజలు తమ వివరాలను వెల్లడించడవే ఇందుకు నిదర్శనమన్నారు.ఇప్పటికైనా బిజెపి, బీఆర్ఎస్ నేతలు సమగ్ర కుటుంబ సర్వే కుల గణనపై తమ వైఖరిని మార్చుకొని ప్రభుత్వానికి సహకరించి సలహాలు సూచనలు అందజేయాలని కోరారు. ప్రభుత్వాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తే రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ఆవేశానికి బలికాక తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, రహమత్ హుస్సేన్, ముత్యం, శంకర్, పురం రాజేశం, బొబ్బిలి విక్టర్, ఎస్ ఏ మోసిన్, లింగంపల్లి బాబు, హైమద్ అలీ, పంజాల స్వామి గౌడ్, రోళ్ల సతీష్, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, సిరిపురం నాగప్రసాద్, మెతుకు కాంతయ్య, రామిడి రాజిరెడ్డి, నెల్లి నరేష్, రామిడి తిరుపతి, మాదాసు శ్రీనివాస్, అజయ్, స్వప్న, కుంభాల రాజకుమార్, అనరాసు కుమార్, తోట ఆంజనేయులు, కలీం ముల్కలయోన ఆంజనేయులు, శ్రీనివాస్, తోట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# భారత శక్తి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన నిర్మల్ సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారి రవి కిరణ్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో షేక్ అహ్మద్, ఫిబ్రవరి 04:నిర్మల్ జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మంగళవారం భారత శక్తి నూతన క్యాలెండర్ను నిర్మల్ సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారి రవి కిరణ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో షేక్ అహ్మద్ ఉన్నారు.

# మన అగ్రిటెక్ లో నూతన డ్రోన్ స్ప్రేయర్ ఆవిష్కరణ చేసిన ఎనుమాముల మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల




భారతశక్తి ప్రతినిధి, వరంగల్, ఫిబ్రవరి 04:సాంకేతిక పరిజ్ఞానాన్నీ అందిపుచ్చుకుని నేటి ఈ మానవలోకం ఎంతో ముందడుగు వేస్తుందని అనుకున్నదే తడవుగా నిమిషాల్లో అనుకున్న పనిని పూర్తి చేసే విధంగా ఆధునీకరణ చెందిందంటే అతిశయోక్తి కాదు.నేడు వ్యవసాయ రంగంలో సైతం సాంకేతిక పరిజ్ఞానంతో ఒక్కో అడుగు ముందుకు వేస్తున్న తరుణంలో వ్యవసాయ రంగాన్ని మరింత సులభతరం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంచే ఆమోదించబడిన ప్రముఖ సంస్థ దక్ష కంపెనీ వారు మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ నేతృత్వంలో మంగళవారం వరంగల్ ఎనుమాముల లోని మన అగ్రిటెక్ కార్యాలయంలో డ్రోన్ స్ప్రేయర్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల,మార్కెట్ మాజీ డైరెక్టర్ పీస్నింటి వెంకట్ రావు,నూతనకల్ పిఏసిఎస్ చెర్మెన్ జయసుధ ఇతర ప్రముఖులు ముఖ్య అతిధులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన డ్రోన్ పరికరాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దక్ష కంపెనీ ప్రతినిధులు రైతులకు డ్రోన్ ప్రదర్శన నిర్వహించి పూర్తి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు ఆధునీకరణ దిశగా సాగుతూ ఎన్నో అద్భుతాలను సృష్టించడంలో మన అగ్రిటెక్ సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని అందులో భాగంగా మంగళవారం మన అగ్రిటెక్ లో నూతన డ్రోన్ ప్రారంభించడం జరిగిందన్నారు.ఆధునిక ఫిచర్స్ తో రైతుల సమయం,ఖర్చు ఆదా చేసుకోవడమే కాకుండా ఇతర రైతులకు స్ప్రే చేయడం ద్వారా అధిక మొత్తంలో సంపాదించవచ్చన్నారు.డ్రోన్ స్ప్రేయర్స్ కావలసిన వారు మన అగ్రిటెక్ ను సంప్రదించగలరని తెలిపారు.డ్రోన్ స్ప్రేయర్ ప్రత్యేకతలను వివరించారు.కేంద్ర ప్రభుత్వంచే ఆమోదించబడిన ప్రముఖ దక్ష కంపెనీ వారి డ్రోన్ స్ప్రేయర్ నేడు మన అగ్రిటెక్ లో ఆవిష్కృతమైంది.

ఈ డ్రోన్ 10 లీటర్ల నీటి సామర్థ్యంతో రెండు బ్యాటరీలు అందిస్తున్నారు.బ్యాటరీలను ఒక్కసారి ఛార్జ్ చేస్తే 3ఎకరాలకు వస్తుంది.ఒక ఎకరా కేవలం 5 నుండి 7 నిమిషాల వ్యవధిలో పిచికారి చేయడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం ఎనుమాముల లోని మన అగ్రిటెక్ స్టోర్ ను సందర్శించమని రైతులను కోరారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ అడుగులు:బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి




కరీంనగర్, ఫిబ్రవరి 4(భారత శక్తి):కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని, కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని , అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం బిజెపి కొత్తపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన ప్రవీణ్ రావు మాట్లాడుతూ బడ్జెట్లో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. ప్రధానంగా రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం , స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా భారీగా నిధులు కేటాయించారన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కస్టం డ్యూటీ నుంచిమినహాయించడంతో వాటికి సంబంధించిన మందులు ఇకపై చౌకగా లభిస్తాయన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం, క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చౌకగా లభించే విధంగా బడ్జెట్లోకేటాయింపులు జరపడం శుభపరిణామన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పుధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం, పీఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటునిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించడం కోసం , గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి బడ్జెట్లో భారీ కేటాయింపులు జరిగాయన్నారు. 50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చారిత్రకమైందని, బడ్జెట్ కేటాయింపులన్నీ అన్ని వర్గాలకు, పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు , కొన్ని వర్గాలకు భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్ సోనియా, రాహుల్,కమ్యూనిస్టులు,మావోయిస్టులు ,అర్బన్ నక్సల్స్, నేరగాళ్లు, మాఫీయా లకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈ బడ్జెట్ బడ్జెట్ భయపెట్టిందన్నారు.

12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే , ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు . ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కుంట తిరుపతి, జవాజి రమేష, కోమటిరెడ్డి ఆంజనికుమార్, సోమినేనికర్ణాకర్ , బైరెడ్డి వంశీ, ఇల్లందుల ఆనంద్, రంజిత్ గౌడ్, అనిల్, మల్లేశం యువమోర్చా అధ్యక్షులు ప్రశాంత్ పాల్గొన్నారు.

# వనమహొత్సవంలో పచ్చదనం పెంపొందేలా మొక్కలు నాటాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 04: వనమహొత్సవంలో పచ్చదనం పెంపొందేలా లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వన మహొత్సవం-2025, కార్యక్రమ కార్యచరణ పై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పచ్చదనం పెంపొందేలా లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా లక్ష్యం 69 లక్షల 55వేల 300 మొక్కలు నాటే ప్రణాళికలను రూపొందించడం జరిగిందని తెలిపారు. శాఖల వారీగా వనంహొత్సవ లక్ష్యాల కార్యాచరణలను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, వసతిగృహాలు, దేవాలయాలు, పరిశ్రమలు, ఆసుపత్రులు, నీటిపారుదల, అటవీ, భూములు వంటి ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీలు,మేజర్ పంచాయతీల్లో మొక్కలు నాటేందుకు అనువైన ఖాళీ స్థలాలను గుర్తించాలని సూచించారు. అటవీ, పంచాయతీ, డి ఆర్ డి ఓల ఆధ్వర్యంలో నర్సరీలలో అవసరమైన మొక్కలను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా అటవీ శాఖ అధికారి నాగిని భాను, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత శక్తి నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా ఆదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 04:నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం భారత శక్తి నూతన క్యాలెండర్ ను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాత్రికేయులది విధి నిర్వహణలో ప్రజల పక్షం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదుపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో షేక్ అహ్మద్ పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 04:నిర్మల్ జిల్లా సోన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకుంటామని, దీని ప్రధాన ఉద్దేశ్యం క్యాన్సర్ గురించి అవగాహన పెంచడం, నివారణా చర్యలను ప్రోత్సహించడం, ఈ వ్యాధితో పోరాడుతున్న వారిని ప్రోత్సహించడం అని తెలిపారు. మారుతున్న జీవనశైలి కారణంగా సమాజంలో క్యాన్సర్ వ్యాధి తీవ్ర రూపం దాలుస్తుందన్నారు. ప్రజల నిత్య జీవన విధానంలో ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం మెరుగైన ఆరోగ్య అలవాట్లను పెంపొందించుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉంటుందన్నారు. నిరంతర వ్యాయామం, చక్కని ఆరోగ్య అలవాట్లను పాటించడం ద్వారా క్యాన్సర్ కు దూరంగా ఉండవచ్చు అన్నారు. ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా క్యాన్సర్ వ్యాధిని నయం చేసుకోవచ్చు తెలిపారు. క్యాన్సర్ వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు అందుబాటులో ఉన్నాయని సరైన చికిత్స ద్వారా క్యాన్సర్ ను నయం చేసుకోవచ్చున్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అనేక ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లు, ఆరోగ్య సంరక్షణ పథకాలు ప్రవేశపెట్టిందని, ప్రజలు వీటిని ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలి సూచించారు. అనంతరం ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి అందిస్తున్న చికిత్సలకు కలెక్టర్ వైద్యులను అడిగితెలుసుకున్నారు. చికిత్సల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రికి సంబంధించిన ప్రతి రిజిస్టర్ ను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. రోగనిర్ధారణ గది, మందుల గది, బయటి రోగుల, లోపలి రోగుల విభాగాలను తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో మెరుగైన పారిశుద్ధ్యన్ని నిర్వహించాలని, వైద్యులందరూ రోగుల పట్ల సేవా దృక్పథంతో ఉండి చికిత్సలు అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు క్యాన్సర్ వ్యాధి వ్యాప్తి, నివారణ, చికిత్సలు తదితర అంశాలపై వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధిక, వైద్యులు శ్రీనివాస్, తహసీల్దార్ఆ మల్లేష్, ఎం పి డి ఓ సురేష్, ఆసుపత్రి సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు దాఖలు,

## నామినేషన్లు స్వీకరించిన జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పమేలా సత్పతి



కరీంనగర్, ఫిబ్రవరి 4(భారత శక్తి):మెదక్, నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి కి కలెక్టరేట్ లోని ఆమె ఛాంబర్ లో దాఖలు చేశారు.

ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి ఇద్దరు, టీచర్ స్థానానికి ఒక్కరు నామినేషన్లు వేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తీగల ధర్మారం గ్రామానికి చెందిన వేముల కరుణాకర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన పిడిశెట్టి రాజు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానానికి మంచిర్యాల జిల్లా మంచిర్యాల పట్టణానికి చెందిన ఇన్నారెడ్డి తిరుమల్ రెడ్డి నామినేషన్ వేశారు. 4వ తేది నాటికి మొత్తం 8 మంది గ్రాడ్యుయేట్ స్థానానికి, నలుగురు టీచర్ స్థానానికి నామినేషన్ వేశారని ఎన్నికల అధికారి తెలియజేశారు. గ్రాడ్యుయేట్, టీచర్ స్థానాలకు కలిపి మొత్తం 12 మంది అభ్యర్థులు 16 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, పవన్ కుమార్ ఆర్డిఓ కే.మహేశ్వర్, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# పోలీసులకు జిల్లా ప్రజలు సెల్యూట్

## భైంసా ఆలయాల్లో వరుస దొంగతనానికి పాల్పడిన దొంగ అరెస్ట్.

## వదిలేదే లేదు పట్టుకునే తీరుతాం : జిల్లా ఎస్పీ డాక్టర్. జానకి షర్మిల.





భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 04: నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల నేతృత్వంలో భైంసా నరసింహస్వామి, హనుమాన్, సంతోషిమాత, బాలాజీ దేవాలయాల్లో మరియు హిమ వైన్స్ షాపు దొంగతనం కేసుల్లో నిందితుని అరెస్టు చేశారు. గత కొన్ని రోజులుగా భైంసా పట్టణంలో వరసగా దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడిన ఒక దొంగను ఈరోజు తెల్లవారుజామున సుమారు 01:00 గంటలకు భైంసా క్రైమ్ పోలీసులు అత్యంత చాకచక్యంగా సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నిందితుడు విజయ్ షిండే అశోక్ ను పట్టుకొని అరెస్టు చేయడం జరిగింది. ఈ దొంగతనంలో సుమారు మూడు కిలోల 150 గ్రాముల వెండి సొత్తుని మరియు మూడు మాసాల బంగారాన్ని పోలీసు వారు స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానికి షర్మిల, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు తమ తమ ప్రార్ధనా స్థలాలు, వ్యాపార సముదాయాలు మరియు నివాసాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వాటి వల్ల నేరాలను అదుపు చేయవచ్చుని నెరస్థులను కనిపెట్టడంలో సహాయకారిగా ఉంటుందని తెలిపినారు. భైంసా పట్టణములో దొంగతనాలు నివారించడానికి పెట్రోలింగ్ వ్యవస్థని బలోపేతం చేయటం జరిగిందని, జిల్లా పోలీస సిబ్బంది రాత్రింబగళ్లు ప్రజలను మరియు వారి ఆస్తులను రక్షించడానికి నిరంతారం అలర్ట్ ఉన్నారు. భైంసా పట్టణము కమ్యూనల్ పరంగా చాలా సెన్సిటివ్ ప్రాంతం, తరచుగా జరుగుతున్న ఇట్టి దేవాలయ దొంగతనములు పట్టణములో ఒక అభద్రత వాతావరణాన్ని సృష్టించినాయి. ఇట్టి 04 సంఛలవాత్మక దేవాలయ దొంగతనములను తక్కువ కాలములో చేదించి పట్టుకోవడం వలన అన్ని అనుమానాలకు చెక్ పెట్టినట్టయ్యింది.

ఇట్టి సంచలనం సృష్టించిన దొంగతనం కేసులను తక్కువ సమయములో చెదించి కరడుగట్టిన విజయ్ పిండే అనే అలవాటు పడిన దొంగని పట్టుకోవటంలో ఎప్పటికప్పుడు తగు సలహాలు సూచనలు ఇచ్చిన భైంసా సబ్ డివిజన్ ఏ ఎస్పీ అవినాష్ కుమార్,ని ఆధునిక సాంకేతికత మరియు సిసి కెమెరాల సహాయముతో ఇన్ఫర్మేషన్ ను సేకరించి నిందితుడిని పట్టుకోవడములో మరియు చోరి సొత్తును రికవరీ చేయడములో చాకచక్యంగా వ్యవహరించిన భైంసా టౌన్ ఇన్స్పెక్టర్ గోపీనాథ్. ఎస్.ఐ. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, పీ.పీ.లు ప్రమోద్, హరిబాబు, అంబదాస్, సుభాష్, శివరాజ్, శరత్ చంద్ర, డబ్ల్యూ.పీ.సీ.లు అనిత, సంగీత మరియు హెూమ్ గార్డ్ గంగారావ్ లను జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల. అభినందించారు.

# పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



మందమర్రి టౌన్, ఫిబ్రవరి 04(భారత శక్తి):పట్టణం లో ముదిరాజుల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి గుడి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు నెల్లి రాజలింగు గరిగే సుమన్ ముదిరాజ్, పులిపాక సదానందం ముదిరాజ్ తెలిపారు. మంగళవారం కులస్తులతో కలిసి ఆలయ నిర్మాణానికి పనులు నిర్వహించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముదిరాజ్ ల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి గుడి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల ఏ కార్యక్రమం చేసిన కుల ఆరాధ్య దైవంగా భావించే పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకోవాలని అలాగే అన్ని గ్రామాల్లో పెద్దమ్మ గుడు లు నిర్మించుకోవాలని, భవిష్యత్ లో ప్రభుత్వం కూడా అన్ని గ్రామాల్లో పెద్దమ్మ గుడులు అధికారికంగా నిర్మించాలని కోరారు. పెద్దమ్మ గుడులు ఐక్యమత్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి అని,జాతి ఐక్యత అభివృద్ధి కోసం పాటు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమం మందమర్రి ముదిరాజ్ కుల పెద్దలు కొమురయ్య, పిల్లి మల్లయ్య, కుందాల ఓదెలు, అంకం రాములు, భీమరి సదానందం, చెప్పాల రమేష్, బండారి కనకయ్య, పిల్లి మల్లేష్, బండారి రమేష్, పూలు కుమార్ స్వామి, పిల్లి శ్రీనివాస్, నెల్లి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా ఇటుక బట్టి.. కొల్లగొట్టి!

-ఇంటి గృహాలకు విద్యుత్ కొండీలు వేస్తే ఫైన్.

-అదే ఇటుక బట్టీల్లో కొండీలు ఉచితం

-ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న విద్యుత్ శాఖ

-ఇది నిర్మల్ జిల్లా విద్యుత్ అధికారుల తీరు.









భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 04: జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొందరు అక్రమార్కులు సాగు భూముల్లో యథేచ్ఛగా ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తు కొల్లగొట్టేస్తున్నారు. జిల్లాలో మాఫియాను తలపిస్తున్న ఇటుక దందా, బొందల గడ్డలుగా మారుతున్న వ్యవసాయ భూములు,దుర్వినియోగమవుతున్న ఉచిత విద్యుత్ ఫిర్యాదులు వస్తున్నా.. పట్టించుకోని జిల్లా అధికార యంత్రాంగం నిర్మల్ జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొందరు అక్రమార్కులు సాగు భూముల్లో యథేచ్ఛగా ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తు కొల్లగొట్టేస్తున్నారు. అన్నదాతల అమాయకత్వం, ఆర్థిక ఇబ్బందులను ఆసరగా చేసుకొని విలువైన సాగు భూములను ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో ఇటుక బట్టీల దందా మాఫీయాను తలపిస్తోంది. నిర్ణీత ధర అంటూ ఏమీ లేక పోవడంతో అడ్డగోలుగా అమ్మేస్తున్నారు. లైట్‌వెట్ ఇటుక పేరుతో ఒక్కో ఇటుకను రూ. 12 నుంచి రూ. 15 వరకు విక్రయించడంతో మధ్య తరగతి, సామాన్య ప్రజలు ఇంళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు జంకుతున్నారు. పెట్టుబడికి మూడింతల లాభాలు గడిస్తున్నా వ్యాపారులు ఎలాంటి పన్నులు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల్లో గృహ నిర్మాణం పనులు ఊపందుకోవడంతో ఇటుక బట్టీల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. బట్టీల ఏర్పాటుపై ఎలాంటి నియంత్రణ లేక పోవడంతో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ప్రధానంగా మారుమూల గ్రామాల్లోను ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తున్న అధికారులు మాములుగానే తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా వందలాది ఇటుకబట్టీలను ఏర్పాటు చేసి దందా కొనసాగిస్తున్నా ఇప్పటి వరకు ఏ ఒక్కదానికి అధికారిక అనుమతులు మాత్రం లేవని అధికారులు పేర్కొంటున్నారు. అలాగే ఇవి వెదజల్లే కాలుష్యం, బూడిద దూలీ దుమ్ముతో బట్టీల సమీపంలో ఉన్న పంట దిగుబడులపై ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలను ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ, మైనింగ్ అధికారుల అనుమతులు తప్పని సరిగా తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసే బట్టీలకు పంచాయతీ తీర్మానం కూడా తప్పని సరిగా ఉండాలి. కాలుష్య నియంత్రణ అధికారి అనుమతులు కూడా తీసుకోవాలి. అయితే ఇవేమీ పట్టించుకోకుండానే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించవచ్చనే ఉద్దేశంతో పోటీ పడి మరి కొందరు వ్యాపారులు ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తున్నారు. అయ ప్రాంతంలోను నిబంధనలకు విరుద్ధంగా ఇటుకబట్టీలకు నిప్పంటించడంతో వన్యప్రాణులకు ముప్పు పొంచి ఉంది. సారంగాపూర్ .బిరావెల్లి, నిర్మల్, దిలాల్ పూర్,ముధోల్, నర్సాపూర్ జి. మండలాల్లో అటవి ప్రాంతం నుంచి యథేచ్ఛగా కలపను తరలించి ఇటుక బట్టీలను కాల్చుతున్న అధికారులకు పట్టింపే లేకుండా పోయిందన్న విమర్శలు వస్తున్నాయి. విలువైన అటవి సంపదను ఇటుక బట్టీలకు తరలిస్తూ బూడిద చేసేస్తున్నారు. అటవీ ప్రాంతం, చెరువులు, కాల్వలకు సమీపంలో బట్టీలను ఏర్పాటు చేస్తూ విలువైన వనరులను కొల్లగొట్టేస్తున్నారు. ఇటుకల తయారీకి అనువైన మట్టిని ఇష్టారాజ్యంగా తవ్వేస్తూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయాల్టిని ఎగవేసత్తా లక్షల రూపాయల ఆదాయాన్ని వెనుకేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకునేందుకు నిరంతరంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తుంది. కానీ కొందరు ఇటుక బట్టీల వ్యాపారులు అధికారుల కనుసన్నల్లోనే యథేచ్ఛగా ఉచిత విద్యుత్‌ను దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇటుక బట్టీల వ్యాపారం చేసే యజమానులు విద్యుత్‌శాఖ నుంచి ప్రత్యేక అ నుమతులు పొందిన తర్వాతనే విద్యుత్‌ను వాడుకోవాల్సి ఉంటుంది. అలా కాకుండా స్థానికంగా విధులు నిర్వహించే విద్యుత్ శాఖ సిబ్బందికి మాముళ్లతో ఎర వేస్తూ ఉచిత విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. దీంతో విద్యుత్ శాఖ కూడా లక్షల రూపాయల ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తుంది. క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో అక్రమ విద్యుత్ వాడకానికి అడ్డూఅదుపే లేకుండా పోతుందన్న విమర్శలున్నాయి. కొంత మంది రైతులు ఇటుక బట్టీల యజమానులకు సాగుభూములను లీజుకు ఇవ్వడంతో వ్యవసాయ మోటార్ల నుంచే ఇటుక బట్టీలకు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. వలస కూలీలతో నిబంధనలకు విరుద్ధంగా వెట్టిచాకిరీ చేయిస్తున్నా కార్మిక శాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. కొన్ని చోట్ల బాల కార్మికులు కూడా ఇటుక బట్టీలలో కార్మికులుగా మారి పని చేస్తున్నారు. జిల్లాలో దాదాపుగా 70 నుంచి 80 ల వరకు ఇటుక బట్టీలు ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా మైనింగ్ శాఖ అనుమతులు తీసుకుంటే లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఒక్కో బట్టి యజమాని ప్రతి నెల రూ. 2వేల నుంచి రూ. 5వేల వరకు అధికారులకు ముట్టుచెప్తున్నట్లు సమాచారం. అక్రమంగా నడుస్తున్న ఇటుక బట్టిలపై చర్యలు తీసుకుంటే ప్రభుత్వానికి ఆదాయం పెరిగే అవకాశం ఉంది అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

# బిజెపి జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం చేసిన

## మందమర్రి మండల అధ్యక్షులు గిర్నేని జనార్ధన్.

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 4(భారత శక్తి):మంచిర్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మందమర్రి మండల శాఖ మరియు పట్టణ కమిటీ బిజెపి సీనియర్ నాయకులు ఈరోజు స్వగృహమైన చెన్నూర్ పట్టణంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి మందమర్రి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు అధ్యక్షులు. గిర్నేని జనార్ధన్ సీనియర్ నాయకులు దేవరనేని సంజీవరావు డివి దీక్షితులు మందమర్రి భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి. అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీ కోసం. తన శక్తి వంచన లేకుండా పనిచేస్తానని పార్టీ సిద్ధాంతాలకు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానని. సీనియర్ నాయకుల సలహాల సూచనల మేరకు పార్టీలో పని చేస్తానని పార్టీ బలోపేతానికి స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల విజయం సాధించడానికి. నా వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంలో నాయకులు దుర్గ మల్లేష్ మల్లికార్జున్ గౌడ్ ను కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున భారీ ఎత్తున మందమర్రిమండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# నులిపురుగుల నివారణ మాత్రను ప్రతీ ఒక్కరికీ అందించాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 04: నులిపురుగుల నివారణ మాత్రను ప్రతీ ఒక్కరికీ అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలు, బడిబయట ఉన్న పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రను ఫిబ్రవరి 10 న ఆయా పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో అందించాలని తెలిపారు. జిల్లాలో 15 వ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించాలని, గత జూన్ 2024 మాసంలో 1-19 వయస్సు గల 2,58,599 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రను అందించడం జరిగి 102.40 శాతం మందికి అందించామని తెలిపారు. ప్రతీ పాఠశాల, కళాశాలల్లో ఒక నోడల్ అధికారిని నియమించాలనీ తెలిపారు. భోజనం తిన్న తరువాత ఈ మాత్రను పిల్లలకు వేయాలని తెలిపారు. పిల్లలను రక్త హీనత, బరువు తగ్గుదల, తదితర వ్యాధుల నుండి కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం పై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. స్వయం సహాయక బృందాలను సమీకరించాలని అన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు 14 రౌండ్ల కార్యక్రమాలు నిర్వహించామని, ఈ నెల 10 న 15 వ రౌండ్ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 17 మిగిలి పోయిన చిన్నారులకు వేయడం జరుగుతుందని



తెలిపారు. మాత్ర వేసుకున్న తదుపరి వాంతులు జరిగినచో వెంటనే వారికి వైద్య సేవలు అందించడానికి డాక్టర్ల బృందం, 102, 108, ఆర్బిఎస్కే వాహనాలను సిద్ధం చేయడం జరిగిందని వివరించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విద్య మాట్లాడుతూ, ఈ మాత్ర వేసుకోవడం ద్వారా ఎనీమియా, ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, నోడల్ అధికారులను గుర్తించామని తెలిపారు. అవసరమైన ఆల్బెండజోల్ మాత్రలను సిద్ధంగా సమకూర్చడం జరిగిందని తెలిపారు. మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాలు నిర్వహించామని తెలిపారు. మాత్ర పంపిణీ రోజున ప్రతీ విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గ్రామ స్థాయిల్లో టాం టాం నిర్వహించుటకు పంచాయతీ అధికారులను కోరడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, మెప్మ పిడి శ్రీధర్ రెడ్డి, గ్రామీణాభివృద్ధి డిపిఎం రమేష్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ప్రతి పాఠశాల నుండి ఒక చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ను నియమించడం జరిగింది : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 04: తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా ప్రతి పాఠశాల నుండి ఒక చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ను నియమించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు పోక్సో చట్టం పై ఒక రోజు ఓరియన్టేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియమించబడిన ప్రొటెక్షన్ ఆఫీసర్ పాఠశాలలో పిల్లల పట్ల ఎటువంటి లైంగిక దాడులకు గురికాకుండా వాటిని ప్రారంభ దశలోనే అణిచివేసే క్రమంలో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనీ వీటిలో భాగంగా జిల్లాలో ప్రతి స్కూల్ నుండి ఒకసారి ప్రొటెక్షన్ ఆఫీసర్ మరియు హెడ్ మాస్టర్ లేదా ప్రిన్సిపల్ సెలెక్ట్ చేసి వారికి మరియు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ రోల్ పైన సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ చిల్డ్రన్స్ ఇన్ స్కూల్ కాన్సెప్ట్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మొట్టమొదటగా ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కామారెడ్డి లో ఉన్న అన్ని రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ కి యునిసేఫ్ వారి సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోక్సో చట్టం గురించి ఆ చట్టంలో నిర్దేశితమైన బాధ్యతల గురించి వివరించడం జరిగింది. పాఠశాలలలో సమస్యలు తలెత్తినప్పుడు వాటిని సమర్థవంతంగా పరిష్కరించే పరిజ్ఞానం హెడ్ ఆఫ్ ది ఇన్స్టిట్యూషన్స్ కి ఉండాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. వివిధ రకాల వేధింపుల గురించి వివరించడం జరిగింది. జిల్లాలో సమర్థవంతమైన పాఠశాలలను తయారు చేసే దిశగా ప్రతి పాఠశాలలో సిబ్బందికి చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. సీసీటీవీ కెమెరాల పనితీరును ,అన్ని ప్రదేశాలలో కవరేజ్ ఉండే విధంగా చర్య తీసుకోవాలని ఆదేశించారు.ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, విద్యాబోధన ఒకటే కాదని, పిల్లల బాగోగులు చూడాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు. పోక్సో చట్టం పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. లైంగిక వేధింపులకు గురైన వారు తెలియజేయాలని సూచించారు. జిల్లాలో ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనేవి తెలిసి ఉండాలని అన్నారు. పిల్లల పట్ల లైంగిక దాడులు జరుగకుండా ప్రొటెక్షన్ అధికారి పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, సి. డబ్ల్యూ.సి. మెంబర్ స్వర్ణ లత, యునిసెఫ్ రిసోర్స్ పర్సన్ డేవిడ్ రాజ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద్, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వే పేరుతో కాంగ్రెస్ 150 కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసింది : బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్



కరీంనగర్, ఫిబ్రవరి 4(భారత శక్తి):తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల గణన సర్వే చేపట్టామని, దేశానికే రోల్ మోడల్ గా కుల సర్వే నిలుస్తుందని ముఖ్యమంత్రి, మంత్రులు ప్రగల్బాలు పలుకుతు కాంగ్రెస్ 150 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చుచేసి ఏం సాధించిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్. ప్రశ్నించారు. మంగళవారం కరీంనగర్ లోఆయన మాట్లాడుతూ 150 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కూడా సరైన రిపోర్టును కాంగ్రెస్ సర్కస్ రాబట్టు కోలేకపోయిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పిన బీసీ లెక్కలకు , నేడు కాంగ్రెస్ చెబుతున్న బీసీ లెక్కలకు తేడా ఉన్నట్టు , దాదాపు 21 లక్షల బీసీలు తగ్గారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లేవనెత్తిన ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. కులాల సర్వే కోసం 150 కోట్ల ప్రజాధనాన్ని కాంగ్రెస్ వృధా చేసిందని , ముఖ్యంగా అనేక ప్రాంతాల్లో ప్రజలు సర్వేను తిరస్కరించారన్నారు. ప్రధానంగా కుల గణన సర్వే సమయంలో అనుచిత ప్రశ్నల అవసరాన్ని ప్రశ్నిస్తూ ప్రజలు సర్వేలో పాల్గొనడానికి నిరాకరించారన్నారు. ప్రభుత్వ సర్వే కంటే , ఓటర్లను తారుమారు చేయడానికి, కాంగ్రెస్ నెరవేర్చని వాగ్దానాల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన రాజకీయ స్టంట్ అని ఆయన ఆరోపించారు.కులగనన సర్వే సఫలమైన విధానం కాదని విఫలమైన విధానమన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం తేల్చిన లెక్క ప్రకారం అయినా 50 శాతం పైగా బీసీలు ఉన్నందున, కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రాబోయే ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 04: నిర్మల్ కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నోడల్ అధికారులతో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 16809 మంది పట్టభద్ర ఎమ్మెల్సీ ఓటర్లు, 1944 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 31 పోలింగ్ కేంద్రాలలో తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నట్లు తెలిపారు. ఓటు వేసేటప్పుడు పాటించవలసిన నియమాలపై ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ, నమూనా ఓటింగ్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. నోడల్ అధికారులందరికి వారు నిర్వహించే విధులను వివరించారు. అధికారులు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, పోలింగ్ కేంద్రాల్లో గల వసతులను ధ్రువీకరించి, అవసరమైన చోట తగు వసతులను కల్పించాలన్నారు. ఓటింగ్ కోసం నమోదు చేసుకున్న ప్రతి ఒక్క ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాకు వచ్చే ఓటింగ్ సామాగ్రిని భద్రపరిచేందుకై తగు ప్రదేశాలను గుర్తించాలన్నారు. ఆర్డీవో కార్యాలయంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు వినియోగ విధానంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కలిగేలా విస్తృతంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 27వ తేదీన పోలింగ్, 10 వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం



4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 3 వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కామన్ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు గందరగోళానికి గురికాకుండా ఉండేందుకు సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.అనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లను ప్రారంభించినట్లు తెలిపారు. అభ్యర్థుల ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ర్యాలీలకు ఏఆర్వో, పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అన్ని పార్టీలు తప్పనిసరి పాటించాలన్నారు. త్వరలోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయబోయే వారి కోసం అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు గోవింద్, శ్రీనివాస్, కిరణ్ కుమార్, సందీప్, దుర్గాప్రసాద్, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రవణ్ రెడ్డి, గాజుల రవి గంద్రత్ రమేష్, సిరికొండ రమేష్, నరేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సిసి రోడ్స్, డ్రెయిన్స్ నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌లి



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 04: కామారెడ్డి నియోజక వర్గంలోని వివిధ గ్రామాల అభివృద్ధి కొరకు ఎస్సీ సబ్ ప్లాన్ గ్రాంట్స్ లో సిసి రోడ్స్, డ్రెయిన్స్ నిర్మాణానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయించారు.

ఆయనకు నియోజకవర్గ ప్రజల తరపున డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, వివిధ మండలాల అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు.

# మహాత్మాగాంధి జాతీయ ఉపాధి హామీ తో గ్రామాభివృద్ధి

హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)ఫిబ్రవరి4:మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామస్థాయిలో అభివృద్ధిని సాధించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అభిప్రాయపడ్డారు. మంగళవారం హసన్ పర్తి లోని టిటిడిసి లో డిఆర్డిఏ, ఎంపీడీవోలు కలిసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ అవసరాలను గుర్తించి ప్రాధాన్యత గల పనులు చేపట్టడం ద్వారా గ్రామ అవసరాలతో పాటు గ్రామ అభివృద్ధి సాధించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఇటీవల నిర్వహించిన ఆత్మీయభరోసా సర్వే కార్యక్రమం తక్కువ సమయంలో లక్ష్యాన్ని పూర్తి చేయడం అందుకు సహకరించిన ప్రతి ఒక్క ఉద్యోగికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

ఈ సంవత్సరం 2.91 లక్షల పని దినాలను అధిగ మించి ఉపాధి హామీ పనులను పూర్తిచేయాలని కలెక్టర్ కోరారు. తక్కువ సమయం ఉన్నందున గ్రామాలలోని ప్రాధాన్యత అంశాలు పరిగణంలోకి తీసుకొని కిచెన్ షెడ్, ప్లాంటేషన్, మరుగుదొడ్ల



నిర్మాణం మున్నగు వాటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఇతర పథకాల కంటే గ్రామ అభివృద్ధి ఎక్కువ సాధించుకోవడం జరుగుతుందని అందుకు గాను ఉపాధి హామీ పథకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు, ఈ సందర్భంగా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి మేన శ్రీను, అడిషనల్ పిడి శ్రీనువాస్, ఎంపీడీవోలు, ఏపీఓలు, ఈసీలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా విపుల్ జైన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 04: కామారెడ్డి పట్టణానికి చెందిన విపుల్ జైన్ కి సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విడుదల చేసిన స్టేట్ కౌన్సిల్ సభ్యుల జాబితాలో చోటు దక్కించుకున్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన విపుల్ జైన్ గతంలో బీజేపీ కామారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శిగా, పట్టణ అధ్యక్షుడుగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా భాద్యతలు నిర్వహించారు.తనపై నమ్మకంతో స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా నియామకానికి సహకరించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ విస్తరణకు తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.

# వైభవంగా రథసప్తమి వేడుకలు

సిద్దిపేట,ఫిబ్రవరి 04(అవనివిలేకరి)సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా రథసప్తమి వేడుకలు జరిగినాయి శ్రీ వెంకటేశ్వర స్వామి సూర్యనారాయణమూర్తిగా స్వామివారు రథోత్సవం పై పురవీధుల గుండా భక్తుల దర్శనార్థం కొరకై స్వామివారు వ్రతంపై బయలుదేరారు.

భక్తులు వికాస తరంగిణి ఆధ్వర్యంలో కోలాటంలతో స్వామివారు పురి వీధుల గుండా సూర్యనారాయణమూర్తిగా భక్తులకు దర్శనమిచ్చే. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కార్యనిర్వహణ అధికారి ,ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్ జాతీయ రహదారి అధికారులతో కలిసి సమీక్ష జరిపి, రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలు గుర్తించి, మంగళవారం రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న రైలింగ్స్ పూర్తిగా మూసివేయడం జరిగింది. గతం సంవత్సరంలో ఈ రైలింగ్స్ సందుల గుండా ప్రజలు



రోడ్డు దాటడం వలన,ఇతర కారణాల వలన ప్రమాదాలు జరిగి నలుగురు మరణించినారు, అదేవిధంగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అందు వలన రహదారికి ఇరువైపులా ఉన్న రైలింగ్స్ పూర్తిగా మూసి వేయడం జరిగింది.

# ఐదు రోజులూ ఆఫీసు నుంచి పని చేయాల్సిందే.. ఉద్యోగులకు డెల్ సమాచారం




టెక్ కంపెనీలన్నీ వర్క్ ఫ్రమ్ హోమ్ విధానానికి స్వస్తి పలుకుతున్నాయి. ఇప్పటికే చాలా సంస్థలు తమ ఉద్యోగులంతా ఆఫీసుకు రావాలని అల్టిమేటం జారీ చేశాయి. తాజాగా ప్రముఖ కంప్యూటర్ల తయారీ సంస్థ డెల్ (%ణవశ్రీశ్రీ%) కూడా హైబ్రిడ్, రిమోట్ వర్క్ పాలసీకి స్వస్తి చెబుతున్నట్లు పేర్కొంది. ఈవిషయాన్ని కంపెనీ సీఈఓ మైఖేల్ డెల్ ఇ-మెయిల్ ద్వారా ఉద్యోగులకు సమాచారం అందజేసినట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.డెల్ కార్యాలయాల దగ్గర నివసించే ఉద్యోగులు ఇకపై హైబ్రిడ్, రిమోట్ వర్క్ విధానంలో పని చేయడానికి వీలుండదని మైఖేల్ డెల్ ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్‌లో తెలిపారు. వారంలో ఐదు రోజులు తప్పనిసరిగా ఆఫీస్ నుంచి పని చేయాలని తెలియజేశారు. మార్చి 3 నుంచే ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయని అందులో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే కార్యాలయం సమీపంలో నివసిస్తున్న ఉద్యోగులకు మాత్రమే ఈ నిబంధనలు వర్తిస్తాయని తెలుస్తోంది. సుదూర ప్రాంతాల్లో నివసించే ఉద్యోగులు రిమోట్‌గా పని చేసేందుకు సీనియర్ లీడర్ల నుంచి తగిన కారణాలు చూపించి తప్పనిసరిగా అనుమతి పొందాల్సి ఉంటుంది. లేదంటే వారెవరికీ పదోన్నతులు ఉండవని తెలుస్తోంది. భవిష్యత్తులో నియమించుకొనే వారికి ఇకపై రిమోట్ విధానం ఉండదని అందులో పేర్కొంది.కరోనాకు ముందునుంచే డెల్‌లో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం అమల్లో ఉండేది. కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈఓ మైఖేల్ డెల్ సైతం దీన్ని ప్రోత్సహించేవారు. పైగా ఆఫీసుకు రావాలని ఆదేశిస్తున్న కంపెనీలను ఆయన తప్పుబట్టారు. కానీ, తాజాగా డెల్ (%ణవశ్రీశ్రీ%) విధానాల్లో సమూల మార్పులు వచ్చాయి. అందరూ కలిసి పనిచేయడం, తమ ఆలోచనలను పంచుకోవడం సంస్థ వృద్ధికి దోహదం చేస్తుందని కంపెనీ భావిస్తోంది. ఈనేపథ్యంలోనే ప్రతిఒక్కరూ ఆఫీసుకు రావాలని కోరుతోంది. గతేడాది సెప్టెంబర్‌లోనే కంపెనీ తన గ్లోబల్ సేల్స్ బృందానికి తప్పనిసరిగా ఐదు రోజులు ఆఫీసుకు వచ్చి పనిచేయాల్సిందిగా తెలిపింది. ల్యాబ్ ఇంజినీర్లు, ఆన్-సైట్ సిబ్బంది, లీడర్లు ఇలా ప్రతిఒక్కరూ కార్యాలయానికి రావాలని కోరింది. తాజాగా ఈ నిబంధనల్ని ప్రతి విభాగంలోనూ అమలుచేస్తోంది.

# ఆరోగ్య బీమా కొనుగోలు చేసేటప్పుడు నిజాయితీగా ఉండాలా?



ఆరోగ్య ప్రాముఖ్యత మనందరికీ తెలిసిందే. వ్యక్తిగతంగా, కుటుంబపరంగా అందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడు ఆ విలువ వెల కట్టలేనిది. అయితే, ఆరోగ్య సమస్యలు చెప్పిరావు. జీవనశైలి, వాతావరణ మార్పులు, ఇంకా అనేక ఇతర కారణాల వల్ల చాలా మంది అనారోగ్యాలకు గురవుతుంటారు. ఇటువంటప్పుడు వైద్య చికిత్స ఖర్చులు చాలా ఎక్కువవుతుంటాయి. అందుకుగాను ఆరోగ్య బీమా పాలసీని తీసుకోవడానికి చాలా మంది ఆసక్తి చూపుతారు. ఆరోగ్య బీమాను కలిగి ఉండడం ఒక ఎంపిక కాదు, పెరుగుతున్న వైద్య ఖర్చుల వల్ల ఇది అవసరం కూడా. అయితే, బీమా పాలసీ ప్రీమియం అందరికి ఒకేలా ఉండదు. వయసు, అనారోగ్య సమస్యలు, అలవాట్లను బట్టి పెరిగే అవకాశం ఉంది. తక్కువ ప్రీమియంతో ఆరోగ్య బీమా తీసుకోవాలనే ఉద్దేశంతో కొంత మంది వారికి సంబంధించిన వ్యక్తిగత వివరాలతో పాటు అనారోగ్య సమస్యలను దాచి పెట్టి, బీమా సంస్థకు తప్పు సమాచారాన్ని ఇస్తుంటారు. ఇలా చేస్తే జరిగే పరిణామాలు, బీమా దరఖాస్తుదారుడు అన్ని వివరాలు కచ్చితంగా తెలపడం వల్ల పొందే ప్రయోజనాలు ఏంటో ఇక్కడ తెలుసుకుందాం.సమాచారం

వైద్య బీమాను కొనుగోలు చేసేటప్పుడు మీ వాస్తవ వ్యక్తిగత, ఆరోగ్య సమాచారాన్ని తెలపడం తప్పనిసరి. ఆరోగ్య బీమా ప్రీమియం, కవరేజ్..మీ వయసు, ఆరోగ్యం, జీవనశైలి, అనేక ఇతర వాస్తవాలను వెల్లడించడంపై ఆధారపడి ఉంటుంది. తమ ఆరోగ్య పరిస్థితిని బయటపెట్టకుండా సమస్యల్లో కూరుకుపోయే వారు చాలా మంది ఉంటారు. బీమా సంస్థ ప్రతీ విషయాన్ని మునుపటి లేదా ప్రస్తుత వైద్య పరిస్థితికి సంబంధించి బేరీజు వేస్తుంది. అందుచేత, పారదర్శకతతో సరైన సమాచారాన్ని వెల్లడించడం చాలా ముఖ్యం. బీమా పాలసీ దరఖాస్తుదారుడు ఇప్పటికే కొన్ని వ్యాధులతో బాధపడుతున్నట్లయితే వాటి సమాచారాన్ని కచ్చితంగా వెల్లడించాలి. లేకుంటే వైద్య బీమా చెల్లకపోవచ్చు, భవిష్యత్ క్లెయిమ్స్‌కు అవకాశం లేకుండా పోతుంది. అందువల్ల ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వడం చాలా ముఖ్యం. వ్యక్తిగత ఆరోగ్యంమీ కోసం లేదా మొత్తం కుటుంబం కోసం ఆరోగ్య బీమాను కొనుగోలు చేయాలని ప్లాన్ చేస్తే, కొన్నిసార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. ఇంకా, మీ కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా వ్యాధుల హిస్టరీ ఉంటే వాటిని బహిర్గతం చేయాలి. తద్వారా మీకు తగిన ప్రీమియం, ఫీచర్లతో ఆరోగ్య రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా బీమా సంస్థలు దరఖాస్తుదారుడి ధూమపానం, మద్యపానం లాంటి అలవాట్లను పరిగణనలోకి తీసుకుంటాయి. ప్రీమియాన్ని వీటి ఆధారంగా నిర్ణయిస్తాయి. కొన్నిసార్లు బీమా పాలసీని తిరస్కరించే అవకాశం కూడా లేకపోలేదు. ఎందుకంటే, ధూమపానం/గుట్కా/మద్యపానం వంటి అలవాట్లు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. అనేక అనారోగ్యాలకు ఈ అలవాట్లే ముఖ్య కారణాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, ఆరోగ్య బీమా పాలసీ తీసుకున్నాక క్లెయిం తిరస్కరించకుండా ఉండడానికి ఇలాంటి అలవాట్లను వెల్లడించి కొంచెం ఎక్కువ ప్రీమియం చెల్లించడమే మేలు.వైద్య చరిత్ర

ఆరోగ్య బీమా పాలసీ కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు, బీమా కంపెనీలు మీ/కుటుంబ ఆరోగ్య చరిత్రను జాగ్రత్తగా పరిశీలిస్తాయి. ఎందుకంటే, కొన్ని అనారోగ్యాలు వంశపారంపర్యంగా వచ్చే అవకాశం ఉంది. బీమా చేయించే సభ్యులు అనారోగ్య చరిత్రను కలిగి ఉన్నట్లయితే, ప్రీమియం పెరగవచ్చు. పాలసీ సభ్యుల్లో ఎవరైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నా, లేదా వారికి మధుమేహం, బీపీ వంటి ఏదైనా వ్యాధులు ఉన్నా..పాలసీ దరఖాస్తు సమయంలోనే బీమా సంస్థకు తెలియజేయాలి. మీ వైద్య నివేదికల ఆధారంగా, బీమా సంస్థ అదనపు ప్రీమియంను సూచించడం ద్వారా పాలసీ ఇవ్వడానికి అంగీకరించవచ్చు. దీనివల్ల ప్రీమియం పెరిగినా సరే మీరు ఆరోగ్య సంరక్షణ పరిధిలో ఉంటారు. అలా కాకుండా మీరు వాస్తవాలు దాచి పాలసీ తీసుకున్న తర్వాత బీమా సంస్థ వాటిని కనుగొంటే మీ క్లెయిం దాదాపుగా తిరస్కరిస్తుంది. మొత్తం పాలసీనే శూన్యంగా పరిగణించి క్లెయిం బాధ్యతల నుంచి తప్పించుకుంటుంది.వెయిటింగ్ పీరియడ్‌ముందస్తు వ్యాధుల కవరేజీకి వెయిటింగ్ పీరియడ్ కూడా ఉండే అవకాశం ఉంటుంది. మీరు ప్రకటించిన వ్యాధుల విషయంలో వెయిటింగ్ పీరియడ్ తర్వాత క్లెయిం చేసుకునే అవకాశాన్ని బీమా సంస్థ కల్పిస్తుంది. మధుమేహం(షుగర్), రక్తపోటు(బీపీ), క్యాన్సర్, అస్తమా, గుండెకు సంబంధించిన అనారోగ్యాలు..ముందస్తు వ్యాధులకు కొన్ని ఉదాహరణలు. దరఖాస్తుదారుడు వీటిని ముందే తెలపడం వల్ల క్లెయిం విషయంలో ఆందోళన లేకుండా ఉండొచ్చు. కొన్ని బీమా సంస్థలు కొన్ని వ్యాధులకు వెయిటింగ్ పీరియడ్‌ను 'మాఫీ' చేయగలిగే రైడర్ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. బేస్ పాలసీతో ఈ రైడర్‌ను తీసుకోవడం ద్వారా ఎటువంటి ఆందోళన లేకుండా తక్కువ సమయంలోనే వైద్య సంరక్షణను పొందొచ్చు.వయసు

ప్రీమియం ఎక్కువ అవుతుందని వయసును దాచకూడదు, కచ్చితంగా వెల్లడించమే మేలు. ముఖ్యంగా, వయసుపై ఆధారపడి వెయిటింగ్ పీరియడ్ మారొచ్చు. వయసును బట్టి కొన్ని వ్యాధులకు వెయిటింగ్ పీరియడ్ ముగిసే వరకు కవరేజ్ ఉండదు. కానీ, మీ క్లెయింను తిరస్కరించడం కంటే వేచి ఉండడం మేలు అని ప్రతి పాలసీ దరఖాస్తుదారుడు తెలుసుకోవాలి.ఫ్రీ -లుక్ వ్యవధి,దరఖాస్తుదారుడు..పాలసీ తీసుకునే సమయంలో ముందుగా ఉన్న ఆరోగ్య పరిస్థితులను తెలపకుండా ఆరోగ్య బీమా ప్లాన్‌ను కొనుగోలు చేసాక ఆ తప్పును సవరించుకునే లేదా పాలసీని రద్దు చేసుకునే అవకాశం ఉంటుంది. సాధారణంగా, పాలసీ కొనుగోలు చేసిన 15 రోజుల్లో మీ ఆరోగ్య పాలసీపై పునఃసమీక్ష చేయొచ్చు. మీరు తెలపని విషయాలున్న సందర్భంలో వాటిని వెల్లడించడానికి, సవరించడానికి ఈ వ్యవధిలో అవకాశం ఉంటుంది. ఫ్రీ-లుక్ వ్యవధి ముగిసిన తర్వాత కూడా పాలసీలో మీ ఆరోగ్య స్థితిలో మార్పులను వెల్లడించి సవరించుకునే అవకాశం మీకు ఉండొచ్చు. అయితే, ఈ అవకాశం బీమా సంస్థ విచక్షణపై ఆధారపడి ఉంటుంది.చివరిగా: ఆరోగ్య బీమా పాలసీని కొనుగోలు చేసేటప్పుడు..మీ జీవనశైలి, వృత్తి సంబంధిత సమాచారం, గత, ప్రస్తుత వైద్య చరిత్ర గురించి నిజాయితీగా వెల్లడించాలి. ఆరోగ్య బీమా పాలసీలు విభిన్నంగా ఉన్నందున..వాటిలో ఉన్న నిబంధనలు, షరతులను జాగ్రత్తగా చదివి తెలుసుకోవాలి. అందుచేత, క్షుణ్ణంగా పరిశోధన చేసి స్వల్ప నిరీక్షణ వ్యవధితో చికిత్సనందించే సౌకర్యమున్న ఆరోగ్య బీమా పాలసీని కొనుగోలు చేయడం మేలు. డాక్టర్, లాయర్ వద్ద వాస్తవాలు వెల్లడించాలని పెద్దలు చెబుతుంటారు. ఇదే సూత్రం మీ ఆరోగ్య బీమా పాలసీకి కూడా వర్తిస్తుందని ప్రతీ బీమా దరఖాస్తుదారుడు తెలుసుకోవాలి.

## అమెరికా-చైనా ట్రేడ్ వార్.. భారత్‌కు లాభమే

అమెరికా, చైనాలు దిగుమతులపై పరస్పరం సుంకాల విధింపుతో వాణిజ్య యుద్ధానిక) కాలు దువ్వుతున్నాయి. ఈ చర్యల వల్ల ఆయా దేశాల్లో కొన్ని వస్తువుల ధరలు గణనీయంగా పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో అమెరికాకు ఎగుమతులు పెంచడం ద్వారా భారత ఎగుమతిదారులు ప్రయోజనం పొందవచ్చని సంబంధిత వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ట్రంప్ తొలి హయాంలో చైనాపై సుంకాలు విధించినప్పుడు ప్రధానంగా లాభపడిన నాలుగు దేశాల్లో భారత్ ఒకటని గుర్తు చేస్తున్నాయి."ధరల పెరుగుదల వల్ల అమెరికా కొనుగోలుదారులు ప్రత్యామ్నాయం వైపు చూస్తారు. ఈ పరిణామాలు భారత్ ఎగుమతులకు మరిన్ని అవకాశాలు సృష్టించవచ్చు. విద్యుత్ యంత్రాలు, ఆటో పరికరాలు, మొబైల్, ఫార్మా, రసాయనాలు, దుస్తులు, వస్త్ర రంగాలు లాభపడవచ్చు" అని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ ) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ వెల్లడించారు. అయితే, భారత ఉత్పత్తి సామర్థ్యం, పోటీతత్వంపై ఈ ప్రయోజనాలు ఆధారపడి ఉంటాయన్నారు.రెండోసారి బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన విధంగానే పలు దేశాల నుంచి దిగుమతులపై సుంకాలు పెంచే ఆదేశాలపై సంతకం చేశారు.

# క్రెడిట్ కార్డుల కాంప్లిమెంటరీ ప్రయోజనాలతో డబ్బు ఆదా




క్రెడిట్ కార్డులు ఉపయోగించేవారి సంఖ్య ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉంది. క్రెడిట్ కార్డు, నేటి కాలంలో అత్యంత ముఖ్యమైన సాధనాల్లో ఒకటి. చాలా మంది క్రెడిట్ పరిమితిని, అవి అందించే ప్రయోజనాలను ఆస్వాదించడానికి క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తారు. చాలా క్రెడిట్ కార్డులు అనేక కాంప్లిమెంటరీ ప్రయోజనాలతో వస్తాయి. ఇవి..రివార్డులు, క్యాష్‌బ్యాక్, ట్రావెల్ బెనిఫిట్స్, భోజనం, వినోదం మొదలైన వివిధ రూపాల్లో తగిన ప్రయోజనాలను అందిస్తాయి. వినియోగదారులు తమ ఖర్చుల నుంచి మరింత విలువను పొందడానికి ఈ కాంప్లిమెంటరీ ప్రయోజనాలు ఉపయోగపడతాయి. క్రెడిట్ కార్డులతో లభించే కొన్ని కాంప్లిమెంటరీ ప్రయోజనాల గురించి ఇక్కడ తెలుసుకుందాం.క్యాష్‌బ్యాక్, రివార్డ్స్ ప్రోగ్రామ్స్అనేక క్రెడిట్ కార్డులు రోజువారీ కొనుగోళ్లైన కిరాణా, ఇంధనం, డైనింగ్, యుటిలిటీ చెల్లింపులపై క్యాష్‌బ్యాక్‌ను అందిస్తాయి. ఉదాహరణకు, ఒక కార్డు ద్వారా మీరు నెలవారీగా రూ.10వేలు ఖర్చు చేస్తే, దానిపై 5% క్యాష్‌బ్యాక్ లభించినప్పుడు మీరు ప్రతి నెలా రూ.500(సంవత్సరానికి రూ.6,000) వరకు ఆదా చేస్తారు. అదే విధంగా, కొనుగోళ్లపై సేకరించిన రివార్డ్ పాయింట్లను గిఫ్ట్ వోచర్లు, ఎయిర్ మైల్స్‌తో సహా వివిధ రకాల వస్తువుల కోసం రిడీం చేయొచ్చు. మీ మొత్తం ఖర్చుపై క్యాష్‌బ్యాక్ అందించే క్రెడిట్ కార్డులు ఖర్చు చేసే దానిలో కొంత శాతాన్ని ఆదా చేయడానికి అనుమతిస్తాయి.

క్యాష్‌బ్యాక్ క్రెడిట్ కార్డులు చాలా వరకు ఎంపిక చేసిన కేటగిరీలకు మాత్రమే క్యాష్‌బ్యాక్ ఆఫర్లు అందిస్తాయి. ఉదాహరణకు, అన్ని ఆఫ్‌లైన్ ఖర్చులపై 2%, ఆన్‌లైన్ ఖర్చులన్నింటిపై 3% వరకు క్యాష్‌బ్యాక్ పొందొచ్చు. అమెజాన్ ద్వారా ఆన్‌లైన్ కొనుగోళ్లు చేసే వారు 5% వరకు పొందే అవకాశం ఉంది. హోటల్‌లో డైనింగ్ కోసం క్రెడిట్ కార్డును ఉపయోగించడం వల్ల మీ బిల్లును పాయింట్లుగా లేదా క్యాష్‌బ్యాక్‌గా మార్చుకోవచ్చు. మీరు భోజనం చేసిన ప్రతిసారి, మీ ఖర్చులు మీకు రివార్డ్స్‌ను సంపాదించగలవు. తర్వాత వీటిని మీరు గిఫ్ట్ కార్డులు, కోనుగోళు లేదా ప్రయాణాల కోసం రిడీం చేసుకోవచ్చు. అదే విధంగా, వివిధ క్యాష్‌బ్యాక్ కార్డులు ప్రయాణం, వినోదం, షాపింగ్, అంతర్జాతీయ లావాదేవీలు లాంటి వివిధ కేటగిరీలపై మెరుగైన క్యాష్‌బ్యాక్‌ను అందిస్తుంటాయి. ట్రావెల్ బెనిఫిట్స్‌కొన్ని క్రెడిట్ కార్డులు అనేక ప్రయాణ సంబంధిత ప్రోత్సాహకాలతో వస్తాయి. ఇలాంటి కార్డులను ఉపయోగించి విమాన టిక్కెట్లపై మంచి తగ్గింపులను పొందొచ్చు. క్రెడిట్ కార్డులు ప్రయాణాల విషయంలో బహుళ ప్రయోజనాలను అందిస్తాయి. హోటల్ బుకింగ్‌లపై తగ్గింపులు ఉంటాయి. హోటల్ బుకింగ్ అనేది ప్రయాణ సమయంలో అతి పెద్ద ఖర్చు. హోటల్ బుకింగ్‌పై మంచి డీల్స్‌ను పొందడంలో క్రెడిట్ కార్డులు కీలకపాత్ర పోషిస్తాయి.దేశీయ, అంతర్జాతీయ కాంప్లిమెంటరీ విమానాశ్రయ లాంజ్ యాక్సెస్ పొందొచ్చు. ప్రయాణికులు ఉచిత భోజనం, వైఫై, సౌకర్యవంతమైన సీటింగ్‌లను ఆస్వాదించొచ్చు. దీని ద్వారా ప్రతి సందర్శనకు సంబంధించి వందలు లేదా వేలల్లో కూడా డబ్బును ఆదా చేయొచ్చు. అలాగే, కొన్ని కార్డులు ట్రావెల్ ఇన్సూరెన్స్‌ను అందిస్తాయి. ఈ ఇన్సూరెన్స్‌తో ప్రయాణ సమయంలో అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ఆర్థిక నష్టం/ఇబ్బందులకు గురవ్వకుండా రక్షణ పొందొచ్చు. ఈ ఇన్సూరెన్స్..ట్రిప్ క్యాన్సిలేషన్లు, సామాన్లు పోగొట్టుకున్నప్పుడు, విదేశాల్లో వైద్య అత్యవసర పరిస్థితులకు సంబంధించిన ఖర్చులను కవర్ చేయగలదు. ఊహించని ఖర్చుల నుంచి మిమ్మల్ని కాపాడుతుంది.భోజనం, వినోదంరెస్టరంట్లలో భోజనం, వినోదానికి సంబంధించిన ఖర్చులు చేసేవారు ఈ మధ్యకాలంలో చాలా ఎక్కువయ్యారు. చాలా రెస్టరంట్లు క్రెడిట్ కార్డు సంస్థలతో భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. అనేక క్రెడిట్ కార్డు సంస్థలు భాగస్వామి రెస్టరంట్లు, సినిమా టిక్కెట్లపై డిస్కౌంట్స్, ప్రత్యేక డీల్స్‌ను అందిస్తున్నాయి. ఉదాహరణకు, కొన్ని క్రెడిట్ కార్డులు ఎంపిక చేసిన రెస్టరంట్లలో డైనింగ్ బిల్లులపై 20% వరకు తగ్గింపును అందిస్తాయి. మీరు డైనింగ్ కోసం నెలవారీగా రూ.3 వేలు ఖర్చు చేసి,

# ఎఫ్‌డీతో పన్ను ఆదా...



ఆదాయపు పన్ను మినహాయింపు పొందేందుకు ఉన్న సురక్షితమైన పెట్టుబడి మార్గాల్లో బ్యాంకులు అందించే ట్యాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఒకటి. రాబడికి హామీ ఉండటంతోపాటు.. వడ్డీ రేట్లు 6.50శాతం నుంచి 7 శాతం వరకూ ఉన్నాయి. పాత పన్ను విధానంలో కొనసాగుతున్న వారు పన్ను ఆదా కోసం వీటినీ పరిశీలించవచ్చు. ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 1961 సెక్షన్ 80సీ ప్రకారం వివిధ పన్ను ఆదా పథకాల్లో మదుపు చేసినప్పుడు రూ.1,50,000 వరకూ మినహాయింపు లభిస్తుంది. ఈ పథకాల్లో ట్యాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఒకటి. వీటిలో జమ చేసిన మొత్తాన్ని సెక్షన్ 80సీ పరిమితి మేరకు క్లెయిం చేసుకోవచ్చు.వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టొచ్చు. ఇప్పటికే మీ ఖాతా ఉన్న బ్యాంకులో లేదా ఇతర బ్యాంకులోనూ ఎఫ్‌డీని ప్రారంభించవచ్చు.ఇందులో కనీసం రూ.1,000 నుంచి జమ చేయొచ్చు. కొన్ని బ్యాంకులు రూ.10,000లుగా నిర్ణయించాయి. ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్ఠంగా రూ.1,50,000 వరకూ అనుమతినిస్తారు.ఈ డిపాజిట్లపై వడ్డీ రేటు బ్యాంకులను బట్టి మారుతూ ఉంటుంది. డిపాజిట్ చేసినప్పుడు ఉన్న వడ్డీ రేటు వ్యవధి తీరే వరకూ వర్తిస్తుంది. డిపాజిట్లపై వచ్చిన వడ్డీని మొత్తం ఆదాయంలో చూపించాల్సి ఉంటుంది. వర్తించే శ్లాబుల ఆధారంగా పన్ను చెల్లించాలి.ఒక బ్యాంకులో వేసిన డిపాజిట్ నుంచి ఆర్థిక సంవత్సరంలో .40వేలకు మించి వడ్డీ వచ్చినప్పుడు టీడీఎస్ చేస్తారు. సీనియర్

సిటిజన్లకు ఈ పరిమితి రూ.50,000. ఫారం 15జీ, ఫారం 15హెచ్ ఇవ్వడం ద్వారా టీడీఎస్ నుంచి మినహాయింపు పొందేందుకు వీలుంటుంది.పన్ను ఆదా ఫిక్స్‌డ్ డిపాజిట్లకు వ్యవధి ఐదేళ్లు. గడువుకు ముందు వీటి నుంచి డబ్బు వెనక్కి తీయడం సాధ్యం కాదు. హామీగా ఉంచి రుణమూ తీసుకోలేం.ఎఫ్‌డీతో పన్ను ఆదా...ఆదాయపు పన్ను మినహాయింపు పొందేందుకు ఉన్న సురక్షితమైన పెట్టుబడి మార్గాల్లో బ్యాంకులు అందించే ట్యాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఒకటి. రాబడికి హామీ ఉండటంతోపాటు.. వడ్డీ రేట్లు 6.50శాతం నుంచి 7 శాతం వరకూ ఉన్నాయి. పాత పన్ను విధానంలో కొనసాగుతున్న వారు పన్ను ఆదా కోసం వీటినీ పరిశీలించవచ్చు. ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 1961 సెక్షన్ 80సీ ప్రకారం వివిధ పన్ను ఆదా పథకాల్లో మదుపు చేసినప్పుడు రూ.1,50,000 వరకూ మినహాయింపు లభిస్తుంది. ఈ పథకాల్లో ట్యాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఒకటి. వీటిలో జమ చేసిన మొత్తాన్ని సెక్షన్ 80సీ పరిమితి మేరకు క్లెయిం చేసుకోవచ్చు.వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టొచ్చు. ఇప్పటికే మీ ఖాతా ఉన్న బ్యాంకులో లేదా ఇతర బ్యాంకులోనూ ఎఫ్‌డీని ప్రారంభించవచ్చు.ఇందులో కనీసం రూ.1,000 నుంచి జమ చేయొచ్చు. కొన్ని బ్యాంకులు రూ.10,000లుగా నిర్ణయించాయి. ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్ఠంగా రూ.1,50,000 వరకూ అనుమతినిస్తారు.ఈ డిపాజిట్లపై వడ్డీ రేటు బ్యాంకులను బట్టి మారుతూ ఉంటుంది. డిపాజిట్ చేసినప్పుడు ఉన్న వడ్డీ రేటు వ్యవధి తీరే వరకూ వర్తిస్తుంది.ఈ డిపాజిట్లపై వచ్చిన వడ్డీని మొత్తం ఆదాయంలో చూపించాల్సి ఉంటుంది. వర్తించే శ్లాబుల ఆధారంగా పన్ను చెల్లించాలి.ఒక బ్యాంకులో వేసిన డిపాజిట్ నుంచి ఆర్థిక సంవత్సరంలోరూ.40వేలకు మించి వడ్డీ వచ్చినప్పుడు టీడీఎస్ చేస్తారు. సీనియర్ సిటిజన్లకు ఈ పరిమితి రూ.50,000. ఫారం 15జీ, ఫారం 15హెచ్ ఇవ్వడం ద్వారా టీడీఎస్ నుంచి మినహాయింపు పొందేందుకు వీలుంటుంది.

# టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకునేటప్పుడు తెలుసుకోవాల్సినవి..

కుటుంబ ఆర్థిక భద్రతకు..ఆ కుటుంబంలో సంపాదించే వ్యక్తి జీవిత బీమా పాలసీ తీసుకోవడం చాలా అవసరం. ప్రస్తుతం చాలా మంది వ్యక్తులు జీవిత బీమా ప్రాముఖ్యతను అర్థం చేసుకుని తమ కుటుంబాలను ఆర్థికంగా రక్షించుకోవడానికి జీవిత బీమాను కొనుగోలు చేస్తున్నారు. అయితే, జీవిత బీమా తీసుకునేటప్పుడు కొన్ని ముఖ్యమైన విషయాలను పరిగణించి పాలసీని ఎంపిక చేసుకోవడం చాలా అవసరం. జీవిత బీమాకు సంబంధించి టర్మ్ పాలసీ తీసుకోవడం మేలని ఇన్సూరెన్స్ నిపుణులు చెబుతున్న విషయం చాలా మందికి తెలిసిందే. జీవిత(టర్మ్) బీమా పాలసీలో బీమా చేసిన వ్యక్తి మరణించిన సందర్భంలో కంపెనీ అతని కుటుంబానికి బీమా మొత్తాన్ని చెల్లిస్తుంది. అందుచేత, మీ కుటుంబ భవిష్యత్తు కోసం మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి నిర్దిష్ట కవరేజీకి ప్రీమియం, క్లెయిం సెటిల్‌మెంట్ రేషియో, వంటి ముఖ్యమైన అంశాలను వింటూనే ఉంటాం. సరైన టర్మ్ బీమా పాలసీని ఎంచుకోవడానికి మరికొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది, అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.సమాచారంమీ ప్రియమైన వారికి ఆర్థిక భద్రత కల్పించేందుకు టర్మ్ బీమా ఒక అద్భుతమైన మార్గం. అయితే, సంపాదించే వ్యక్తులు ఎలాంటి ఆర్థిక వ్యవహారాలు నిర్వహించినా సరే, వాటి వివరాలు కుటుంబ సభ్యులకు తెలపడం ఎంతో అవసరం. మీరు టర్మ్ బీమా పాలసీని తీసుకున్న తర్వాత, దాని గురించి మీ కుటుంబ సభ్యులకు తెలియజేయండి. ముఖ్యంగా పాలసీ నంబర్, క్లెయింను ఎలా ఫైల్ చేయాలి, ఎవరిని/ఎలా సంప్రదించాలి వంటి వివరాలను కుటుంబ సభ్యులకు తెలపాలి. పాలసీ డాక్యుమెంట్‌ను కుటుంబ సభ్యుల సమక్షంలో అందుబాటులో సురక్షితంగా ఉండే చోట భద్రపరచాలి. డిజిటల్ కాపీ కూడా ఉంచడం మేలు. ఇలాంటి కొన్ని కనీస జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అత్యవసర సమయంలో కుటుంబ సభ్యులకు ఇబ్బందులు లేని పరిస్థితులను కల్పించొచ్చు.ప్రతి ఏడాది

# విరాట్ వికెట్.. బస్సు డ్రైవర్ సలహా విని షాకయ్యా.. : హిమాన్షు సంఘ్వాన్

పేలవ ఫామ్‌తో ఇబ్బందిపడుతున్న విరాట్ కోహ్లీ మునపటి జోరు అందుకోవడానికి దాదాపు 12 ఏళ్ల తర్వాత రంజీ మ్యాచ్ ఆడాడు. రైల్వేస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు ఇన్నింగ్స్ తేడాతో ఘన విజయం సాధించింది. కానీ, ఒకేఒక్క ఇన్నింగ్స్ ఆడిన కోహ్లీ మాత్రం ఆరు పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. రైల్వేస్ బౌలర్ హిమాన్షు సంఘ్వాన్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. కోహ్లీ వికెట్ తీయడంతో హిమాన్షు సంఘ్వాన్ వార్తల్లో నిలిచాడు. అయితే, విరాట్ వికెట్ ఎలా తీయాలో తమ జట్టు బస్సు డ్రైవర్ తనకు సూచనలు చేశాడని హిమాన్షు పేర్కొన్నాడు. 5వ స్టంప్‌లైన్‌లో బౌలింగ్ చేయాలని సూచించినట్లు తెలిపాడు. బస్సు డ్రైవర్ సూచనలకు తాను షాకయ్యానని.. కోహ్లీ బలహీనతలపైనే కాకుండా తన బలాలపై దృష్టిపెట్టి బౌలింగ్ చేసినట్లు హిమాన్షు వివరించాడు. కోహ్లీ కొంతకాలంగా ఆఫ్‌సైడ్ ఆవల పడిన బంతులను ఆడటంలో ఇబ్బంది పడుతున్నాడనే విషయం తెలిసిందే.



'మ్యాచ్‌కు ముందు ఢిల్లీ జట్టులో విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్ ఆడుతున్నారని చెప్పారు. కానీ, పంత్ ఆడలేదు. మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం అవుతుందని ఆ సమయంలో మాకు తెలియదు. తర్వాత ఆ విషయం తెలిసింది. రైల్వేస్ పేస్ విభాగాన్ని నేను ముందుండి నడిపిస్తున్నా. క్రమశిక్షణతో బౌలింగ్ చేయాలని కోచ్‌లు సూచించారు. నేనే కోహ్లీ వికెట్ తీస్తానని జట్టులోని ప్రతిఒక్కరూ చెప్పారు. బస్సు డ్రైవర్ కూడా కోహ్లీకి నాలుగు లేదా ఐదో స్టంప్ లైన్‌లో బౌలింగ్ చేయాలని సూచించాడు. కానీ, నాపై నాకు నమ్మకం ఉంది. అవతలి వాళ్ల బలహీనతలపై కాకుండా నా బలంపై దృష్టి పెట్టాలనుకున్నా. అలాగే బౌలింగ్ చేసి కోహ్లీని ఔట్ చేశా' అని సంఘ్వాన్ వివరించాడు.

ప్రత్యేకంగా ప్లాన్ చేయలేదు

'విరాట్ కోహ్లీని ఔట్ చేయడానికి ప్రత్యేకంగా ప్లాన్ చేయలేదు. మా ఇన్నింగ్స్ ముగిసిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌కు వెళుతున్నప్పుడు కోహ్లీతో కలిసి చేతులు కలిపి మాట్లాడాను. బాగా బౌలింగ్ చేశావని కోహ్లీ అభినందించాడు. లంచ్ బ్రేక్‌లో ఫొటో దిగుతానని చెప్పాను. కోహ్లీని ఔట్ చేసిన బంతి తీసుకొని ఢిల్లీ డ్రెస్సింగ్ రూమ్‌కి వెళ్లి అతడితో కలిసి ఫొటో దిగాను' అని హిమాన్షు తెలిపాడు.

# సచిన్, కోహ్లీ కాదు.. అతడే గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్ క్రికెటర్: రికీ పాంటింగ్

ప్రపంచంలో అత్యుత్తమ క్రికెటర్ ఎవరు? అని అడిగితే చాలామంది సచిన్ తెందూల్కర్, ముత్తయ్య మురళీధరన్, వివి రిచర్డ్స్, గ్యారీ సోబర్స్, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజ ఆటగాళ్ల పేర్లు చెబుతారు. లేకపోతే తమ దేశానికి ప్రాతినిథ్యం వహించిన గొప్ప ఆటగాళ్లను అత్యుత్తమ క్రికెటర్‌గా భావిస్తారు. కానీ, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ( పైన పేర్కొన్న వారెవరి పేర్లను బెస్ట్ ప్లేయర్‌గా పరిగణించలేదు. అలా అని ఆసీస్ మాజీ క్రికెటర్ అలెన్ బోర్డర్, డాన్ బ్రాడ్‌మన్ పేర్లు చెప్పలేదు. ఇంతకీ పాంటింగ్ ఎవరి పేరు చెప్పాడో తెలుసా దక్షిణాఫ్రికా దిగ్గజ ఆల్‌రౌండర్ జాక్వెస్ కలిస్



%'జాక్వెస్ కలిస్ అత్యుత్తమ క్రికెటర్. మిగతా వారందరి సంగతి నాకు తెలియదు. నా వరకు అతనే గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్ క్రికెటర్. టెస్టుల్లో 13,000 పరుగులు, 45 సెంచరీలు, 300 వికెట్లు. మిగతా వారు తమ కెరీర్‌లో బ్యాటింగ్‌లో లేదా బౌలింగ్ అత్యుత్తమ గణాంకాలను కలిగి ఉండవచ్చు. కలిస్ మాత్రం ఈ రెండింటిని కలిగి ఉన్నాడు. స్లిప్స్‌లో అతను అసాధారణ ఫీల్డర్. అతనికి తగినంత గుర్తింపు దక్కలేదు. ఎందుకంటే కలిస్ ఎక్కువగా మాట్లాడడు. అది అతని వ్యక్తిత్వం. అతడిని మీడియా ఎప్పుడూ హైలైట్ చేయలేదు' అని పాంటింగ్ వివరించాడు.

కలిస్ తన 19 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో టెస్టులు, వన్డేల్లో ఎన్నో రికార్డులు సాధించాడు. 166 టెస్టులు ఆడిన ఈ దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ 13,289 పరుగులు చేశాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో కలిస్‌ది మూడో స్థానం. సచిన్ (15,921 పరుగులు), పాంటింగ్ (13,378 పరుగులు) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. వన్డేల్లోనూ కలిస్‌కు అద్భుతమైన రికార్డు ఉంది. 328 మ్యాచ్‌ల్లో ఆడి 11,579 రన్స్ సాధించాడు. 519 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 338 క్యాచ్‌లు అందుకున్నాడు.

# బుమ్రా ఆడతాడా? లేదా?

బెంగళూరు: ఛాంపియన్స్ ట్రోఫీలో భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఆడతాడా? లేదా? అన్న సందిగ్ధత కొనసాగుతోంది. ఆస్ట్రేలియాలో సిడ్నీ టెస్టులో వెన్ను నొప్పితో ఇబ్బంది పడిన బుమ్రా.. ఇంగ్లాండ్‌తో టీ20, వన్డే సిరీస్‌లకు దూరమయ్యాడు. గత కొంతకాలంగా విశ్రాంతిలో ఉన్న బుమ్రా ఆదివారం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)కి చేరుకున్నాడు. బుమ్రా గాయం, ఫిట్‌నెస్‌పై ఎన్‌సీఏలో పరీక్షలు నిర్వహించనున్నారు. వైద్యుల నివేదిక ఆధారంగా బుమ్రాపై సీనియర్ సెలెక్షన్ కమిటీ నిర్ణయం తీసుకోనుంది. ఈనెల 11లోపు ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో మార్పులు చేసుకునే అవకాశం ఉండటంతో బుమ్రా ఫిట్‌నెస్ నివేదికపై ఉత్కంఠ నెలకొంది.



# ఐసీసీ జట్టులో త్రిష

కౌలాలంపూర్: మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో ఆడిన జట్ల నుంచి ఐసీసీ ఎంపిక చేసిన టీమ్‌లో నలుగురు భారత ప్లేయర్లకు చోటు దక్కింది. అదిరే ప్రదర్శన చేసిన తెలుగమ్మాయి గొంగడి త్రిషతో పాటు కమలిని, ఆయూషి, వైష్ణవి ఈ జట్టులో స్థానం సంపాదించారు. ఈ కప్‌లో 147పైన స్ట్రైక్‌రేట్‌తో 309 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ'గా ఎంపికైన త్రిష.. స్కాట్లాండ్‌పై శతకం బాదింది. ఈ కప్‌లో సెంచరీ చేసిన తొలి ప్లేయర్‌గా రికార్డులకెక్కింది. టోర్నీ ఆసాంతం త్రిషకు మద్దతుగా నిలిచిన మరో ఓపెనర్ కమలిని 143 పరుగులు సాధించింది. ముఖ్యంగా ఇంగ్లాండ్‌తో సెమీస్‌లో కమలిని (56) కీలక ఇన్నింగ్స్ ఆడింది. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్లు వైష్ణవి (17 వికెట్లు), ఆయూషి (14 వికెట్లు) బంతితో అదరగొట్టారు. కైలా రేనెక్, జెమా బోథా (దక్షిణాఫ్రికా), దేవినా పెరిన్, కేథి జోన్స్ (ఇంగ్లాండ్), కోయ్‌మి బ్రే (ఆస్ట్రేలియా), చమోది (శ్రీలంక), పూజ మహతో (నేపాల్) కూడా ఈ జట్టుకు ఎంపికయ్యారు. నిని (దక్షిణాఫ్రికా) 12వ ప్లేయర్. కైలా రేనెక్ ఈ జట్టు సారథి.



ఆమెకు ఆ సత్తా ఉంది

ముంబయి: తెలుగమ్మాయి గొంగడి త్రిష చాలా వైవిధ్యమైన క్రికెటరని.. ఆమెకు సీనియర్ స్థాయిలో ఆడే సత్తా ఉందని భారత మహిళల క్రికెట్ దిగ్గజం మిథాలీరాజ్ పేర్కొంది. ఆల్‌రౌండ్ నైపుణ్యంతో అండర్-19 టీ20 ప్రపంచకప్‌ను భారత్ నిలబెట్టుకోవడంలో త్రిష కీలకపాత్ర పోషించిన నేపథ్యంలో ఈ మాజీ కెప్టెన్ ఇలా వ్యాఖ్యానించింది.

"చిన్న పిల్లగా ఉన్నప్పుడే త్రిష ఆట చూస్తే ముచ్చటగా అనిపించింది. ఎంతో కష్టపడే ప్లేయర్ ఆమె. ప్రస్తుత క్రికెట్లో ఆల్‌రౌండర్ల అవసరం ఎంత ఉందో చెప్పడానికి తాజా ప్రపంచకప్‌లో త్రిష ప్రదర్శనే ఉదాహరణ. మిగిలిన లెగ్‌స్పిన్నర్లతో పోలిస్తే ఆమెది భిన్నమైన శైలి. లైన్ అండ్ లెంగ్త్‌పై త్రిషకు మంచి నియంత్రణ ఉంది. బ్యాటింగ్‌లో ఇప్పటికే తానేంటో నిరూపించుకుంది. త్వరలోనే త్రిష భారత సీనియర్ జట్టుకు ఆడాలని కోరుకుంటున్నా. కేవలం జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించడమే కాదు.. నిలదొక్కుకుని రాణించాలి. ఆమెకు ఆ సత్తా ఉందని భావిస్తున్నా. సీనియర్ జట్టుకు ఆడాలంటే ఆమె ఆటను మరింత మెరుగుపరుచుకుని స్థిరంగా రాణించాల్సి ఉంటుంది" అని మిథాలి తెలిపింది.

ప్రస్తుత జూనియర్ ప్లేయర్లు ఎంతో ప్రతిభావంతులని మిథాలి కొనియాడింది. "అండర్-15, 16, 19 ప్లేయర్ల ఆటను గమనిస్తూ ఉంటా. అందుబాటులో ఎక్కువ వనరులు లేకపోయినా వారిలో నైపుణ్యానికి కొదువలేదు. రాష్ట్ర సంఘాలు, ఎన్‌సీఏ కృషి వల్లే జూనియర్ స్థాయిల్లో ప్లేయర్లు ఇంతగా రాణించగలుగుతున్నారు. తరుచూ శిబిరాలు, పర్యటనలు, వ్యవస్థీకృత శిక్షణ భారత్‌లో ప్రతిభావంతులను బయటకు తీసుకొస్తున్నాయి. ఒత్తిడిని తట్టుకుంటూ ఎలా రాణించాలో అమ్మాయిలు నేర్చుకుంటున్నారు. పరిణతితో ఆడుతున్నారు. అండర్-19 ప్రపంచకప్‌ను వరుసగా రెండుసార్లు గెలవడం ఈ బలమైన వ్యవస్థ వల్లే సాధ్యమైంది" అని మిథాలి అభిప్రాయపడింది.

# ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్.. 'అభిషేక్ శర్మ సక్సెస్ సీక్రెట్ ఇదే'

అభిషేక్ శర్మ ప్రస్తుతం భారత క్రికెట్‌లో ఈ పేరు మార్మోగుతోంది. ఈ యువ బ్యాటర్ ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదో టీ20లో సంచలన ఇన్నింగ్స్ ఆడటమే ఇందుక్కారణం. 37 బంతుల్లోనే సెంచరీ సాధించిన ఈ కుర్రాడు ఏకంగా 13 సిక్సర్లు బాదేశాడు. ఓవైపు విధ్వంసం సృష్టిస్తూనే.. మరోవైపు వికెట్‌కు విలువనిస్తూ, 18వ ఓవర్ వరకు క్రీజులో నిలిచి జట్టుకు భారీ స్కోరు సాధించిపెట్టాడు. ఈ యువ ఆటగాడి విజయం వెనక అతడి మెంటార్, భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ ది కీలకపాత్ర. ఇంగ్లాండ్‌తో సిరీస్ ప్రారంభానికి ముందు కూడా అభిషేక్‌తో యువీ మాట్లాడాడు. ఐదు రోజులపాటు అతడితోనే ఉండి శిక్షణ ఇచ్చాడు. ఈ విషయాన్ని అభిషేక్ తండ్రి రాజ్‌కుమార్ శర్మ వెల్లడించారు.



"యువరాజ్ ఇంగ్లాండ్ సిరీస్‌కి ముందు అభిషేక్‌తో మాట్లాడాడు. అభిషేక్‌కు ఐదు రోజుల ఖాళీ సమయం దొరకడంతో అమృత్‌సర్ చేరుకున్నాడు. అదే రోజు యువరాజ్ అతనికి ఫోన్ చేసి గురుగ్రామ్‌కు రమ్మని చెప్పాడు. యువరాజ్ ఐదు రోజులపాటు అభిషేక్‌తోనే ఉండి శిక్షణ ఇచ్చాడు. అతణ్ని మానసికంగా సిద్ధం చేసి ఆలోచనా విధానాన్ని మార్చాడు. సుదీర్ఘ ఇన్నింగ్స్ ఎలా ఆడాలి, ఇన్నింగ్స్‌ను ఎలా నిర్మించాలో యువరాజ్‌ని అభిషేక్ అడిగి తెలుసుకున్నాడు. బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లో శిక్షణ పొందాడు. యువీ బృందం మొత్తం అభిషేక్‌పై దృష్టిసారించింది. కొందరు జిమ్, మరికొందరు రన్నింగ్ ఇతర కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు.

భారత మాజీ బ్యాటర్ శిఖర్ ధావన్ కూడా అభిషేక్‌తో ఐదారు రోజులు ఉండి మెలకువలు నేర్పించాడు. తన అనుభవాలను అతడితో పంచుకున్నాడు. భారత పరిస్థితుల్లో ఆడుతున్నప్పుడు బ్యాటింగ్ ఏ విధంగా ఉండాలో చెప్పాడు. అభిషేక్ చాలా అదృష్టవంతుడు. వివిధ సందర్భాల్లో రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్, బ్రియాన్ లారా వంటి దిగ్గజ క్రికెటర్ల వద్ద శిక్షణ పొందాడు. అభిషేక్‌తో లారా రోజూ మాట్లాడతాడు. ఏ పరిస్థితుల్లో ఎలా ఆడాలి, సుదీర్ఘ ఇన్నింగ్స్ ఎలా నిర్మించాలనే విషయాలను చెబుతుంటాడు' అని అభిషేక్ తండ్రి రాజ్‌కుమార్ తెలిపారు.

## విజేత ప్రజ్ఞానంద

విజ్కాంజీ: భారత యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద సత్తా చాటాడు. గతేడాది పెద్దగా ఫామ్‌లో లేని అతడు.. కొత్త సంవత్సరంలో అదిరే విజయాన్ని అందుకున్నాడు. ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్‌ను ఓడించి టాటా స్టీల్ చెస్ టోర్నమెంట్లో ఛాంపియన్‌గా నిలిచాడు. ఆఖరిదైన 13వ రౌండ్లో ఓడిన ప్రజ్ఞానంద, గుకేశ్ చెరో 8.5 పాయింట్లతో ఉమ్మడిగా అగ్రస్థానంలో నిలిచారు. దీంతో విజేతను నిర్ణయించడానికి టైబ్రేకర్ అనివార్యమైంది. టైబ్రేకర్‌లో భారత కుర్రాళ్లిద్దరూ నువ్వానేనా అన్నట్లు పోటీపడ్డారు. తొలి రెండు గేములను ఒక్కోటి పంచుకున్నారు. దీంతో పోరు సడన్‌డెత్‌కు వెళ్లింది. 2 నిమిషాల 30 సెకన్ల వ్యవధి ఉండే సడెన్‌డెత్‌లో ఉత్కంఠభరితంగా సాగింది. ఒత్తిడిలో తప్పిదం చేసిన గుకేశ్ కీలకమైన గుర్రాన్ని కోల్పోయి ఓటమి చవిచూశాడు.

# లక్ష్యం 250-260 స్కోరు

ముంబయి: అధిక సాహసం.. అధిక ప్రతిఫలం విధానాన్ని అవలంబించడం ద్వారా అంతర్జాతీయ టీ20 క్రికెట్లో హద్దుల్ని చెరిపేయాలని అనుకుంటున్నట్లు భారత జట్టు చీఫ్ కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు. టీ20ల్లో తరుచూ 250-260 స్కోరు సాధించడమే తమ లక్ష్యమని తెలిపాడు. "టీ20ల్లో దూకుడు క్రికెట్ ఆడాలని అనుకుంటున్నాం. మ్యాచ్ కోల్పోతామన్న భయం లేకుండా ఆడాలి. ఎక్కువ సాహసం.. అధిక ప్రతిఫలం విధానాన్ని అనుసరిస్తున్నాం. ఈ పద్ధతిని ఆటగాళ్లు చక్కగా అలవర్చుకున్నారు. తరుచూ 250-260 స్కోరు రాబట్టాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. ఆ క్రమంలో 120-130 మధ్య కూడా ఆలౌటవ్వొచ్చు. టీ20 క్రికెట్ స్వభావమే అది. ఆ మాత్రం రిస్క్ క్రికెట్ ఆడకపోతే పెద్ద స్కోర్లు సాధించలేం. అభిషేక్‌శర్మ లాంటి ఆటగాళ్లకు మద్దతుగా నిలవాలని అనుకుంటున్నాం. ఇలాంటి ఆటగాళ్ల విషయంలో ఓపికగా ఉండాలి.



## ఉచిత క్యాన్సర్ విద్య శిబిరానికి విశేష స్పందన

### ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయద్దు: కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్

### మహిళా కార్మికులకు వైద్య సేవచేసే భాగ్యం అదృష్టంగా భావిస్తున్నా: ఐ ఎం ఎ జిల్లా అధ్యక్షులు ఎనమల్ల





కరీంనగర్, ఫిబ్రవరి 4(భారత శక్తి):ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా శాఖ, గైనకాలాజీల సొసైటి, పథలాజిస్తు, రేడియాలజిస్తుల ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని కళాభారతి ఆడిటోరియంలో సోమవారం నగర పాలక సంస్థ కు చెందిన మహిళా పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి విశేష స్పందన లభించింది...ముందుగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య అధికారి డాక్టర్ కె. వెంకట రమణారావు, ఐ ఎం ఎ జిల్లా అధ్యక్షులు ఎనమల్ల నరేష్ లతో కలిసి కార్పొరేషన్ కమిషనర్ ఛాహత్ బాజ్ పాయ్ ప్రారంబించారు..ఈ సందర్భంగా వైద్య బృందం కమిషనర్, జిల్లా వైద్య అధికార్లను ఘనంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. కమిషనర్ మాట్లాడుతూ మహిళలు అనారోగ్య సమస్యలు వస్తె వెంటనే వైద్యులను సంప్రదించి, వ్యాధి నిర్ధారణ చేసుకొని ప్రాణాన్ని కాపాడుకోవాలని కోరారు. దీంతో డబ్బులు వృధా కావని చెప్పారు. జిల్లా వైద్య అధికారి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినందుకు నగరంలోని వైద్యులను ముందుగా అభినందించారు. ఇలాంటి వైద్య శిబిరాలను కార్మికులు వినియోగించుకోవాలని కోరారు. ఐ ఎం ఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరేష్ మాట్లాడుతూ సమాజం ఆరోగ్యంగా ఉండటం కోసం అహర్నిశలు కష్టపడుతూ, ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుతున్న మహిళా పారిశుధ్య కార్మికులు వైద్య సేవచేసే భాగ్యం ప్రసాధించినందుకు భగవంతుడికి రుణపడి ఉంటానని సంతోషం వ్యక్తం చేశారు. ఈ శిబిరంలో దాదాపు 150మందికిపైగా శిబిరంలో పాల్గొన్న వారికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ వంశిచేతన, గైనకాలాజీ సొసైటి కార్యదర్శి డాక్టర్ నయని, ఐ ఎం ఎ జిల్లా కార్యదర్శి డాక్టర్ విజయ్ కుమార్ లతో పాటు నగరంలోని వైద్యులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్రలోనూ స్థానిక పత్రికలపై వివక్ష,

### స్థానిక పత్రికలకు అండగా ఉంటాం..

### భారత శక్తి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో

### డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్





కరీంనగర్, ఫిబ్రవరి 4(భారత శక్తి):తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్థానిక పత్రికలు దిక్సూచిలా పనిచేశాయని బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ తెలిపారు.మంగళవారం కరీంనగర్ డబ్ల్యూజేఐ కార్యాలయంలో భారత శక్తి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,రాష్ట్ర ఏర్పాటు కల సాకారం అయినప్పటికీ, స్థానిక పత్రికల పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు. సమాచార శాఖలో గుర్తింపు కోసం, రేట్ కార్డు కోసం, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న రేట్ కార్డు పెంపుదల కోసం స్థానిక పత్రికల యాజమాన్యాలు కళ్ళు కాయలు కాచేలా చూడాల్సిన పరిస్థితి నెలకొని ఉందన్నారు.స్థానిక పత్రికలకు బాసటగా నిలిచేందుకు, వారి సమస్యలపై ప్రభుత్వంతో ప్రాతినిధ్యం జరిపేందుకు డబ్ల్యూజేఐ సిద్ధంగా ఉందన్నారు. స్థానిక పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారాలపై ఇటీవల హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలోని స్థానిక పత్రికలకు డబ్ల్యూజెఐ మాత్రమే అండగా ఉంటుందని, సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ఆందోళనలకు సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత శక్తి కరీంనగర్ స్టాఫ్ రిపోర్టర్, డబ్ల్యూజేఐ నాయకుడు దారం జగన్నాథ రెడ్డి, ప్రజా తీర్పు ఎడిటర్ ఎస్. మల్లేష్ రెడ్డి, వుదయం దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ గంగం.రాజు, అరుణ కిరణాలు స్టాఫ్ రిపోర్టర్ ఆడెపు లక్ష్మీనారాయణ, అక్షరం ఎడిటర్ కొండ్ర విజయ శంకర్, కందెన స్టాఫ్ రిపోర్టర్ దుస్స గౌరీశంకర్, తెలంగాణ తేజ ఎడిటర్ మొగురం రమేష్, జర్నలిస్టు న్యూస్ పేపర్ జిల్లా ప్రతినిధి టి. నాగరాజు, బతుకమ్మ టివి విడియో జర్నలిస్టు సుమ తదితరులు పాల్గొన్నారు.

## సవ్యంగా జరగని మున్సిపాలిటీ విస్తీర్ణ ప్రక్రియ...

ద నర్సంపేట:: నర్సంపేట మున్సిపాలిటీ విస్తీర్ణం, గ్రామాల విలీనప్రక్రియ లోపా బూయిస్టాంగా జరిగిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించాడు. మంగళవారం నర్సంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ,నర్సంపేట రూరల్ మండలం ఎంపీటీసీల డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తిగా విరుద్దంగా ఉందని,నిబంధనలను తుంగలో తొక్కి స్థానిక ఎమ్మెల్యే నిర్ణయం మేరకే అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నాడు.ప్రజల భాగస్వామ్యం గానీ, ప్రతిపక్ష పార్టీలతో నిర్వహించిన సమావేశంలో తీసుకున్నా నిర్ణయాలు బుట్టదాఖలు చేశారని విమర్శించాడు. ఇక్కడ జరుగుతున్నటువంటి సమస్యలపై జిల్లా కలెక్టర్ గారు దృష్టికి తీసుకెళితే ప్రభుత్వ నిర్ణయమని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పాత ముగ్ధంపురం గ్రామ పంచాయతీ ప్రజల కోరిక మేరకే ప్రత్యేక గెజిట్ ద్వారా జీవో విడుదల చేసి చెన్నారావుపేట లో విలీనం చేయడం జరిగిందన్నారు.ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు గతంలోనే చెన్నారావుపేటలో అంతర్లీనమైన పాత ముగ్ధంపురం గ్రామాన్ని చెన్నారావుపేట రూరల్ మండలానికి కలిపి గురజాల ఎంపీటీసీ పరిధిలోకి తీసుకురావడం అనేది ప్రజలకు పూర్తిగా అన్యాయం చేయడమే అన్నాడు.రాజుపేట గ్రామాన్ని కలుపుతున్నామంటూ మొదట గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి,మళ్లీ తప్పుచేశమని చెంపలు వేసుకొని రాజుపేట గ్రామ విలీనం రద్దు చేస్తున్నామంటూ మళ్లీ నోటిఫికేషన్ విడుదల చేయడం ఏంటని ప్రశ్నించ్చాడు.రాజుపేట గ్రామ శివారు దాటి కిలోమీటర్ దూరంలో ముత్యాజిపేట గ్రామం ఉన్నదని,ముతోజిపేట గ్రామాన్ని విలీనం చేస్తున్నామంటూ నోటిఫికేషన్ విడుదల చేస్తూ మ్యాపింగ్ చేసారు.నర్సంపేట నుంచి ముతోజిపేటకు రవాణా మార్గం ఎట్లా ఉన్నదో స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాడు. ప్రజల అభిప్రాయం,గ్రామసభలు నిర్వహించకుండ ప్రజలు రేషన్ షాప్ కు వెళ్లి పెట్టిన సంతకాలు సేకరించిన గ్రామ సభలు జరిగి నట్లు,ప్రజలు ఆమోదం పలికినట్లు రికార్డులు సృష్టించి ఈ విలీనానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాలుపడ్డదని అన్నాడు.నర్సంపేట మున్సిపాలిటీ విస్తరించాలని మున్సిపాలిటీ ప్రజలు ఎవరైనా అడిగారా అంటూ ప్రశ్నించ్చాడు.మున్సిపాలిటీలో విలీనమైన గ్రామ ప్రజలు ఏనాడు ఎమ్మెల్యేను కలిసి మున్సిపాలిటీలో విలీనం చేయాలని కోరలేదన్నారు.ఉపాధి హామీ పథకం మీద దెబ్బ కొట్టే ప్రయత్నం చేశారని అన్నాడు. గ్రామాలు విలీనంకావడం వల్ల నిధులు ఎక్కువగా వస్తాయి అని దుష్ప్రచారం చేశారుని. పైన ముఖ్యమంత్రికి,ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే కు అసలే పడదని నిధులు ఎలా వస్తాయో చెప్పాలన్నాడు.ఇది ప్రజా పాలనలా లేదని పిచ్చోళ్ళ పాలనలాగా ఉందన్నాడు.కేవలం విలీన గ్రామాల పరిధిలో ఉన్న వేలాది ఎకరాల అసైన్మెంట్ ఇతర భూముల పై ముఠాల కన్ను పడింది కాబట్టే ఈ గ్రామాల విలీనం చేశారని విమర్శించాడు.ఇంత పెద్ద ప్రక్రియ జరుగుతున్నప్పుడు ఒక్కసారైనా స్థానిక ఎమ్మెల్యే,మున్సిపల్ అడ్మిషన్ అధికారులతో ,రెవెన్యూ అధికారులతో ,పంచాయతీరాజ్ అధికారులు కలిసి సమీక్ష జరిపారని ప్రశ్నించారు.రూరల్ మండలంలో ఏడు ఎంపీటీసీలను ఏ ప్రతిపాదన కింద డీలిమిటేషన్ చేశారో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు బాధ్యత వహించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## బాలల సంరక్షణ అందరి బాధ్యత: కలెక్టర్ జితేష్ వి.పాటిల్.



భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 04 (భారతశక్తి): బాలల సంరక్షణ అందరి బాధ్యత అని అందుకే బాల రక్షా భవన్ ను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల రక్ష భవన్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి అన్ని గదులను పరిశీలించారు. బాలల రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బాల రక్షా భవన్ లో కావలసిన వస్తువులు, కార్యాలయం కు అవసరమైన కంప్యూటర్లు, ఇతర సామాగ్రి ఏర్పాటుకు నివేదిక అందించాలని మహిళా,శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత ను ఆదేశించారు. బాల రక్షాభవన్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయమండలి, ప్రత్యేక బాలల పోలీసు విభాగం, జాతీయ బాల కార్మిక నిర్మూలనా పథకం, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్, చైల్డ్ లైన్ అన్నీ కలిపి ఒకే చోట అందుబాటులో ఉంటాయన్నారు. బాలల రక్షణకు సంబంధించిన అన్ని అంశాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సి డబ్ల్యు సి చైర్ పర్సన్ భారతీయ రాణి, డిసిడివో హరికుమారి, సిడబ్ల్యుసి సభ్యులు సుమిత్రాదేవి, షాదిక్ పాషా, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందర్ని చల్లంగా చూడు తల్లి.!

### -ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించుకున్న 'పొందేం'

### -సాంప్రదాయ బద్ధంగా ఘన స్వాగతం ఆలయ కమిటీ



దుమ్ముగూడెం, ఫిబ్రవరి 04 (భారతశక్తి): మండల కేంద్రంలోని జరుగుతున్న ముత్యాలమ్మ జాతరకు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మంగళవారం ముత్యాలమ్మ జాతరకు వచ్చిన పొందేం వీరయ్య కు ఆలయ కమిటీ సభ్యులు భాజా భజంత్రీలతో సాదరంగా ఘన స్వాగతం పలికారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పొందేం వీరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రజాలందర్ని చల్లంగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా వృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, భద్రాచలం నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో విరాజిల్లాలని ఈ సందర్భంగా అమ్మవారిని వేడుకొని మొక్కులు చెల్లించుకున్నారు. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ముత్యాలమ్మ జాతర విజయవంతంగా నిర్వహించడం పట్ల కమిటివారిని జాతర నిర్వాహకులను గ్రామస్తులను అభినందించారు.

## -సామజిక న్యాయమే కాంగ్రెస్ ధ్యేయం.!

### -లక్ష డప్పులు వేలాది గొంతుల కరపత్రాలు ఆవిష్కరించిన- రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదేం



భద్రాచలం, ఫిబ్రవరి 04 (భారతశక్తి): పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే, పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదేం వీరయ్య నివాసంలో సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి లక్షల డప్పులు వేలాది గొంతులు కర్ర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొదేం వీరయ్య మాట్లాడుతూ సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు కట్టుబడి ఉందని, ఏబిసిడి వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదించడం జరిగిందని తెలిపారు. మాదిగ మాదిగ ఉప కులాలు చేసిన న్యాయ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నేతలు మాట్లాడుతూ పిబ్రవరి 7న హైదరాబాద్ నడి బొడ్డున జరిగే మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శనను ప్రపంచం మొత్తం మాదిగల వైపు చూసే విధంగా చిర్రలు, చిటికెడు పుల్లలతో డప్పుల మోత మోగించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ రాజధానిలో ఎన్నడూ జరగని రీతిలో పెద్దలు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపుకు మాదిగ, మాదిగ ఉపకులాలు ఎర్రటి ఎండలో గుండెమీద డప్పు పెట్టి కొట్టడానికి మాదిగలు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేకల లత, జిల్లా ఉపాధ్యక్షులు కొచ్చర్ల కుమారి, కొప్పుల నాగమణి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గొడేటి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రేమ్ సాయి, వరుణ్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు - వేల గొంతులు భారీ ర్యాలీని విజయవంతం చేయండి: ఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు

కొత్తగూడెం, ఫిబ్రవరి 04 (భారతశక్తి) :ఫిబ్రవరి 7న ఎస్సీ వర్గీకరణ కోసం జరిగే లక్ష డప్పులు.. వేల గొంతులు భారీ ర్యాలీ ను విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్టు ఫోరం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగ సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం రామవరం మాదిగ సంక్షేమ సంఘం కార్యాలయంలో గోడ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదిగల ఆత్మగౌరానికి సంబంధించిన ఈ లక్ష డప్పులు వేల గొంతులో భారీ ప్రదర్శన ను విజయవంతం చేయాలని, ప్రతి మాదిగ జర్నలిస్టు సోదరులు డబ్బుకుతో హైదరాబాద్ రావాలని పిలుపునిచ్చారు. ఇదే మనకు అంతిమ పోరాటమని దీనిపై ఎవరు అశ్రద్ధ చేద్దున్నారు. ఈ పోరాటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వణుకు పుట్టే విధంగా, డప్పుకుల మోతతో హైదరాబాద్ దద్దరిలే విధంగా రాజకీయ నాయకుల గుండెల్లో డప్పులు మూతలు మూతలతో భయం పుట్టి వర్గీకరణకు ను తక్షణమే చేయాలని చేసే విధంగా అందరు తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమం సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొయ్యడ వెంకన్న, సామర్ల సమ్మయ్య, మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజెఎఫ్) జిల్లా కార్యవర్గ సభ్యులు బరిగెల భూపేష్,ఈ. మొగిలి, సాక్షి శేఖర్ ,మొగిలిపాక మురళీకృష్ణ ,తాండ్ర రాజకుమార్, దూడపాక వికాస్, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి బీసీల మద్దతు



మందమర్రి టౌన్, ఫిబ్రవరి %శీ%4,(భారత శక్తి): ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమానికి మందమర్రి పట్టణ బీసీ ఐక్యవేదిక పూర్తి మద్దతు తెలిపింది. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం మందమర్రి పట్టణ బీసీ ఐక్యవేదిక మాదిగ సంఘ నాయకులతో లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి మద్దతుగా పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ మాదిగల వర్గీకరణ న్యాయమైన పోరాటం అని వారికి మద్దతుగా పట్టణ బీసీ సంఘం వారికి మద్దతుగా నిలుస్తుందని మందమర్రి పట్టణ బీసీ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, పట్టణ మాదిగ కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy